RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam




# ఉదయం

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal




సంపుటి : 12 ‖ సంచిక : 284 ‖ ఆదిలాబాద్ ‖ ఆదివారం, ఏప్రిల్ 06 , 2025 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 3.00 ‖ పేజీలు : 12



## ప్రధాన రక్షణ ఒప్పందంపై భారత్, లంక సంతకాలు

### మరింతగా ద్వైపాక్షిక సహకారానికి విస్తృత వ్యూహపత్రాన్ని వివరించిన ప్రధాని మోడీ

కొలంబో ఏప్రిల్ 5 : భారత్, శ్రీలంక ప్రప్రథమంగా ఆశావహ రక్షణ సహకార ఒప్పందంపై శనివారం సంతకాలు చేశాయి. మరింతగా ద్వైపాక్షిక సహకారానికి విస్తృత వ్యూహపత్రాన్ని ప్రధాని నరేంద్ర మోడీ వివరించారు. రెండు దేశాల భద్రత పరస్పరం ముడిపడి ఉన్నదని, పరస్పర ఆధారితం అని మోడీ స్పష్టం చేశారు. ప్రధాని మోడీ, శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకె మధ్య విస్తృత చర్చల దరిమిలా రెండు దేశాలు సంతకం చేసిన ఏడు కీలక ఒప్పందాల్లో రక్షణ ఒప్పందం ఒకటి. వ్యూహాత్మక సంబంధాల పెంపుదలకు దోహదం చేసేదిగా భావిస్తున్న రక్షణ ఒప్పందం ఆ ద్వీప దేశంలో భారత శాంతి పరిరక్షక దళం (ఐపికెఎఫ్)జోక్యం చేసుకున్న సుమారు నాలుగు దశాబ్దాల తరువాత చోటు చేసుకున్నది. 'మా భద్రత ప్రయోజనాలు ఒకేవిధమైనవని మేము భావిస్తుంటాం. రెండు దేశాల భద్రత ఒకదానితో ఒకటి ముడిపడినది, పరస్పర ఆధారితమైనది' అని మోడీ తన మీడియా ప్రకటనలో తెలియజేశారు.'భారత ప్రయోజనాల పట్ల అధ్యక్షుడు దిసనాయకె సున్నితత్వానికి ఆయనకు కృతజ్ఞుడిని. రక్షణ సహకారంలో ముఖ్యమైన ఒప్పందాలు కుదుర్చుకోవడాన్ని మేము స్వాగతిస్తున్నాం' అని ఆయన తెలిపారు. భారత భద్రత ప్రయోజనాలకు భంగకరమైన రీతిలో తమ భూభాగాన్ని వినియోగించుకోవడానికి శ్రీలంక అనుమతించబోదని ప్రధాని మోడీకి దిసనాయకె హామీ ఇచ్చారు. అవసరమైన సమయాల్లో శ్రీలంకకు భారత సహాయం, కొనసాగుతున్న సంఘీభావం ఎంతగానో అభినందనీయం అని కూడా మోడీతో చెప్పానని ఆయన తెలిపారు. ఉభయ దేశాలు సంతకం చేసిన మరొక ముఖ్యమైన ఒప్పందం ఇంధన శక్తి కేంద్రంగా ట్రిన్‌కోమలిని అభివృద్ధిచేయడానికి ఉద్దేశించినది. ప్రధాని మోడీ, అధ్యక్షుడు దిసనాయకె వర్చువల్‌గా సంపూర్ సౌర విద్యుత్ ప్రాజెక్టుకు కూడా ప్రారంభోత్సవం చేశారు. 'సంపూర్ సౌర విద్యుత్ ప్రాజెక్టు శ్రీలంక ఇంధన భద్రతకు తోడ్పడుతుంది. బహుళ ఉత్పత్తుల పైప్‌లైన్ నిర్మాణం, ఇంధన శక్తి కేంద్రంగా ట్రిన్‌కోమలి అభివృద్ధి కోసం సంతకం చేసిన ఒప్పందాల వల్ల శ్రీలంక ప్రజలు అందరూ లబ్ధి పొందుతారు' అని మోడీ తెలియజేశారు. రెండు దేశాల మధ్య గ్రిడ్ అనుసంధాన ఒప్పందం వల్ల విద్యుత్ ఎగుమతికి శ్రీలంకకు మార్గాలు ఏర్పడతాయని ఆయన సూచించారు. భారత పొరుగుదేశాలు ప్రథమం విధానంలోను, 'మహాసాగర్' లక్ష్యంలోను శ్రీలంకకు 'ప్రత్యేక స్థానం' ఉందని మోడీ చెప్పారు. 'అధ్యక్షుడు దిసనాయకె భారత పర్యటన దరిమిలా గడచిన నాలుగు మాసాల్లో మా సహకారం గణనీయంగా పురోగమించింది' అన ఆయన తెలిపారు.ప్రధాని మోడీ బ్యాంకాక్ పర్యటన ముగించుకుని శ్రీలంక రాజధాని చేరుకున్న మరునాడు ఆయనకు, దిసనాయకెకు మధ్య చర్చలు జరిగాయి. మోడీ బ్యాంకాక్‌లో బిమ్‌స్టెక్ శిఖరాగ్ర సదస్సుకు హాజరైన విషయం విదితమే. చర్చలకు ముందు మోడీకి శ్రీలంకరాజధాని నడిబొడ్డున చారిత్రక ఇండిపెండెన్స్ స్కేర్‌లో వైభవోపేతంగా స్వాగతం లభించింది.

# హెచ్.సీ.యూ. విషయంలో అబద్ధపు ప్రచారాలు

- బాధ్యులపై కేసులు నమోదు చేయండి
- పునరావృతం కాకుండా చర్యలు తీసుకోండి
- ఉన్నత స్థాయి సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశాలు





మాజీ ఉప ప్రధానమంత్రి డా.బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకొని బషీర్ బాగ్ లోని ఆయన విగ్రహానికి నివాళులర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్,ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ,ఎంపీ మల్లు రవి,మాజీ ఎంపీ లు వి .హనుమంత రావు ,అంజన్ కుమార్ యాదవ్.

**హైదరాబాద్ :** హైదరాబాద్ యూనివర్సిటీ భూములను లాక్కున్నట్లుగా సోషల్ మీడియా నెట్ వర్క్ కృత్రిమంగా వివాదం సృష్టించటం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. కంచె గచ్చిబౌలి భూములకు సంబంధించి కోర్టులో ఉన్న కేసులపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొంగులేటి, సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేందర్, పీసీసీఎఫ్ ఆర్.ఎం.డోబ్రియాల్, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కంచె గచ్చిబౌలి లోని సర్వే నెంబర్ 25లో ఉన్న భూముల్లో గత 25 ఏండ్లుగా ఎన్నో ప్రాజెక్టులు నిర్మించారు. ఐఎస్ బీ తో పాటు గచ్చిబౌలి స్టేడియం, ఐఐఐటీ, ప్రైవేటు బిల్డింగ్ లు, రెసిడెన్షియల్ అపార్టుమెంట్లు, హైదరాబాద్ యూనివర్సిటీ బిల్డింగ్ లను నిర్మించారు. వాటిని నిర్మించేటప్పుడు ఎలాంటి వివాదాలు, ఆందోళనలు జరగలేదని అధికారులు ముఖ్యమంత్రికి దృష్టికి తీసుకు వచ్చారు. అప్పుడు వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ విధ్వంసం లాంటి వివాదాలు కూడా లేవన్నారు. అలాంటప్పుడు అదే సర్వే నెంబర్లోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని అభివృద్ధి చేసేటప్పుడు ఎందుకు వివాదాస్పదమైందని సమావేశంలో చర్చ జరిగింది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఉన్నవి లేనట్లు, లేనివి ఉన్నట్లుగా వీడియోలు, ఫొటోలు సృష్టించి కొందరు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయటంతో ఈ వివాదం జాతీయ స్థాయిలో చర్చకు దారి తీసిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వాస్తవాలు వెల్లడించే లోగా అబద్ధాలు సోషల్ మీడియాలో జాతీయ స్థాయిలో వైరల్ కావటం ప్రభుత్వానికి సవాలుగా మారిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఏకంగా నెమళు ఏడ్చినట్లుగా ఆడియోలు, బుల్డోజర్లకు జింకలు గాయపడి పరుగులు తీస్తున్నట్లుగా ఫేక్ ఫొటోలు, వీడియోలు తయారు చేశారని పోలీసు అధికారులు సీఎంకు వివరించారు. వివిధ రంగాల్లో పేరొందిన ప్రముఖులు కూడా వాటినే నిజమని నమ్మి సోషల్ మీడియాలో పోస్టులు, వీడియోలు పెట్టడంతో అబద్ధాలకు ఆజ్యం పోసినట్లయిందని అన్నారు. ఏకంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్ ఫ్ల్యూయెన్సర్ ధ్రువ్ రాఠీ, సినీ ప్రముఖులు జాన్ అబ్రహం, దియా మీర్జా, రవీనా టండన్ లాంటి వాళ్లందరూ ఏఐ ద్వారా సృష్టించిన ఫేక్ ఫొటోలు, వీడియోల పోస్టు చేసి సమాజానికి తప్పుడు సందేశం చేరవేశారని సమావేశంలో చర్చ జరిగింది. ఈ భూములపై మొట్ట మొదటగా ఫేక్ వీడియో పోస్ట్ చేసిన జర్నలిస్ట్ సుమిత్ జా కొద్ది సేపట్లోనే తన పోస్టును తొలగించి క్షమాపణలు చెప్పారని, కానీ మిగతా ప్రముఖులెవరూ ఈ నిజాన్ని గుర్తించకుండా అదే ఫేక్ వీడియో ప్రచారం చేశారని అధికారులు అభిప్రాయపడ్డారు. కంచె గచ్చిబౌలిలో ఏఐ సృష్టించిన వివాదం ప్రజాస్వామ్య వ్యవస్థలకే పెను సవాలు విసిరిందని ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఇదే తీరుగా ఇండో పాక్, ఇండో చైనా సరిహద్దుల్లాంటి వివాదాలు, ఘర్షణలకు దారితీసే సున్నితమైన అంశాల్లో ఏఐతో ఫేక్ కంటెంట్ సృష్టిస్తే భవిష్యత్తుల్లో యుద్ధాలు జరిగే ప్రమాదముంటుందని చర్చ జరిగింది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా తయారు చేసే ఫేక్ వీడియోలు, ఫొటోలు కరోనా వైరస్ ను మించిన మహమ్మారిలాంటివని ఈ సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. సమాజాన్ని తప్పుదోవ పట్టించే ఏఐ ఫేక్ కంటెంట్ తయారీపై విచారణకు ఆదేశించేలా రాష్ట్ర ప్రభుత్వం తరఫున కోర్టుకు విజ్ఞప్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్రంలో సైబర్ క్రైమ్ విభాగాన్ని బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఏఐ ఫేక్ కంటెంట్ ను పసిగట్టేలా అవసరమైన అధునాతన ఫోరెన్సిక్ హార్డ్ వేర్, సాఫ్ట్ వేర్ టూల్స్ను సమకూర్చుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

## వెంటిలేషన్ పనులు కొనసాగింపు

### మట్టి తవ్వకాలు వేగవంతం, డి వాటరింగ్ ప్రక్రియ కొనసాగింపు ఎస్ ఎల్ బి సి, టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి

హైదరాబాద్ : శనివారం ఎస్ ఎల్ బి సి, టన్నెల్ ఇన్లెట్ 1 ఆఫీస్ వద్ద సొరంగం లో కొనసాగుతున్న సహాయక చర్యలపై సహాయక బృందాల ఉన్నతాధికారులతో కలిసి సహాయక చర్యలను పర్యవేక్షించిన ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమలపెంట గ్రామంలో గల SLBC సొరంగ 0 లో జరిగిన ప్రమాదంలో చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు చేపడుతున్న సహాయక చర్యలను వేగవంతం చేసినట్లు, సహాయక చర్యలకు ఆటంకంగా ఉన్న అన్ని పరిస్థితులను అధిగమిస్తూ,నిరంతరాయంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన సహాయక బృందాలు పూర్తిస్థాయిలో నిర్విఘ్నంగా సహాయక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.

టన్నెల్ లోపల స్టీల్ తొలగింపు పనులు, మట్టి తవ్వకాలు, ఊట నీటిని బయటకు తరలించే ప్రక్రియ, కన్వేయర్ బెల్ట్ ద్వారా మట్టి నీ టన్నెల్ బయటకు చేరవేసే ప్రక్రియ, సమాంతరంగా జరుగుతున్నట్లు సహాయక బృందాలు పూర్తిస్థాయిలో సమన్వయంతో సహాయక చర్యలు వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. GSI అధికారులు, నీటి పారుదల శాఖ అధికారులు నిరంతరం టన్నెల్ ప్రమాద ప్రదేశం వద్ద పరిస్థితులను గమనిస్తూ,సహాయక బృందాల ఉన్నతాధికారులకు తగిన సూచనలు, సలహాలు ఇస్తున్నట్లు తెలిపారు. శనివారం ఉదయం మట్టి తవ్వకాలకు అనుగుణంగా వెంటిలేషన్ ప్రక్రియను ముందుకు కొనసాగిస్తున్నట్లు, వివరించారు . ఈ సమావేశంలో, ఆర్మీ అధికారులు వికాస్ సింగ్, విజయ్ కుమార్, జేపీ కంపెనీ సీనియర్ ప్రాజెక్టు ఇంజనీర్ సంజయ్ కుమార్ సింగ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, ఎస్ డి ఆర్ ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, హైడ్రా అధికారి దక్షిణ మధ్య రైల్వే అధికారి రవీంద్రనాథ్, తదితరులు పాల్గొన్నారు.

### డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో

# సామాజిక సాధికారత ఉత్సవాలు

- అంబేద్కర్ యూనివర్సిటీ లో ఘనంగా జగ్జీవన్ రామ్ కి నివాళులు
- కార్యక్రమాల వివరాలు వెల్లడించిన ప్రొ . ఘంటా చక్రపాణి

హైదరాబాద్ : అంబేద్కర్ యూనివర్సిటీ లో శనివారం మాజీ ఉప ప్రధాన మంత్రి బాబు జగ్జీవన్ రామ్ కి ఘనంగా నివాళులు అర్పించారు . ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ ప్రొ . పుష్పా చక్రపాణి , రిజిస్ట్రార్ డా . ఎల్వీకే రెడ్డి , పలువురు డైరెక్టర్లు , డీన్ లు , సిబ్బంది, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు. అనంతరం వీసీ ప్రొ, చక్రపాణి మాట్లాడుతూ భారతదేశంలో అణగారిన ప్రజల అభ్యున్నతికి, విద్యా వికాసానికి, దేశ సమైక్యతకు, సమగ్రతకు దిశా నిర్దేశం చేసిన మహనీయుల జన్మదినోత్సవాలను పురస్కరించుకుని సామాజిక సాధికారత వారోత్సవాలు నిర్వహించాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమాలు మాజీ ఉప ప్రధాని, బడుగు వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలతో మొదలై భారత రాజ్యాంగ నిర్మాత, స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కార్యక్రమాలతో ముగుస్తాయన్నారు. అనేక అసమానతలకు నిలయంగా ఉన్న భారత దేశంలో సమాన అవకాశాల కోసం అణగారిన వర్గాల సాధికారత కోసం కృషి చేసిన మహనీయుల్లో మహాత్మా జ్యోతిబా ఫూలే, బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అగ్రగణ్యులు. సామాజిక న్యాయాన్ని, సాధికారతను జ్యోతిబా ఫూలే ఒక ఉద్యమంగా మొదలుపెడితే అంబేద్కర్ దాన్ని రాజ్యాంగబద్ధం చేసి ఈ దేశ మౌలిక స్వరూపాన్ని మార్చే ప్రయత్నం చేశారని పేర్కొన్నారు. ఈ ఇద్దరు నాయకులు విద్యను ప్రధాన సాధనంగా చేసుకుని అణగారినవర్గాలకు ఆత్మస్థైర్యాన్ని, సమాజంలో గౌరవాన్ని, విలువను సాధికారతను కల్పించే కృషి చేశారని తెలిపారు. అంబేద్కర్ మహాశయుడు చదువు ఒక్కటే సాధికారతకు మూలమని స్పష్టంగా చెప్పి మనకు లభించే సమస్త అవకాశాలను వేటినైనా వదులుకోవచ్చు కానీ చదువును మాత్రం ఎట్టిపరిస్థితుల్లో వదులుకో వడానికి వీల్లేదని స్పష్టంగా నమ్మారని , అంతేకాదు ఆయన తన జీవితంలో దాన్ని ఆచరించి దేశం గర్వించదగ్గ విద్యావేత్తగా, తద్వారా రాజ్యాంగ నిర్మాతగా ఈ దేశానికి దిక్సూచిగా నిలిచారన్నారు. ఆయన స్ఫూర్తితో, ఆయన పేరుతో హైదరాబాద్‌లో వెలసి రెండు తెలుగు రాష్ట్రాలకు విద్యా వటవృక్షంగా ఎదిగిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఈ సాధికార ఉత్సవాలను సగర్వంగా ప్రకటిస్తున్నదని తెలిపారు. ఈ ఉత్సవాల్లో భాగంగా మహనీయుల జయంతులు, ఉపన్యాసాలు, చర్చాగోష్ఠులు, సదస్సులు, సాహిత్య సమ్మేళనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. ఇవి హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ఉన్న విశ్వవిద్యాలయ ప్రధాన కార్యాలయ ప్రాంగణంతో పాటు తెలంగాణలోని విశ్వవిద్యాలయ ప్రాంతీయ కేంద్రాల్లో కూడా జరుగుతాయని వీసీ ప్రొ. ఘంటా చక్రపాణి వివరించారు. ఏప్రిల్ 5 న, బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలు నిర్వహించామని, ఏప్రిల్ 8 న, జగ్జీవన్ రామ్ జీవితం, దేశాభివృద్ధికి ఆయన కృషి పై ఉపన్యాసం,ఏప్రిల్ 11 న మహాత్మా జ్యోతిబా ఫూలే జయంతిసందర్భంగా బీసీ కులగణన, సాధికారతపై ఉపన్యాస కార్యక్రమం, ఏప్రిల్ 12 న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అండ్ ఇంటర్ సెక్షనాలిటీస్ అనే అంశంపై సదస్సు నిర్వహిస్తున్నామని, సాయంత్రం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ గ్లోబల్ అలుమిని మీట్ (అంతర్జాల సమావేశం) ఉంటుందని ప్రకటించారు. ఏప్రిల్ 13న ఉదయం రాజ్యాంగ పీఠిక పఠనం, ఆ తర్వాత సోషల్ ఈక్వాలిటీ ఇన్‌క్లూజివిటీ అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం ఉంటుందన్నారు. ఏప్రిల్ 14 న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఉదయం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి , ఆ తర్వాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్మారకోపన్యాసం ఉంటుందని, వక్త: డాక్టర్ కత్తి పద్మారావు అని పేర్కొన్నారు. సాయంత్రం గోరేటి వెంకన్న ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని వీసీ ప్రొ. చక్రపాణి ప్రకటించారు. ఈ కార్యక్రమాల్లో విశ్వవిద్యార్థుల సిబ్బంది, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, రిటైర్డ్ ఉద్యోగులు, మేధావులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, ప్రజలు పాల్గొనాల్సిందిగా వీసీ ప్రొ. ఘంటా చక్రపాణి ఆహ్వానించారు.



## శ్రీరామ నవమి శుభాకాంక్షలు

### రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్:శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు మీడియాకి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరపాలని అధికారులను ఆదేశించారు. "శ్రీరాముడు సత్యానికి, న్యాయానికి, మంచి నీతి జీవనానికి నిలువెత్తు ప్రతిరూపమని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతిలో శ్రీరాముని జీవితం ఒక గొప్ప మార్గదర్శకమని శాంతి, సహనం, విశ్వాసం, కష్టనష్టాలను అధిగమించే స్థైర్యం వంటి విలువలను శ్రీరాముని జీవితం మనకు నేర్పుతుందనీ మంత్రి సురేఖ అభిప్రాయపడ్డారు. ఈ పండుగ పర్వదినం ప్రజలందరికీ సంతోషం, ఆయురారోగ్యం, శాంతి, ఐశ్వర్యాలను అందించాలని ఆకాంక్షిస్తూ, రామ నామ స్మరణతో మనలో ధర్మపథంలో నడిపించే శక్తిని ఇస్తుందన్నారు. "ప్రతి ఒక్కరికి న్యాయం, సమానత్వం కలిగే రామ రాజ్యం లాంటి పాలన అందాలని సురేఖ ఆకాంక్షించారు. గోదావరి నదీ తీరాన సీతాసమేతంగా కొలువై ఉన్న శ్రీరాముని ఆలయం భద్రాచలం, 'దక్షిణ అయోధ్య'గా పేరుగాంచిందని, అలాంటి మహిమాన్వితమైన పుణ్యక్షేత్రం మన రాష్ట్రంలో ఉండటం నిజంగా మన అదృష్టమన్నారు. భక్తి, శ్రద్ధలతో శ్రీరామనవమిని జరుపుకోవాలని, ప్రజలందరికీ ఈ పర్వదినం శుభ ఫలితాలను అందించాలని కోరుకుంటున్నాని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చెప్పారు.



## ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం మిత్ర విభూషణ ప్రదానం

శ్రీలంక ఏప్రిల్ 5 : భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శ్రీలంక అత్యున్నత పురస్కారం మిత్ర విభూషణ అందుకున్నారు. ప్రస్తుతం ప్రధాని మోడీ శ్రీలంక పర్యటనలో ఉన్నారు. ఈ సందర్భంగా శనివారం శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిస్సనాయక.. మోదీని మిత్ర విభూషణ పురస్కారంతో సత్కరిస్తున్నట్లు ప్రకటించారు. ఈ అవార్డు అందుకోవడానికి ఆయన అన్ని విధాలా అర్హుడని పేర్కొన్నారు. శ్రీలంక అత్యున్నత పౌర పురస్కారం పొందినందుకు ప్రధాని మోదీ.. ఆ దేశ అధ్యక్షుడు దిస్సనాయకుకు కృతజ్ఞతలు తెలుపుతూ.. ఈ గౌరవాన్ని 140 కోట్ల మంది భారతీయులకు అంకితం చేశారు."ఇది శ్రీలంక-భారతదేశ ప్రజల మధ్య చారిత్రక సంబంధాన్ని, లోతైన స్నేహాన్ని చూపిస్తుంది. దీనికి నేను శ్రీలంక ప్రభుత్వానికి, ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను" అని ఆయన అన్నారు.

### జనసేన ఎమ్మెల్సీ నాగబాబుకు పిఠాపురంలో

# ఊహించని షాక్

**తెలుగు దేశం పార్టీ కార్యకర్తల నుంచి నిరసన సెగ**

పిఠాపురం ఏప్రిల్ 5 : జనసేన ఎమ్మెల్సీ నాగబాబుకు పిఠాపురంలో ఊహించని షాక్ తగిలింది. ఇటీవల ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన నాగబాబు.. పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొనేందుకు శనివారం పిఠాపురం నియోజకవర్గంలో పర్యటించారు. అయితే, ఆయనకు తెలుగు దేశం పార్టీ కార్యకర్తల నుంచి నిరసన సెగ తగిలింది. నియోజకవర్గంలోని కుమారపురంలో అభివృద్ధి కార్యక్రమానికి వెళ్లిన నాగబాబును టీడీపీ కార్యకర్తలు చుట్టుముట్టి.. జై వర్మ అంటూ నినాదాలు చేశారు. దీంతో టీడీపీ, జనసేన కార్యకర్తల మధ్య స్వల్ప తోపులాట చోటుచేసుకుంది.కాగా, ఇటీవల జరిగిన జనసేన పార్టీ 14వ ఆవిర్భావ సభలో నాగబాబు మాట్లాడుతూ.. పిఠాపురంలో పవన్ కళ్యాణ్ గెలువడానికి కారణం మేమే అని ఎవరైన అనుకుంటే.. అది వారి కర్మ అంటూ ఇన్



డైరెక్ట్ గా నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ వర్మకు కౌంటర్ ఇచ్చారు. దీంతో అప్పటి నుంచి టీడీపీ కార్యకర్తలు నాగబాబుపై ఆగ్రహంగా ఉన్నారు.

# సంపాదకీయం

## మెగా ఫుడ్ పార్కులతో ఆహార వృథాకు చెక్

భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థికవ్యవస్థ. పెరుగుతున్న పునర్వినియోగపరచలేని ఆదాయం ప్రపంచంలోనే అతిపెద్ద వినియోగదారుల మార్కెట్ వృద్ధికి ఆజ్యంపోసింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆహార ఉత్పత్తిదారులలో భారతదేశం ఒకటి. ప్రపంచంలో భారతదేశం పాలఉత్పత్తిలో మొదటి స్థానం లో, పండ్లు, కూరగాయలు, చేపల ఉత్పత్తిలో రెండో అతిపెద్ద ఉత్పత్తిదారుగా ఉంది. ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమకు ముడిపదార్థాల వనరులు దేశంలో సమృద్ధిగా ఉన్నాయి. అయినప్పటికీ, ప్రాసెసింగ్ సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు సాంకేతికత లేకపోవడంవల్ల దేశంలో సహజ ఉత్పత్తులు 2-5% కంటే తక్కువ ప్రాసెస్ చేయబడుతున్నాయి.సరైన ప్రాసెసింగ్ విధానంలేనప్పుడు వ్యవసాయ ఉత్పత్తులు దాదాపు 25-30 శాతం వృథా అవుతుందని అంచనా వేయబడింది. దేశంలో పాడైపోయే ఉత్పత్తులలో 7% మాత్రమే ప్రాసెస్ చేయబడుతున్నాయి, యుఎస్‌లో 65%ం, ఫిలిప్పీన్స్ 78%, చైనా 23% వంటి దేశాలతో పోలిస్తే చాలా తక్కువ. ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమ సామర్థ్యాన్ని మెరుగుపరచాల్సిన అవసరాన్ని ప్రభుత్వం గ్రహించాలి. ప్రభుత్వం ఈ రంగం వృద్ధిని ప్రోత్సహించడానికి అనేక కార్యక్రమాలు చెప్పటాల్సిన అవసరం ఉంది. దీనిని అధిగమించడానికి, ఆహార ప్రాసెసింగ్ రంగాన్ని అభివృద్ధి చేయడం అవసరం. ఎందుకంటే పాడైపోయే వ్యవసాయ ఉత్పత్తుల జీవితకాలం పెంచడం, విలువ జోడింపు ప్రోత్సహించడం భవిష్యత్తులో వ్యవసాయ రంగాన్ని సజీవంగా ఉంచుతుంది.

దీనిని దృష్టిలో ఉంచుకుని భారత ప్రభుత్వం 2008 సంవత్సరంలో ఆహార ప్రాసెసింగ్ మంత్రిత్వ శాఖ ద్వారా మెగా ఫుడ్ పార్క్ పథకాన్ని అమలు చేసింది. అది రైతులు, ప్రాసెసర్లు రిటైలర్లను ఒకచోట చేర్చి వ్యవసాయ ఉత్పత్తిని మార్కెట్‌కు అనుసంధానించడానికి ఒక యంత్రాంగాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. తద్వారా వృథాను తగ్గించడం, గ్రామీణ రంగం లో రైతుల ఆదాయాన్ని పెంచడం ఉపాధి అవకాశాలను సృష్టించడం. ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల అభివృద్ధి చేయడానికి క్లస్టర్ విధానంపై ఆధారపడి ఉంటుంది. మెగా ఫుడ్ పార్క్ అంటే పొలం నుంచి మార్కెట్ వరకు విలువ గొలుసు వెంట ఆహార ప్రాసెసింగ్ కోసం ఆధునిక మౌలిక సదుపాయాలను అందించడం. మెగా ఫుడ్ పార్క్‌లు క్లస్టర్ ఆధారిత విధానం ద్వారా పొలంనుంచి మార్కెట్ వరకు విలువ గొలుసు వెంట ఆహార ప్రాసెసింగ్‌కోసం ఆధునిక మౌలిక సదుపాయాలను సృష్టిస్తాయి. సెంట్రల్ ప్రాసెసింగ్ సెంటర్‌లో సాధారణ సౌకర్యాలు ఎనేబుల్ మౌలిక సదుపాయాలు సృష్టించబడతాయి. ప్రాథమిక ప్రాసెసింగ్ నిల్వ కోసం సౌకర్యాలు పొలం దగ్గర ప్రాథమిక ప్రాసెసింగ్ కేంద్రాలు, సేకరణ కేంద్రాలు రూపంలో సృష్టించబడతాయి. ఈ పథకం కింద, భారత ప్రభుత్వం ప్రతి మెగాఫుడ్ పార్క్ ప్రాజెక్టుకు రూ.50 కోట్ల వరకు ఆర్థిక సహాయం అందిస్తుంది. సేకరణ కేంద్రాలు వ్యక్తిగత రైతులు, రైతు సంఘాలు స్వయం సహాయక బృందాల నుండి ఉత్పత్తులను సమీకరించే కేంద్రాలుగా పనిచేస్తాయి. అవి ముడి పదార్థాలను ప్రాథమిక ప్రాసెసింగ్ కేంద్రాలకు అందిస్తాయి. సేకరణ కేంద్రాలు స్థానిక వ్యవస్థాపకులు నిర్వహిస్తారు.ఇవి 10 కిలోమీటర్ల వ్యాసార్థంలో ఉన్న ప్రక్కనే ఉన్న ప్రాంతాలకు వ్యవసాయ స్థాయి సమీకరణ కేంద్రాలుగా పనిచేస్తాయి. ఇసిసిలు గ్రామీణ వాణిజ్య కేంద్రాలుగా ఉద్భవించి, ఆ ప్రాంతంలో ఆర్థిక కార్యకలాపాలను ప్రోత్సహిస్తాయి. ప్రాథమిక ప్రాసెసింగ్ కేంద్రాలు పిసిసిలు ప్రాథమిక నిర్వహణ కేంద్రాలను కలిగి ఉంటాయి. ఇవి సిపిసిలో మరింత ప్రాసెస్ చేయడానికి ముడి పదార్థాలను ఉపయోగిస్తాయి.పిపిసి సమీపంలో అనేక సిసిలకు సేవలు అందిస్తుంది. కొన్ని పిపిసిలు పల్పింగ్, జ్యూసింగ్ మొదలైన వాటితో సహా ఇంటి లోపల సౌకర్యాలను కలిగి ఉంటాయి. సాధ్యమైనంత తక్కువ సమయంలో సిపిసికి పదార్థాన్ని రవాణా చేయడానికి రిఫ్రిజిరేటర్ వ్యాన్లు, ట్రక్కులు వంటి సౌకర్యాలను కలిగి ఉంటాయి. సెంట్రల్ ప్రాసెసింగ్ సెంటర్ సుమారు 50 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఒక పారిశ్రామిక పార్క్, వివిధ వ్యాపార సంస్థల యాజమాన్యంలోని అనేక ప్రాసెసింగ్ యూనిట్లను కలిగి ఉంది. ఇక్కడ, అభివృద్ధి చెందిన భూమిని పెద్ద, మధ్య తరహా యూనిట్లకు అందించబడుతుంది. కామన్ డిజైన్ ఫ్యాక్టరీ షెడ్లను చిన్నతరహా యూనిట్లకు అందిస్తారు.ఈ పార్క్ నీరు, విద్యుత్, మురుగునీటి శుద్ధి వంటి సాధారణ సౌకర్యాలను అందిస్తుంది. అంతేకాకుండా ప్రాథమిక ప్రాసెసింగ్ కేంద్రాలు, సేకరణ కేంద్రాల నెట్‌వర్క్ ద్వారా కోల్ స్టోరేజ్, వేర్ హౌసింగ్, లాజిస్టిక్స్, బ్యాక్‌వర్డ్ ఇంటిగ్రేషన్ వంటి ప్రత్యేక సౌకర్యాలను అందిస్తుంది.వ్యవసాయం భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక, 70%కంటే ఎక్కువ గ్రామీణ కుటుంబాలు తమ జీవనోపాధి కోసం వ్యవసాయం, అనుబంధ కార్యకలాపాలపై ఆధారపడి ఉన్నాయి. ప్రస్తుత దృష్టాంతంలో జిడిపికి వ్యవసాయ రంగం సహకారం క్రమంగా తగ్గుతోంది. భారతదేశ వ్యవసాయ రంగంలో, ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమను ఈ రంగం విస్తరణకు అవసరమైన వృద్ధికి ఇంజిన్‌గా చూస్తారు. వ్యవసాయ రంగం 4% వృద్ధి ప్రమాణాన్ని అధిగమించడానికి, దేశంలో పెరుగుతున్న జనాభా పెరుగుతున్న ఆహార డిమాండ్లను తీర్చడానికి ఆహార ప్రాసెసింగ్ రంగం రెండంకెల రేటుతో అభివృద్ధి చెందాలి. దేశంలో మొత్తం ఆహార ఉత్పత్తి రాబోయే దశాబ్దంలో రెట్టింపు అయ్యే అవకాశం ఉంది. అయినప్పటికీ ప్రస్తుతం అంతర్జాతీయ ఆహార వాణిజ్యంలో దేశం 1.5% కంటే తక్కువగా ఉంది. ప్రాసెసింగ్ సౌకర్యాలు లేకపోవడం అంటే దాదాపు యుఎస్ 10 బిలియన్ల విలువైన వ్యవసాయ ఉత్పత్తులలో 35 శాతం వృథా అవుతోంది. ఈ నేపథ్యంలోనే రైతులు, వ్యాపారుల మధ్య కీలకమైన సంబంధాన్ని అందించడానికి ఫుడ్ పార్కులు ఒక అవసరంగా మారాయి. దేశంలో ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమ ఒక బిలియన్ వినియోగదారుల దేశీయ మార్కెట్‌ను ఉపయోగించుకోలేదని అధ్యయనాలు చెబుతున్నాయి. అందువల్ల ప్రభుత్వ కొత్త వాణిజ్య విధానంలో ప్రాధాన్యతా రంగం హోదా పొందాల్సిన అవసరం ఉంది.

# ఉప్పు సత్యాగ్రహ ఉద్యమంలో తెలుగు వారి భాగస్వామ్యం



తొమ్మిది దశాబ్దాల క్రితం 1930 ఏప్రిల్ 6 న మహాత్మా గాంధీ దండిలో ఉప్పు చట్టాలను ఉల్లంఘించి, వేలాది మందితో నిరసన తెలిపి, లక్షలాది మందిని చైతన్య పరిచిన సంఘటన. ఉప్పు పన్నును ధిక్కరిస్తూ మహాత్మా గాంధీ,1930 మార్చి 12 నుండి 1930 ఏప్రిల్ 6 వరకు, 384 కిలోమీటర్ల దూరం, వేలమంది సత్యాగ్రహులతో కలిసి పాదయాత్ర చేసి గుజరాత్ లోని దండి వద్ద ఉప్పు తయారు చేసి స్ఫూర్తిని కల్పించిన మరిచి పోలేని నేపథ్యం.భారత దేశ స్వాతంత్ర్య సమర చరిత్రలో బ్రిటిషు పాలనకు వ్యతిరేకంగా జరిపిన శాసనోల్లంఘనలో భాగంగా, మహాత్మా గాంధీ నేతృత్వంలో భారత జాతీయ కాంగ్రెసు జరిపిన అహింసాయుత సత్యాగ్రహమే ఉప్పు సత్యాగ్రహం. అది మహాత్మా గాంధీచే ప్రారంభించ బడిన ఒక అహింసా ప్రచారోద్యమం. ఇది బ్రిటిష్ రాజ్ కు వ్యతిరేకంగా జరిగింది. ఉప్పుపై పన్ను చెల్లిం చేందుకు నిరాకరించి, మార్చి 12, 1930న చేప ట్టిన దండి యాత్రనే ఉప్పు సత్యాగ్రహంగా పేర్కొంటారు. సంపూర్ణ స్వరాజ్యం కోసం బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమాల సారమే ఈ ఉప్పు సత్యాగ్రహం. ఈ యాత్ర సబర్మతి ఆశ్రమం నుంచి ఎనభై మందితో ప్రారంభమై గుజరాత్ లోని సముద్ర తీరంలో ఉన్న పల్లెటూరు దండి వరకూ సాగింది. కనుక దీనికి ఉప్పు సత్యాగ్రహ కార్యక్రమంగా పేర్కొంటారు. కోట్లమంది భారతీయులపై బ్రిటిష్ రాజ్ వేసే ఉప్పు పన్నుకు వ్యతిరేకించిన మౌన నిరసన కార్యక్రమం అది. దానిని దండి సత్యాగ్రహం అనీ, దండి యాత్ర అనీ, దండి మార్చ్ అనీ పిలుస్తారు.1920 - 22 నాటి సహాయ నిరాకరణోద్యమం తరువాత ఈ మార్చ్ బ్రిటిష్ అధికారానికి అత్యంత ముఖ్యమైన వ్యవస్థీకృత సవాలు విసిరింది. 1930 జనవరి 26 న భారత జాతీయ కాంగ్రెస్ సంపూర్ణ స్వరాజ్య నినాదం ప్రకటించిన వెంటనే దండి సత్యాగ్రహం మొదలైంది. ఉప్పు పన్ను బ్రిటిష్ రాజ్ పన్ను ఆదాయంలో 8.2% వరకూ ఉంటుంది. పేద భారతీయులకు చాలా భారంగా ఉండే పన్ను ఇది. ఉప్పు తయారీనే నిరసనకు, సత్యాగ్రహానికి తాను ఎందుకు ఎంపిక చేసిందీ వివరిస్తూ గాంధీ... "గాలి, నీరూ... ఆ తరువాత బహుశా ఉప్పే జీవితానికి అత్యవసరం" అని అని పేర్కొన్నారు.ఉప్పు చట్టాలను ధిక్కరించడం ద్వారా గాంధీ శాసనోల్లంఘనను ప్రారంభిస్తారని ఫిబ్రవరి 5 న వార్తా పత్రికలు రాసాయి. ఉప్పు సత్యాగ్రహం మార్చి 12 న అహ్మదాబాదు లోని సబర్మతి ఆశ్రమంలో ప్రారంభమై ఏప్రిల్ 6 న దండిలో ముగుస్తుందని పత్రికలు పేర్కొన్నాయి. ఉప్పు పన్నును ధిక్కరిస్తూ మహాత్మా గాంధీ,1930 మార్చి 12 నుండి 1930 ఏప్రిల్ 6 వరకు, 384 కిలోమీటర్ల దూరం, వేలమంది సత్యాగ్రహులతో కలిసి పాదయాత్ర చేసి గుజరాత్ లోని దండి వద్ద ఉప్పు తయారు చేసారు. శాసనోల్లంఘన ఉద్యమంలో ఎక్కువ మంది పాల్గొనేలా స్ఫూర్తినిచ్చే బలమైన ప్రారంభ ఘటనగా దండి యాత్ర ఉపయోగ పడింది. మహాత్మా గాంధీ తన 79 మంది సత్యాగ్రహ వాలంటీర్లతో సబర్మతి ఆశ్రమంలో ఈ యాత్రను ప్రారంభించారు. ఈ సత్యాగ్రహం ప్రారంభానికి కొన్నిరోజులకు ముందే బ్రిటిష్ వారు గాంధీని మార్చి 5, 1930 న అరెస్టు చేశారు. ఈ సత్యాగ్రహం దాదాపు ఒక సంవత్సర కాలం నడిచింది. ఈ సత్యాగ్రహం మూలంగా దాదాపు 80,000 వేలకు పైగా భారతీయులు కారాగారాల పాలయ్యారు. లక్షల కొద్దీ భారతీయులు స్వాతంత్రోద్యమం పట్ల ఆకర్షితులయ్యారు. దండి మార్చిలో మహాత్ముడితో పాటు 79 మంది అనుచరులు పాల్గొన్నారు.

ఆంధ్ర ప్రాంతం నుంచి దండి మార్చిలో గాంధీతో పాటు నడిచిన ఏకైక తెలుగు వ్యక్తి యెర్నేని సుబ్రహ్మణ్యం. తర్వాత కాలంలో ఆయన గాంధీ సిద్ధాంతాలతో కొమరవోలులో ఒక ఆశ్రమాన్ని స్థాపించారు.నెల్లూరులో ఉప్పు సత్యాగ్రహం నిర్వహించిన దండు నారాయణ రాజును నాటి ప్రభుత్వం అరెస్టు చేసి జైల్లో పెట్టడంతో ఆయన అక్కడే మరణించారు. ఉప్పు సత్యాగ్రహం సమయం లోనే 'కవిరాజు' త్రిపురనేని రామస్వామి చౌదరి... "వీర గంధము తెచ్చినారము వీరులెవ్వరొ తెల్పుడి" అనే గేయ కవితను రాశారు. మాక్సిం గోర్కీ రాసిన రష్యన్ నవల 'ది మదర్'ను 'అమ్మ' పేరుతో తెలుగులోకి అనువదించిన క్రొవ్విడి లింగరాజు ఈ ఉద్యమ సమయంలోనే దేశ ద్రోహం నేరంపై జైలుకెళ్లారు. బ్రహ్మ జోస్యుల సుబ్రహ్మణ్యం సీతానగర ఆశ్రమాన్ని స్థాపించారు. దీన్నే 'ఆంధ్రా దండి'గా పిలుస్తారు. ఉప్పు సత్యాగ్రహం సందర్భం లోనే కేంద్ర శాసన సభకు రామదాసు పంతులు, శాసన మండలి సభ్యత్వానికి స్వామి వెంకటాచలం రాజీనామాలు చేశారు. ఉప్పు చట్టాలను ఉల్లఘించి బులుసు సాంబమూర్తి, ఉన్నవ లక్ష్మీనారాయణ ( మాలపల్లి నవల రచయిత), ఖాసా సుబ్బారావు లాఠీ దెబ్బలు తిన్నారు.టంగుటూరి ప్రకాశం పంతులు మద్రాసులోని తన నివాసం వేదవనంలో సత్యాగ్రహ కేంద్రాలను ఏర్పాటు చేశారు. విశాఖ పట్నంలో తెన్నేటి విశ్వనాథం, మచిలీ పట్నంలో అయ్యదేవర కాళేశ్వరరావు, రాయలసీమ పరిధిలో కల్లూరి సుబ్బారావు ఉప్పు సత్యాగ్రహానికి నాయకత్వం వహించారు. నెల్లూరులోని మైపాడు బీచ్‌లో బెజవాడ గోపాలరెడ్డి ఉప్పు తయారు చేసి ప్రజలకు అమ్మారు. అలా లక్షలాది మంది తమ సొంత ఉప్పును తయారు చేసుకున్నారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# సమిష్టి డిమాండ్ తగ్గిపోతోంది

సాధారణంగా సమష్టి డిమాండ్ (మొత్తం డిమాండ్) అంటే ఒక నిర్దిష్ట ధర వద్ద, ఒక నిర్దిష్ట కాలంలో వస్తువులు, సేవలకు మార్పిడి చేయబడిన మొత్తం ద్రవ్యంగా వ్యక్తీకరించబడుతుంది. మొత్తం డిమాండ్‌ను సాధారణంగా వినియోగం, పెట్టుబడి, ప్రభుత్వ వ్యయం, నికర ఎగుమతులు వంటి నాలుగు వనరుల మొత్తంగా వర్ణిస్తారు. ప్రపంచ సమష్టి డిమాండ్ తగ్గడానికి దోహదపడే ప్రధాన అంశాలుగా పెరుగుతున్న ద్రవ్యోల్బణం, జీవన వ్యయం వంటి వి ఉన్నాయి. ప్రపంచ ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, జీవన వ్యయ సంక్షోభం, ఇంధన ధరలు, వడ్డీ రేటు పెంపుదల, ప్రపంచ పరపతి కఠినత్వం, కొవిడ్ మహమ్మారి పరిణామాలు, లాజిస్టిక్స్ సవాళ్లు, ముడి పదార్థాల కొరత, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, రష్యా- ఉక్రెయిన్ యుద్ధం, వాణిజ్య అనిశ్చితి మొదలైనవి మొత్తం డిమాండ్ తగ్గడానికి కారణమవుతున్నాయి. సమష్టి డిమాండ్ తగ్గడం వల్ల వాస్తవ స్థూల దేశీయోత్పత్తి, ఆర్థిక ఉత్పత్తి తగ్గే అవకాశం ఉంది. అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) ప్రకారం 2025, 2026 సంవత్సరాల్లో ప్రపంచ వృద్ధి 3.3 శాతంగా అంచనా వేయబడింది, ఇది చారిత్రక (2000-19) సగటు 3.7 శాతం కంటే తక్కువ. అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో మందగమనం ప్రపంచ డిమాండ్ బలహీనపడటానికి దోహదం చేస్తుంది. అమెరికా, యూరోపియన్ దేశాల నుండి చైనా, భారతదేశం, బ్రెజిల్ వరకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలు ద్రవ్యోల్బణం, వడ్డీరేటు పెంపుదల, ప్రపంచ సరఫరా గొలుసు అంతరాయాలు, భౌగోళిక రాజకీయ అనిశ్చితుల మిశ్రమం కారణంగా తగ్గుతున్న సమష్టి డిమాండ్ సమస్యను ఎదుర్కొంటున్నాయి.అనేక ఇతర ఆర్థిక వ్యవస్థల మాదిరిగానే భారతదేశం కూడా తగ్గుతున్న మొత్తం డిమాండ్ ద్వారా గణనీయంగా ప్రభావితమవుతుంది. భారతదేశంలోమొత్తం డిమాండ్‌లో తగ్గుదల ప్రధానంగా తగ్గిన వినియోగం, తగ్గిన పెట్టుబడి, తగ్గుతున్న ప్రభుత్వ వ్యయం, బలహీనమైన నికర ఎగుమతుల నుండి వస్తుంది. ఏదేశమైనా దేశీయ వినియోగంపై ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. ఇది దాని స్థూల దేశీయోత్పత్తిలో గణనీయమైన భాగాన్ని కలిగి ఉంటుంది. అందువల్ల, డిమాండ్‌లో ఏదైనా మందగమనం ఆర్థిక వ్యవస్థలోని అన్ని రంగాలలో భిన్న పరిణామాలను కలిగిస్తుంది. ఆర్థిక మాంద్యం, పేదరికం, అసమానత, రాజకీయ అస్థిరత, ముఖ్యంగా బ్యాంకింగ్ రంగంపై ప్రభావం, నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎలు) వంటి విస్తృత ఆర్థిక పరిణామాల కారణంగా భారతదేశం తగ్గుతున్న మొత్తం డిమాండ్ ద్వారా తీవ్రంగా ప్రభావితమవుతుంది. ఈ ప్రభావాలు ఉపాధి నుండి వ్యాపార పెట్టుబడి, ఎగుమతులు, ఆర్థిక ఆరోగ్యం వరకు వివిధ రంగాలలో అలలు రేపుతాయి. భారతదేశంలో మొత్తం డిమాండ్‌ను ప్రభావితం చేసే కీలక అంశాలు చూసినపుడు ద్రవ్యోల్బణ ఒత్తిడి ఫిబ్రవరి 2025లో 3.6%. ఇది కొనుగోలు శక్తిని తగ్గిస్తుంది, వినియోగాన్ని ప్రభావితం చేస్తుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ద్రవ్యోల్బణ ఒత్తిళ్లకు ప్రతిస్పందనగా వడ్డీ రేట్లను పెంచింది, ఇది ప్రైవేట్ పెట్టుబడి, వినియోగాన్ని తగ్గించవచ్చు, ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో అమెరికా, చైనా మందగమనం, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, కోవిడ్ మహమ్మారి వంటి ప్రపంచ అంశాలు భారతదేశ ఎగుమతులు, పెట్టుబడి రాకపోకలు ద్రవ్యోల్బణంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయి.ప్రభుత్వ సంస్కరణలు వస్తువులు, సేవల పన్ను (జిఎస్‌టి), మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ వంటి నిర్మాణాత్మక సంస్కరణలు దేశీయ తయారీ, పెట్టుబడి ఎగుమతులను పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. అయితే, వాటి పూర్తి ప్రభావాలు కార్యరూపం దాల్చడానికి సమయం పట్టవచ్చు. డిసెంబర్ 2024లో, భారత దేశంలో ప్రైవేట్ వినియోగం స్థూల దేశీయోత్పత్తిలో 64.8% వాటాను కలిగి ఉంది. కొవిడ్ మహమ్మారి తర్వాత గ్రామీణ భారతదేశం గణనీయమైన కోలుకుంది. అయినప్పటికీ పట్టణ ప్రాంతాలు ఇప్పటికీ మొత్తం వినియోగంలో ఎక్కువ వాటాను కలిగి ఉన్నాయి.

అయితే, వ్యవసాయ ఇబ్బందులు, ఆదాయ అసమానత ఇతర నిర్మాణాత్మక సవాళ్ల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో వినియోగ వృద్ధి కొద్దిగా నెమ్మదిగా ఉంది. భారతదేశ రిటైల్ రంగం దేశ స్థూల దేశీయోత్పత్తికి దాదాపు 10% దోహదపడుతుంది. వచ్చే దశాబ్దంలో దాదాపు 9- 10% కాంపౌండ్ వార్షిక వృద్ధి రేటు (సిఎజిఆర్) వద్ద వృద్ధి చెందుతుందని అంచనా వేయబడింది, 2032 నాటికి దాదాపు %వి%2 ట్రిలియన్ల విలువను చేరుకుంటుంది. భారతదేశ వినియోగదారుల విశ్వాసం హెచ్చుతగ్గులకు లోనవుతోంది. ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, అధిక ఇంధన ధరలు ఉపాధి ఆందోళనల కారణంగా 2024లో వినియోగదారుల ఆశావాదం తగ్గినట్లు నీల్సన్ ఐక్యూ వినియోగదారుల విశ్వాస సూచిక చూపించింది.సాంకేతికత, ఇ-కామర్స్, తయారీ వంటి రంగాలలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ప్రవాహాలు బలంగా ఉన్నాయి. 2024లో, ఏప్రిల్- డిసెంబర్ కాలంలో భారతదేశ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డిఐ) 27% పెరిగాయి. అయితే, అధిక నిష్క్రమణల కారణంగా నికర ఎఫ్‌డిఐ తగ్గింది. 2024 -25 ఆర్థిక సంవత్సరంలో, భారతదేశ ప్రభుత్వ వ్యయం 48.21 లక్షల కోట్లుగా అంచనా వేయబడింది, ఇది స్థూల దేశీయోత్పత్తి లో 19.4%.ఈ భాగాలలో ఏదైనా తగ్గుదల సమిష్టి డిమాండ్ తగ్గడానికి దారితీస్తుంది.మెరుగుపరచడానికి చర్యలు ఒక దేశం కేంద్రబ్యాంకు నియంత్రణలో ఉన్న ద్రవ్యవిధానం, రుణ వ్యయాలు, పెట్టుబడి, వినియోగదారుల ఖర్చులను ప్రభావితం చేయడం ద్వారా మొత్తం డిమాండ్‌ను నేరుగా ప్రభావితం చేస్తుంది. ఉదాహరణకు అమెరికాలోని ఫెడరల్ రిజర్వ్, యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ (ఇసిబి) ఆర్థిక వ్యవస్థను ఉత్తేజపరిచేందుకు వారి బెంచ్‌మార్క్ వడ్డీ రేట్లను తగ్గించవచ్చు. యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ జపాన్ గతంలో ప్రతికూల వడ్డీ రేట్లతో ప్రయోగాలు చేశాయి. ఆర్థిక వ్యవస్థలో డిమాండ్‌ను ప్రత్యక్షంగా ప్రభావితం చేయడానికి ప్రభుత్వాలు ఆర్థిక విధానాన్ని ఉపయోగించవచ్చు. చైనా బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్, 2021 అమెరికా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బిల్లు వంటి పెద్ద-స్థాయి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు మొత్తం డిమాండ్‌ను పెంచే లక్ష్యంతో ఆర్థిక ఉద్దీపన ప్రకటించాయి. కోవిడ్ మహమ్మారి సమయంలో అమెరికా నిరుద్యోగ బీమా ప్రయోజనాలు, అలాగే స్పెయిన్, ఫిన్లాండ్ వంటి దేశాలలో యూనివర్సల్ బేసిక్ ఇన్‌కమ్ (యుబిఐ) చర్చలు ఇందుకు ఉదాహరణలు. ఇటీవల, చైనా భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, మొత్తం డిమాండ్‌ను పెంచడానికి మౌలిక సదుపాయాలను ఉపయోగించుకోవడానికి ఒక ఉదాహరణ.

# భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినం



నాలుగున్నర దశాబ్దాల క్రితం ఇదే రోజున అంటే ...1980 లోక్‌సభ ఎన్నికల ముందు భారతీయ జనతా పార్టీ పేరుతో ఎప్రిల్ 6న కొత్త రాజకీయ పార్టీని స్థాపించారు. ఈ నేపథ్యాన్ని పరిశీలిస్తే...1951 అక్టోబర్ 21న ఢిల్లీలో శ్యాంప్రసాద్ ముఖర్జీ భారతీయ జనసంఘ్ పార్టీని ఏర్పాటు చేశాడు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ భావనలపై ఏర్పాటు చేసిన ఈ పార్టీకి ఎన్నికల చిహ్నంగా దీపం గుర్తు లభించింది. 1952లో జరిగిన పార్లమెంటు ఎన్నికలలో ఈ పార్టీకి 3 లోక్‌సభ స్థానాలు లభించాయి. అందులో ఒక స్థానం పార్టీ స్థాపకుడైన శ్యాంప్రసాద్ ముఖర్జీ విజయం సాధించింది. 1967 తరువాత ఈ పార్టీ బలపడింది.రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ భావనలపై ఆధారపడిన పార్టీ కావడంతో ఈ పార్టీ హిందూ జాతీయవాద లక్షణాలను కలిగిఉంది. ఈ పార్టీలో ప్రముఖ స్థానాలను కలిగిన నాయకులు కూడా ఆర్.ఎస్.ఎస్ కార్యకర్తలే. 1964లో ఏర్పడిన విశ్వ హిందూ పరిషత్తు ఈ పార్టీకి సన్నిహితంగా ఉంది. జవహర్ లాల్ నెహ్రూ కాలంలో ఆయన సోషలిస్టు భావనలకు విసుగు చెందిన పలు భారతీయ జాతీయ కాంగ్రెస్ నేతలు ఈ పార్టీ పట్ల ఆకర్షితులయ్యారు. రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలలో ఈ పార్టీ ఉనికి నిలుపుకుంది. 1975లో దేశంలో ఇందిరా గాంధీ ప్రభుత్వం అత్యవసర పరిస్థితి విధించడంతో విపక్షాలకు చెందిన పలు నేతలను ఎలాంటి కారణం లేకుండానే జైళ్ళకు తరలించారు. అదే కాలంలో భారతీయ జనసంఘ్ ప్రముఖ నేతలు కూడా జైలుజీవితం గడిపారు. 1977లో అత్యవసర పరిస్థితిని తొలిగించి ఎన్నికలు జరుపడంతో దేశంలో మారిన రాజకీయ సమీకరణాల వలన భారతీయ జనసంఘ్‌తో పాటు భారతీయ లోక్‌దళ్, కాంగ్రెస్ (ఓ), సోషలిస్ట్ పార్టీలు కలిసి ఉమ్మడిగా జనతా పార్టీని ఏర్పాటు చేసు కున్నాయి. 1951లో శ్యాంప్రసాద్ ముఖర్జీ చే స్థాపించబడిన జనసంఘ్ 1977లో జనతా పార్టీలో విలీనం చేయబడింది. ఎన్నికలలో ఈ పార్టీ విజయం సాధించడంతో భారతదేశంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన తొలి కాంగ్రెసేతర ప్రభుత్వంగా జనతా ప్రభుత్వం పేరు సంపాదించింది. మురార్జీ దేశాయ్ నేతృత్వం వహించిన జనతా ప్రభుత్వంలో పూర్వపు జనసంఘ్ నేతలైన అటల్ బిహారీ వాజపేయికి విదేశాంగ మంత్రిత్వ శాఖ లభించగా, లాల్ కృష్ణ అద్వానీకి సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ లభించింది. జనతా ప్రభుత్వం విచ్ఛిన్నం కావడంతో 1980 లోక్‌సభ ఎన్నికల ముందు జనసంఘ నేతలు జనతా పార్టీ నుండి బయటకు వచ్చి భారతీయ జనతా పార్టీ పేరుతో ఎప్రిల్ 6న కొత్త రాజకీయ పార్టీని స్థాపించారు. ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ భారత దేశంలో ప్రముఖ జాతీయ రాజకీయ పార్టీలలో ఒకటి. రాజకీయ కురు పితామహుడు అటల్ బిహారీ వాజపేయి భారతీయ జనతా పార్టీకి తొలి అధ్యక్షుడిగా పనిచేశారు. 1980లో ప్రారంభించిన ఈ పార్టీ దేశములోని హిందూ అధిక సంఖ్యాక వర్గం యొక్క మత సాంఘిక, సాంస్కృతిక విలువల పరిరక్షణను ధ్యేయంగా చెప్పుకుంటుంది. సాంప్రదాయ సాంఘిక నియమాలు, దృఢమైన జాతీయ రక్షణ దీని భావ జాలాలు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రధానపాత్ర పోషిస్తున్న సంఘ్ పరివార్ కుటుంబానికి చెందిన వివిధ రకాల హిందూ జాతీయవాద సంస్థలు భారతీయ జనతా పార్టీకి కార్యకర్తల స్థాయిలో గట్టి మద్దతు ఇస్తున్నాయి. 1989 తరువాత ఈ పార్టీ బలపడింది. అటల్ బిహారీ వాజపేయి 3 సార్లు ప్రధానమంత్రి పదవిని కూడా చేపట్టినారు. భాజపా, అనేక ఇతర పార్టీల మద్దతుతో 1999 నుండి 2004 వరకు భారతదేశ ప్రభుత్వము భారత కేంద్ర ప్రభుత్వాన్ని పాలించింది. దాని సీనియర్ నాయకులైన అటల్ బిహారీ వాజపేయి ప్రధాని గాను, లాల్ కృష్ణ అద్వానీ ఉప ప్రధాన మంత్రి గానూ పనిచేశారు. జాతీయ ప్రజాస్వామ్య కూటమిలో ప్రధాన పార్టీ అయిన భాజపా, భారత పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్షముగా 2014 మే వరకు కొనసాగింది. సార్వత్రిక ఎన్నికలలో లోక్ సభ లోని 543 స్థానాలకు మునుపెన్నడూ లేనన్ని 281 స్థానాలు గెలుచుకున్న భాజపా (మిత్ర పక్షాలతో కలిసి జాతీయ ప్రజాస్వామ్య కూటమికి 337 స్థానాలు) నరేంద్ర మోడీ నాయకత్వంలో అధికారం చేబట్టింది.

2019 సార్వత్రిక ఎన్నికల్లో లోక్ సభ ఎన్నికల్లో 303 స్థానాల్లో విజయం సాధించింది. నరేంద్ర మోడీ నాయకత్వంలో మళ్లీ అధికారం చేపట్టింది. 2024 జూన్ 4, 5 తేదీలలో ప్రకటించ బడిన ఎన్నికల ఫలితాలలో 543 స్థానాలలో అధికారంలో ఉన్న ఎన్‌డీఏ కూటమి 293 స్థానాలతో మెజారిటీ సాధించగా, ఇందులో బీజేపీ పార్టీ స్వంతంగా గెలుచుకున్న 240 సీట్లు ఉన్నాయి. అలా ప్రస్తుతం మూడవసారి నరేంద్ర మోడీ ప్రధానిగా కేంద్ర ప్రభుత్వంగా కొనసాగుతున్నది.

# ప్రపంచ అభివృద్ధి, విశ్వ శాంతి స్థాపనలో క్రీడలు

క్రీడలు శారీరక పటుత్వం కూర్చే క్రియలు. ఆటలు మానసిక ఉల్లాస లోగిళ్లు. క్రీడలు గెలుపోటములను పరిచయం చేసే క్రియలు. క్రీడా స్ఫూర్తిని నిలపగలిగే క్రీడలు ప్రతి ఒక్కరి జీవితంలో శిశు దశ నుంచే ప్రారంభం అవుతాయి. నేడు క్రీడారంగం ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ సమన్వయ సహకార అవగాహనకు నెలవులుగా విశేష కృషి చేస్తున్నాయి. క్రీడల్లో కుల మత వర్ణ వర్గ జాతి విభేదాలకు తావు ఉండదు. క్రీడామైదానాలు సమైక్యతకు ఊతం ఇస్తున్నాయి. క్రీడలతో సరిహద్దులు చెరపబడుతున్నాయి. క్రీడలు మానవజాతికి వినోద కేంద్రాలుగా సేవలు చేస్తున్నాయి. దేశాల మధ్య వారసులుగా క్రీడలు ఉపకరిస్తున్నాయి. సహనం, పట్టుదల, నైపుణ్యం, దేహదారుఢ్యం, గౌరవం, కీర్తి ప్రతిష్టలు, శారీరక సమన్వయం, అభివృద్ధి, శాంతి, ఆశావహ దృక్పథం, క్రీడా స్ఫూర్తి నింపడం, శారీరక మానసిక ఆరోగ్యం లాంటి అనేక అంశాల్లో దోహదపడుతున్న క్రీడలు అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలను కల్పిస్తూనే ఉన్నాయి. అభివృద్ధి, శాంతి స్థాపనకు క్రీడల అంతర్జాతీయ దినం-2025: క్రీడల్లో అన్ని వర్గాల ప్రజలకు, ముఖ్యంగా అణగారిన వర్గాలకు కూడా సమాన అవకాశాలు కల్పించడంతో పాటు దేశాభివృద్ధికి, విశ్వ శాంతికి ఊతం ఇవ్వడానికి ఐరాస చొరవతో 2014 నుంచి ప్రతి ఏట 06 ఏప్రిల్ "అభివృద్ధి, శాంతి స్థాపనకు క్రీడల అంతర్జాతీయ దినం" పాటించడం ఆనవాయితీగా మారింది. ఆరోగ్యకర పౌర సమాజ స్థాపన సుసాధ్యం కావడంతో దేశాభివృద్ధికి మానవ శక్తియుక్తులు సదా ఉపయోగపడుతూనే ఉన్నాయి. అభివృద్ధి, శాంతి స్థాపన కోరుతూ క్రీడలను ప్రోత్సహించడం, క్రీడాకారులను గుర్తించడం, లింగ సమానత్వం సాధించడం, అందరికీ సమాన అవకాశాలు కల్పించడం, క్రీడల విలక్షణ అనువర్తనాలను అవగాహన పరచడానికి పాటిస్తున్న అభివృద్ధి, శాంతి స్థాపనకు క్రీడల అంతర్జాతీయ దినం-2025 ఇతివృత్తంగా "క్రీడా మైదానాలను సమతలం చేయడం : సామాజిక సమ్మిళిత క్రీడలు" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తూ ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనకు దోహదపడుతున్నాయి. అత్యంత చవకైన క్రీడల్లో నైపుణ్యం కలిగిన క్రీడాకారులను ఆకర్షణీయ ఆదాయ జీవితాలు, పేరు ప్రఖ్యాతులు, సమాజ గౌరవాలు, ఉద్యోగ ఉపాధులు ఆహ్వానిస్తున్నాయి. క్రీడా స్ఫూర్తి నిండిన మనసులు శాంతి మార్గాలను అనుసరిస్తారు. క్రీడలు విలసిల్లిన దేశాల్లో పేదరికం తగ్గుతూ శాంతియుత సహకార భావనలు చిగురిస్తాయి. క్రీడలతో మానవ హక్కుల పరిరక్షణ, ఆర్థిక ప్రగతి, సామాజిక ఉన్నతి, సమాజ ఐక్యత, వాతావరణ సానుకూల మార్పులు, సమగ్రాభివృద్ధి, మహిళా సాధికారత, సమ్మిళిత అభివృద్ధి తప్పనిసరిగా సుసాధ్యం అవుతాయని గమనించి ముందుకు సాగుదాం, క్రీడాకారులుగా లేదా క్రీడాభిమానులుగా అభివృద్ధి, శాంతి స్థాపనకు సహకరిద్దాం.

# ఆర్ట్స్ కళాశాలలో జడ్జీవన్ రామ్ జయంతి!



హనుమకొండ, ఏప్రిల్ 05(వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ముందుగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ భారత స్వాతంత్ర పోరాట యోధుడని అనగారిన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషిచేసిన గొప్ప సామాజిక వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్, అధ్యాపకులు డాక్టర్ .గిరి ప్రసాద్, హరికుమార్, బోధ నేతర సిబ్బంది రవీందర్, రాజేందర్, రాధాకృష్ణ, సేవియా, శ్రీనివాస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ కోదండ రామస్వామి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న మంత్రి తుమ్మల ఎమ్మెల్యే రాగమయి




సత్తుపల్లి ఏప్రిల్ 5 (వుదయం ప్రతినిధి) సత్తుపల్లి మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ కోదండ రామ స్వామి వారి దేవాలయం నిర్మించి 60 వసంతల వార్షిక బ్రహ్మోత్సవం మహా కుంభాభిషేకం కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ త్రిదండి అష్టాక్షరి సంపత్ కుమార్ రామానుజ జీయర్ స్వామి వారి సమక్షంలోపత్యేక పూజలు జరిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు వెల్ది జగన్ మోహన్ రావుఆలయ కమిటీ నిర్వాహకులు నరుకుళ్ళ శేషగిరిరావు లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రావి నాగేశ్వరరావు ధనుంజయ్ ఎన్ నరసింహారావు మామిళ్ళపల్లి వెంకటేశ్వరరావు ఎన్ హరి ఎం నరేంద్ర జేష్ట అప్పారావు నరుకుళ్ళ అప్పారావు పాల్గొన్నారు.

# ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో... ఘనంగా "జగ్జీవన్ రామ్" జయంతి వేడుకలు



తుంగతుర్తి/ శాలిగౌరారం, ఏప్రిల్ 5, (వుదయం ప్రతినిధి): శాలిగౌరారం మండల ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉమ్మడి నల్లగొండ జిల్లా కో-ఆర్డినేటర్ బొడ సునీల్ మాదిగ మాట్లాడుతూ...స్వాతంత్యానంతరం జాతీయ నిర్మాణంలో డాక్టర్ బాబు జగజీవన్ రామ్ చెరగని ముద్రవేశారని, రాజ్యాంగంలో సామాజిక న్యాయం అనే అంశాన్ని ముఖ్యమైన ఆదర్శాల్లో ఒకటిగా చేర్చేందుకు గట్టిగా కృషి చేశారన్నారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కారుపాటి అంబేద్కర్, బట్ట శ్రీను, బట్ట చిన్న సైదులు, బాకీ వెంకటయ్య, మాచర్ల ప్రతాప్, తాటిపాముల జానయ్య,బట్ట తిరుమలేష్, బట్ట సైదులు, మాగి వెంకటేష్, దుప్పెల్లి వరుణ్, బట్ట కిరణ్ బట్ట కరుణాకర్, పెండెలా వినయ్,తోటకూరి దుర్గయ్య ,సుధాకర్, బట్ట పిరయ్య, రాములు ,రాజేష్, బట్ట శంకరయ్య, బట్ట వెంకన్న ,ప్రశాంత్, పెండెల బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 05(వుదయం ప్రతినిధి)
భారతదేశ మాజీ ఉప ప్రధాని, బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి పురస్కరించుకొని శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని సివిఆర్ భవన్ (కాంగ్రెస్ పార్టీ కార్యాలయం)లో పట్టణ అధ్యక్షులు ఎండి సలీం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలాలు వేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పేట మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం బాబు జగ్జీవన్ రామ్ ఎంతో కృషి చేశారన్నారు. వారి ఆశలను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి సలీం, మాజీ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కోట్ల రవీందర్ రెడ్డి, యూసుఫ్ తాజ్, బాలు పవర్, ఎరుకలి వెంకటయ్య, అఖిల్ రెడ్డి, పళ్ళ అనిల్, సంగారెడ్డి, వాదిరాజ్,కార్తీక్ ఆనంద్,రవి గౌడ్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐజేయూతోనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం

**– టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు**




హనుమకొండ, ఏప్రిల్ 05(వుదయం జిల్లా ప్రతినిధి) : ఐజేయూ అనుబంధ టియూడబ్ల్యూజే తోనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం సాధ్యమని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు అన్నారు. శనివారం హనుమకొండ బాలసముద్రంలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో టీయూడబ్ల్యూజే హనుమకొండ జిల్లా యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ముందుండి పోరాటం సాగిస్తున్న సంఘం టియుడబ్ల్యూజే (ఐజేయూ) మాత్రమే నని అన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టులకు అక్రిడిటేషన్ లు, హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాలు సాధించి పెట్టిన ఘనత ఈ సంఘానికే ఉందన్నారు. రానున్న రోజుల్లో వరంగల్ నగరంతో సహా మండల కేంద్రాలలో జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు,ఇండ్లు సాధించేందుకు పోరాడుతామన్నారు. రాష్ట్రంలో వివిధ కారణాలతో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకునేందుకు కృషి చేయడం జరుగుతుందని చెప్పారు. భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ సమస్యల సాధనకై జర్నలిస్టులకు అండగా టీయూడబ్ల్యూజే నిలుస్తుందని, అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డుల జారీ, ఇతర సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి అమలుపరిచేలా కృషి చేస్తామని చెప్పారు. ఆరు దశాబ్దాల చరిత్ర ఉన్న యూనియన్ పై జర్నలిస్టులకు ఎంతో విశ్వాసం ఉందని, ప్రతి జర్నలిస్టు ఐజేయూ లో సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ పొడిశెట్టి విష్ణు వర్ధన్, ఎం.పి. నయీం,సీనియర్ జర్నలిస్టులు షఫీ ఉర్ రహమాన్,బి. శ్రీహరి రాజు,నామని శ్రీ కిషన్, దామోదర్, వంగ రమేష్, గజ్జి రమేష్, సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో

**దళిత హక్కుల యోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వజయంతి వేడుకలు.**

**ఏకుశంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి.**



పరకాల ఏప్రిల్ 5 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణ కేంద్రంలో అంబేద్కర్ కూడలిలో ఎమ్మార్పీఎస్ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధానిడాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఏకు శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ అంటరాని వారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత సింహం. బీహార్లో ఒక సామాన్య రైతు కుటుంబంలో జగ్జీవన్ రామ్ జన్మించారు. ఆయన తండ్రి శోభిరామ్ తల్లి వసంతీదేవి. ఆయన జన్మదినాన్ని భారతదేశమంతట సమతా దివసుగా జరుపుకుంటారు. పాఠశాల విద్య కొనసాగిస్తున్నప్పుడు ఆయన మొదటి సారిగా వివక్షను ఎదుర్కొన్నారు. అలాగే విశ్వవిద్యాలయంలో కూడా బాబు జగ్జీవన్ రామ్ వివక్షను ఎదుర్కొన్నారు. ఇది సమాజంలో ఒక వర్గం పై జరుపుతున్న సామాజిక బహిష్కరణ కు వ్యతిరేకంగా నిరసన తెలుపడానికి ఆయనకి ప్రేరేపన వచ్చింది. అన్యాయానికి వ్యతిరేకంగా నిరసన తెలపడానికి షెడ్యూల్ కులాలను ఆయన సంఘటితం చేశారు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో జగ్జీవన్ రామ్ ఉత్సాహంగా పాల్గొనేవారు. సామాజిక చైతన్యం సమానత్వంపై అందరినీ చైతన్య పరిచేందుకు 1934లో ఆల్ ఇండియా డిప్రెసెడ్ క్లాసెస్ లీగ్అఖిల భారతీయ రవిదాస్ మహాసభకు పునాది వేశారు. అలాగే 1935లో అక్టోబర్19న దళితులకు ఓటు హక్కు కోసం హమండ్ కమిషన్ ముందు వాదన వినిపించారు .
రాజ్యాంగ సభలో సభ్యుడుగా ఆయన పాత్ర ఎనలేనిదని దళితుల సామాజిక న్యాయ రాజకీయ హక్కుల కోసం ఆయన వాదించారు 1946లో జవహర్లాల్ నెహ్రూ ఏర్పాటుచేసిన తాత్కాలిక ప్రభుత్వ క్యాబినెట్ లో అతి చిన్న వయసులో మంత్రి అయ్యారు స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశానికి తొలి కార్మిక శాఖ మంత్రిగా ఎన్నో సంస్కరణ తీసుకొచ్చి తర్వాత కమ్యూనికేషన్. రైల్వే. రవాణా. ఆహార .వ్యవసాయ .రక్షణ వంటి కీలక శాఖలో బాధ్యతలు నిర్వహించారు. దేశంలో హరిత విప్లవం విజయవంతం చేయడానికి జగ్జీవన్ రామ్ కీలక పాత్ర పోషించారు అలాగే జనతా పార్టీ ప్రభుత్వంలోనూ 1977 నుంచి 1979 వరకు ఉప ప్రధానిగా పనిచేసి .కాంగ్రెస్ (ఇందిరా) పార్టీ సభ్యుడుగా కూడా పనిచేశారు 1936 నుంచి 1986 వరకు 5 దశాబ్దాలు పైగా చట్ట సభసభ్యుడుగా కొనసాగారు. దేశంలో ఎక్కువ కాలం పని చేసిన కేబినెట్ మంత్రిగా ఆయన రికార్డు సృష్టించారు. దళిత హక్కుల కోసం కాదు మానవతా కార్యక్రమాల్లోనూ ఆయన దుర్గా పాల్గొనేవారు కూడా అజాత శత్రువుగా భారత రాజకీయ సామాజిక రంగాల్లో వెలుగొందిన మహోన్నతమైన నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు ఈరోజు బాబు జగ్జీవన్ గారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్ ఎఫ్ నాయకులు బొచ్చు సంపత్ మాదిగ దయనంపెల్లిఅజయ్ మాదిగ మాదిగ ఒంటేరు మహేందర్ మాదిగ ఏకు ప్రణయ్ మాదిగ ఒంటేరు చరణ్ మాదిగపాల్గొన్నారు.

# సమ సమాజ దార్శనికుడు బాబు జగ్జీవన్ రామ్

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్





నారాయణపేట టౌన్ ఏప్రిల్ 05(వుదయం ప్రతినిధి) సమ సమాజ దార్శనికుడు బాబు జగ్జీవన్ రామ్ అని, ఆయన జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్ లో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో పాటు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ముఖ్య అతిథిలుగా హాజరై జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరమోధుడిగా, ఉప ప్రధానిగా, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సమ సమాజ దార్శనికుడిగా జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు మహోన్నతమైనవని కొనియాడారు.
చిన్ననాటి నుంచే వివక్షను ఎదుర్కొన్న ఆయన కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారని ఆమె చెప్పారు. దేశ స్వయంపాలనలో కేబినెట్ మంత్రిగా కార్మిక శాఖలో అనేక సంస్కరణలను తీసుకొచ్చారని కితాబునిచ్చారు. దేశ రక్షణ, వ్యవసాయం, టెలి కమ్యూనికేషన్స్ శాఖలకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని చెప్పారు. ఉప ప్రధానిగా దేశానికి ఎంతో సేవ చేశారని అన్నారు. జాతి కోసం వారు చేసిన సేవలకు దర్పణంగా నిలుస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాస పథకాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ అంటరానితనం, కులం పేరుతో కొనసాగుతున్న సామాజిక వివక్ష సంపూర్ణంగా సమసిపోయే దిశగా మనందరం పని చేసినప్పుడే బాబు జగ్జీవన్ రామ్ కు ఘనమైన నివాళి అర్పించిన వారమవుతామని ఆయన చెప్పారు. దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ జీవిత చరిత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఉమాపతి, డి.ఎస్.పి నల్లపు లింగయ్య, డిఆర్డిఏ మొగులప్ప, డీ పిఆర్ ఓ ఎం.ఏ రషీద్, ఎస్సీ కార్పొరేషన్ ఈ డి అబ్దుల్ ఖలీల్, ఏ ఓ జాన్ సుధాకర్, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ సైదులు, దళిత సంఘాల నాయకులు మహేష్, శరణప్ప, రమేష్, వెంకటేష్, సత్యనారాయణ, సూర్యకాంత్, గడ్డం కృష్ణయ్య, వసతి గృహాల వార్డెన్లు, కలెక్టరేట్ ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

# పేద ప్రజలకు సన్నబియ్యం పంపిణీ

ఆలేరు, ఏప్రిల్05(వుదయం ప్రతినిధి): ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా పేద ప్రజలకు అందిస్తున్న సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని తుర్కపల్లి టౌన్ లో యాదాద్రి జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పసుల సత్యనారాయణ యాదవ్, టౌన్ అధ్యక్షులు బోరెడ్డి మహిపాల్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పేద ప్రజల కోసం సన్న బియ్యం ఇచ్చి పేద ప్రజల కడుపు నింపాలని కృషి చేశారని కొనియాడారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు



హనుమకొండ, ఏప్రిల్ 05(వుదయం జిల్లా ప్రతినిధి) : ఎన్ హెచ్ ఆర్ సి డబ్ల్యు ఈ ఓ వ్యవస్థాపకుడు మరియు చైర్మన్ మొహమ్మద్ మోహినుద్దీన్ ఆదేశాల మేరకు శనివారం రోజున బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా , గోవర్ధన్ గారి అధ్వర్యంలో ఎన్ హెచ్ ఆర్ సి డబ్ల్యు ఈ ఓ సభ్యులందరు సిద్దార్ధ్ నగర్, బాపు క్యాంప్ దగ్గర ఆయనా ఫోటో కి దండ వేసి గౌరవ నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు సంపేట సుధాకర్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు గన్నారం భాస్కర్,రాష్ట్ర కార్యదర్శి కువ్వరి సంపత్,సంస్థ కార్యదర్శి మేఘరాజు,జాయింట్ సెక్రటరీ తిరుపతి,ములుగు ప్రధాన కార్యదర్శి రవివర్మ,,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బొర్రా కళ్యాణి, ఈసీ సభ్యుడు వేణుగోపాల్,ములుగు అధ్యక్షుడు టి. శ్రీధర్ ఎన్ హెచ్ ఆర్ సి డబ్ల్యు ఈ ఓ సభ్యులందరు పాల్గొని విజయవంతం అయినట్టు హన్మకొండ జిల్లా అధ్యక్షుడు వి.గోవర్ధన్ తెలిపారు.

# 31 వ డివిజన్లో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని

**– అభివృద్ధి పనులను ప్రారంభించే కార్యక్రమంలో కార్పొరేటర్ మామిళ్ల రాజు**



హనుమకొండ, ఏప్రిల్ 05(వుదయం జిల్లా ప్రతినిధి) : 31 డివిజన్ న్యూ శాయంపేట గ్రామంలో వేగవంతమైన అభివృద్ధి పనులను స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు అయినటువంటి నాయిని రాజేందర్ రెడ్డి శనివారం రోజున పలు కాలనీలలో రోడ్డు విస్తరణకు శంకుస్థాపన చేశారు. సుమారుగా కోటీ రూపాయల విలువగల రోడ్డు అభివృద్ధి పనులు ఈరోజు శంకుస్థాపన చేయడం జరిగింది. గత 15 సంవత్సరాలలో జరగని అభివృద్ధి పనులు 15 నెలలోనే చేపట్టడం జరిగిందని కార్పొరేటర్ మామిండ్ల రాజు అన్నారు. ముందు ముందు ఇంకా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయి ని రాజేందర్ రెడ్డి గారు అ న్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్ మోహన్ రావు, డివిజన్ అధ్యక్షులు సురేందర్, కాలనీ వాసులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. కాలనీ అభివృద్ధి సహకరించిన ఎమ్మెల్యే కు, కార్పొరేటర్ మామిండ్ల రాజు కు కాలనీ వాసులు సన్మానం చేశారు.

# ఘనంగా పాటి వరుణ్ రెడ్డి జన్మదిన వేడుకలు

## బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ





నల్గొండ ఏప్రిల్ 05(వుదయం ప్రతినిధి): నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గం, చిట్యాల పుర తాజా మాజీ కో ఆప్షన్ సభ్యుడు పాటి మాధవరెడ్డి–అరుణ దంపతుల కుమారుడు పాటి వరుణ్ రెడ్డి జన్మదిన వేడుకను పురస్కరించుకుని శనివారం చిట్యాల కు చెందిన రహదారి ప్రమాదంలో తీవ్ర గాయలపాలై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న రామదాసు అనే పేద కార్మికుడికి 25 కిలోల బియ్యం, రూ. వెయ్యి మాధవరెడ్డి దంపతులు అందజేశారు. అనంతరం నార్కెట్ పల్లిలోని ఆదరణ వృద్ధాశ్రమంలో వృద్ధ మహిళలకు 25 కిలోల బియ్యం, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జనగాం రవీందర్ గౌడ్, కార్యదర్శి రేగులగడ్డ నరసింహ గౌడ్, కోశాధికారి కొల్లోజు శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులు వరకాంతం భాస్కర్ రెడ్డి, వనమా వెంకటేశ్వర్లు, ఏనుగు క్రాంతిరెడ్డి, గంగాపురం భాస్కర్ గౌడ్, పొన్నం లక్ష్మయ్య గౌడ్, బాలగోని రాజు గౌడ్, పంతంగి కరుణాకర్ గౌడ్, నల్ల మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్ పోటీల విజేత హైదరాబాద్ జట్టు




బెల్లంపల్లి, ఎప్రిల్05 (వుదయం ప్రతినిధి) కొమురం భీమ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం గోలేటి లోని శ్రీ భీమన్న మైదానంలో సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించిన 36 వ శ్రీ వేణుగోపాల్ మెమోరియల్ ఇన్విటేషనల్ వాలి బాల్ టోర్నమెంట్ లో విజేత గా హైదరాబాద్ జట్టు నిలిచింది. మూడు రోజులపాటు జరిగిన పోటీలు శనివారం ముగిసాయి.
ఫైనల్ లో బెల్లంపల్లి జట్టు పై గెలుపొంది హైదరాబాద్ జట్టు విజేతగా నిలిచింది. బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం విజయ బాస్కర్ రెడ్డి విజేత జట్టు కు కప్పు తో పాటు 30 వేల నగదు, రన్నర్ బెల్లంపల్లి జట్టు కు కప్పు తో పాటు 20 వేల నగదు ను అందజేశారు. ఈ సందర్భంగా జి ఎం ఎం విజయ బాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. క్రీడలపై అభిమానం ఉంటె ఎక్కడికైనా వెళ్లి చూడటం, ఆడటం జరుగుతుందన్నారు. క్రీడలతో శారీరకంగా ఆరోగ్యం తో పాటు మానసికంగా ప్రశాంత త చేకూరుతుందన్నారు ఈ కార్యక్రమంలో బ్రాంచి కార్యదర్శి ఎస్ తిరుపతి, డిజిఎం ఐఈడి ఉజ్వల్ కుమార్ బెహరా ,పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి , సీనియర్ పర్సనల్ అధికారి శ్రీనివాస్ , సీనియర్ పర్సనల్ అధికారి డి ప్రశాంత్, ఆర్జి టూ ఏరియా స్పోర్ట్స్ సూపర్వైసర్ నరేందర్ రెడ్డి, బెల్లంపల్లి రీజియన్ స్పోర్ట్స్ సూపర్వైసర్ అశోక్ , స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం సద్వినియోగం చేసుకోవాలి

మక్తల్, ఏప్రిల్05(వుదయం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని లబ్దిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం ఉట్కూర్ మండలం పులిమామిడి గ్రామంలోని చౌకధర దుకాణంలో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించి బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సిఎం రేవంత్ రెడ్డి సన్న బియ్యం పతకాన్ని ప్రారంభించారని చెప్పారు.

# జగ్జీవన్ రామ్ కు కాంగ్రెస్ శ్రేణుల ఘన నివాళి

సంగారెడ్డి, ఏప్రిల్05(వుదయం ప్రతినిధి): భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని శనివారం మధ్యాహ్నం జహీరాబాద్ పురపాలక సంఘం పరిధి పస్తాపూర్ శివారులో గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి పలువురు కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నీటి సరఫరాలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు.

- మిషన్ భగీరథ వాటర్ మెన్ లకు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి హెచ్చరిక.
- వాటర్ మెన్ ల కారణంగా ఇబ్బందులు ఉంటే తన క్యాంపు కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని సూచించిన ఎమ్మెల్యే.



జడ్చర్ల, ఏప్రిల్ 05, వుదయం ప్రతినిధిమిషన్ భగీరథ పథకం ద్వారా ప్రజలకు త్రాగునీటిని సరఫరా చేసే విషయంలో నిర్లక్ష్యం వహించే వాటర్ మెన్ లపై కఠిన చర్యలు తీసుకుంటామని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి హెచ్చరించారు. గతంలో కూడా హెచ్చరికలు చేసినా తమ వైఖరిని మార్చుకోని వాటర్ మెన్ లను విధుల నుండి తొలగించి వారి స్థానంలో కొత్తవారిని నియమించడానికి కూడా వెనకాడబోమని స్పష్టం చేశారు.

ప్రస్తుతం వేసవి కాలంలో ఎండలు ముదురుతున్న నేపథ్యంలో త్రాగునీటి ఎద్దడి ఏర్పడకుండా చూసుకోవల్సిన బాధ్యత మిషన్ భగీరథ అధికారులు, సిబ్బంది పైనే ఉందని చెప్పారు. ఈ విషయంగా శనివారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో మిషన్ భగీరథ వాటర్ మెన్ ల పనితీరుపై తమకు ఇప్పటికే అనేక ఫిర్యాదులు అందాయని తెలిపారు. కొంతమంది వాటర్ మెన్ లు సకాలంలో నీటిని విడుదల చేయకపోవడం, నిర్ణీత వేళలలో తగినంత సమయం నీటి సరఫరా చేయకపోవడం వల్ల పలు గ్రామాలలో ప్రజలు త్రాగునీటి కి ఇబ్బందులు పడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. పరిశ్రమలు ఉన్న ప్రాంతాలలో ప్రజలకు తక్కువ నీటిని సరఫరా చేసి తమకు కావాల్సిన పరిశ్రమలకు ఎక్కువ నీటిని పంపిణీ చేస్తున్నట్లు కూడా ఫిర్యాదులు అందాయన్నారు. ప్రత్యేకించి బాలానగర్, జడ్చర్ల మండలాల్లో వాటర్ మెన్ లపై ఇలాంటి ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఈ ఫిర్యాదుల నేపథ్యంలో విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న వాటర్ మెన్ లను ఉద్యోగాల నుంచి తొలగించే అవకాశం ఉన్నా మానవతా దృక్పథంతో తాము ఆ పని చేయలేదన్నారు. అయితే ప్రస్తుతం వేసవిలో ఎండలు ముదురుతున్న నేపథ్యంలో వాటర్ మెన్ ల కారణంగా ప్రజలు నీళ్ల కోసం ఇబ్బంది పడాల్సిన పరిస్థితి వస్తే మాత్రం తాను సహించేది లేదని అనిరుధ్ రెడ్డి హెచ్చరించారు. ఇకనైనా వాటర్ మెన్ లు తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ నిర్ణీత వేళలలో నీటిని సరఫరా చేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. కాగా మిషన్ భగీరథ వాటర్ మెన్ ల కారణంగా ఎక్కడైనా నీటి సరఫరాలో అంతరాయాలు ఏర్పడి నీళ్ల కోసం ఇబ్బంది పడాల్సిన పరిస్థితులు ఉంటే ప్రజలు జడ్చర్ల లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని అనిరుధ్ రెడ్డి ప్రజలకు సూచించారు. మిషన్ భగీరథ అధికారులు కూడా నీటి సరఫరాను, వాటర్ మెన్ ల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని ఎమ్మెల్యే కోరారు.

# శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణము కావలసిన పసుపును తయారు చేస్తున్న ముత్తయిదువులు.

## ఆలయ చైర్మన్ గొల్లపూడి సుబ్బారావు.



ఖానాపురం ఏప్రిల్ 5 వుదయం ప్రతినిధి.మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఆదివారం జరిగే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవమునకు కావలసిన పసుపును ముత్తయిదువులచే ఆలయంలో పసుపును తయారు చేస్తున్నట్లు ఆలయ చైర్మన్ గొల్లపూడి సుబ్బారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ నేడు ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఉదయం నుంచి జరిగే సీతారాముల కళ్యాణ మహోత్సవంనకు ప్రజలందరూ భక్తులందరూ సకాలంలో సీతారాముల కళ్యాణంకు హాజరై కళ్యాణమును కనులారా తిలకించి కళ్యాణం అనంతరం మహా అన్నదానం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసినట్లు గ్రామస్తులకు భక్తులకు ప్రజలకు ఆలయ చైర్మన్ తెలిపారు. ఆలయ అర్చక స్వామి పర్వతపు శివప్రసాద్ శాస్త్రి, కళ్యాణమునకు కావలసిన పసుపును తయారు చేస్తున్న భక్తులు గొల్లపూడి ఉమారాని, వేములపల్లి కళావతి, దేవినేని జ్యోతి, వేములపల్లి రాణి, లక్ష్మి, అంకటి దుర్గమ్మ రావి కరణశ్రీ, యర్లగడ్డ శివ, పాటి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బండమీదిమామిడితండలో సన్న బియ్యం పంపిణీ.



ఖానాపురం ఏప్రిల్05(వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయాలని లక్ష్యంతో ప్రారంభించిన పథకాన్ని మండలంలోని బండమీదిమామిడి తండా గ్రామపంచాయతీ పరిధిలోని రేషన్ షాపు వద్ద సన్న బియ్యం పథకాన్ని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు ప్రారంభించి లబ్ధిదారులకు అందజేసినట్లు కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బోడ వెంకన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే ముస్తఫా, రేషన్ డీలర్ల మండల అధ్యక్షుడు గంద్రాతి రవి, డీలర్ సాయబుసేన్, గ్రామ మాజీ ఉప సర్పంచ్ బోడ స్వామి, గ్రామ ఉపాధ్యక్షుడు బోడ రవి, నాయకులు బోడ దీపుల, బోడ స్వామి, బోడ రమేష్, భానోతు రమేష్, జరుపల శివాజీ, ఆంగోతు రమేష్, సభావాట్ నరసింహతోపాటు రేషన్ లబ్ధిదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఊర్కొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయస్వామిదేవాలయం మినరల్ వాటర్ ప్లాంట్ భూమి పూజ.



ఊర్కొండ ఏప్రిల్05(వుదయం ప్రతినిధి): నిజం చెబుదాం

ఈరోజు ఉర్కొండ మండలం ఉర్కొండపేటఆంజనేయస్వామిదేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న.

బిఐక్యత ఫౌండేషన్ చైర్మన్ & టాస్క్ – C.O.O సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి బ్ని స్వామివారి దర్శనం అనంతరం. బిదేవాలయానికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం రక్షిత త్రాగునీటికోసమై దేవాలయకమిటీ కోరికమేరకు.సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు ఐక్యత ఫౌండేషన్ సహకారంతో... రూ.5,00,000/–(ఐదు లక్షలతో)(బోర్ మోటర్ తో సహా)మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు ఈరోజు భూమి పూజ చేసి పనులు ప్రారంభించడం జరిగింది.

ఎ ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ... తన ఇష్టదైవం శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి స్వామి దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని,అలాగే దేవాలయ కమిటీ విజ్ఞప్తిమేరకు భక్తుల సౌకర్యార్థం ఐక్యత ఫౌండేషన్ సహకారంతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు ఈరోజు భూమి పూజ చేయడం జరిగిందని.ఎంతో ప్రాముఖ్యత కలిగిన పబ్బతి ఆంజనేయస్వామి వారికి తన వంతు సేవ చేసుకొనే భాగ్యం దక్కడం సంతోషంగా ఉందని, దేవాలయానికి సంబంధించి ఎలాంటి సహకారానికైన ముందుటామని తెలియజేశారు.దేవాలయ కమిటీ చైర్మన్ మరియు పాలక వర్గం సభ్యులు మాట్లాడుతూ.అడగగానే గొప్ప మనసుతో స్పందించి మినరల్ వాటర్ ప్లాంట్ మరియు బోర్ మోటర్ ఏర్పాటు చేస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ,ఆంజనేయస్వామి వారి ఆశీస్సులతో ఇంకా ఉన్నత స్థానాలకు చేరుకొని అయరారోగ్యాలతో ముందుకు సాగాలని కోరుకుంటున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో...

దేవాలయ పాలకమండలి చైర్మన్ సత్య నారాయణ రెడ్డి, ఈ.వో సత్య చంద్రారెడ్డి,ఊరుకొండ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి,పిఏసిఎస్ మాజీ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి,అయూబ్ పాషా,రమేష్ నాయక్,అబ్దుల్ సమీ,గోపి,శ్రీనివాసులు,యూత్ ప్రెసిడెంట్ ఆదినారాయణ, వహీదోద్దీన్,మనోహర్ రెడ్డి, ఆరిఫ్,పాలకమండలి సభ్యులు ఆలయ అర్చకులు దత్తాత్రేయ శర్మ ,మహేష్, మాజీ ప్రజా ప్రతినిధులుతదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి మరొకరి పరిస్థితి విషమం....

నెత్తురోడిన జాతీయరహదారి...





చంద్రుగొండ, ఏప్రియల్ 05( వుదయం ప్రతినిధి ) రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా తయారైంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి........ భద్రాద్రికొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండలం, ముత్తాయిగూడెం గ్రామానికి చెందిన దారబోయిన హరిబాబు (26) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఏలూరు పట్టణానికి చెందిన తన సమీప బంధువు శెట్టిపల్లి నరసింహారావుతో కలిసి,శనివారం ద్విచక్రవాహనంపై సుజాతనగర్ నుండి తప్పనపల్లి గ్రామం వద్ద జాతీయరహదారిపై చంద్రుగొండకు వెళ్తుండగా, సత్తుపల్లి ఓపెన్ కాస్టు నుండి కొత్తగూడెం వైపు వెళ్తున్న బొగ్గు టిప్పర్ అతివేగంగా ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న దారబోయిన హరిబాబు అక్కడికక్కడు చనిపోగా, శెట్టిపల్లి నరసింహారావుకు తీవ్రగాయాలైనాయి. గాయాలైన నరసింహారావును కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, చికిత్సను అందిస్తున్నారు. మృతుడు హరిబాబుకు భార్య జ్యోతి, పది నెలల కుమారుడు కలడు. మృతుడి కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు ఏఎస్సై పాపారావు సంఘటన స్థలాన్ని సందర్శించి, దర్యాప్తును చేపట్టారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన ప్రదేశంలో రక్తం వరదలా కారడం, మృతుడి నాలుక తెగిపడి ఉండటం భయానక వాతావరణం నెలకొంది..

# 1, 3, 5 సెమిస్టర్ల డిగ్రీ పరీక్ష ఫీజు చెల్లింపుకు అవకాశం

. కేయూ డిగ్రీ పరీక్షల ఫీజు చెల్లించండి

డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్



బెల్లంపల్లి, మార్చి05 (వుదయం ప్రతినిధి) బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఈనెల 11వ తేదీలోగా పరీక్ష ఫీజు చెల్లించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, ఎగ్జామినేషన్ బ్రాంచ్ కోఆర్డినేటర్ మహమ్మద్ రఫీక్ తెలిపారు. కళాశాలలో బిఏ, బీకాం, బీఎస్సీ చదువుతున్న మొదటి, మూడవ, ఐదవ, సెమిస్టర్ విద్యార్థులు ఈ మేరకు నిర్ణయించిన ఫీజులు మీసేవ ద్వారా గాని, ఇంటర్నెట్ సెంటర్ ద్వారా గాని ఆన్లైన్ లో 'ఆక్టోపాడ్' ద్వారా చెల్లించవలసి ఉంటుందని పేర్కొన్నారు, ఏప్రిల్ లో జరగనున్న రెగ్యులర్ మరియు బ్యాక్లాగ్ పరీక్షల నిమిత్తం కాకతీయ విశ్వవిద్యాలయం విద్యార్థులకు విద్యా సంవత్సరం వృధా కాకుండా ఈ అవకాశాన్ని కల్పించిందని వివరించారు. ఇతర వివరాలకు కళాశాల ఎగ్జామినేషన్ బ్రాంచ్ లో కోఆర్డినేటర్ రఫీక్ గారిని ఈ ఫోన్ నెంబర్ 7013530814, 9959269975లో సంప్రదించాలని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ సూచించారు.

# రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చరిత్రలో లిఖించదక్క ఘట్టం..

## కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల ఏప్రిల్ 05 (వుదయం ప్రతినిధి) రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ పథకం చరిత్రలో నిలిచిపోయే ఘట్టమని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణిని కోరుట్ల పట్టణ 14వ 15వ వార్డులలో గల రేషన్ షాపులలో శనివారం ప్రారంభించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం ఆయన మాట్లాడుతూ ఉగాది పర్వదిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లు లాంతనంగా ప్రారంభించడం జరిగిందని పేద మధ్యతరగతి వారు ధనవంతుల లాగానే సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం అందజేస్తుందని తెలిపారు గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క కొత్త రేషన్ కార్డు మంజూరు చేయలేదని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేషన్ కార్డుల్లో 20 లక్షల మంది కొత్త పేర్లను చేర్చడం జరిగిందని రాష్ట్రంలో 3 కోట్ల 10 లక్షల మందికి సన్న బియ్యాన్ని అందజేయనున్నట్లు తెలిపారు 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనున్నామన్నారు ఉచిత బస్సు రైతు బీమా రైతు భరోసా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ 500 రూపాయలకే సబ్సిడీ ద్వారా గ్యాస్ సిలిండర్ అందజేయడం జరుగుతుందన్నారు రానున్న రోజుల్లో ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ కోదండ రామాలయంలో రెండవ రోజు సప్తమ బ్రహ్మోత్సవాలు.

ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎర్రబెల్లి బలరాం.



ఖానాపురం ఏప్రిల్ 5 వుదయం ప్రతినిధి.మండలంలోని రంగాపురం గ్రామంలోని శ్రీ కోదండరామాలయంలో రెండవ రోజు శనివారం ఉదయం నుండి సాయంత్రం సప్తమ బ్రహ్మోత్సవాల పూజలను అర్చక స్వామిలు ఘనంగా నిర్వహించినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎర్రబెల్లి బలరాం తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ సప్తమ బ్రహ్మోత్సవాల అనంతరం ఆదివారం ఉదయం నుండి సీతారాముల కళ్యాణంను అంగరంగ వైభవంగా ఆలయంలో నిర్వహిస్తున్నట్లు తెలుపుతూ, ఇట్టి సీతారాముల కళ్యాణంను ప్రజలు భక్తులు గ్రామస్తులు తిలకించి కళ్యాణము అనంతరం మహా అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పూజా కార్యక్రమంలో ఎర్రబెల్లి బలరాంమమత దంపతులు, దుగ్యాల పాపారావుపద్మ దంపతులు,

తక్కలపెల్లి బాబూరావు శ్రీదేవి దంపతులు .ఎర్రబెల్లి శ్రీనివాసరావుమాధవి దంపతులు,.పొద్దుటూరి వాసుదేవ్ రమ దంపతులు, పిండి కుమార్, మాచర్ల కొమ్మాలు, కందిక యాకయ్య. నారాయణ రావు. కొమ్మాలు సత్యనారాయణరావు, క్రిష్ణారావు, సోమయ్య, వేణుగోపాల్ రావు, పులి నర్సయ్య, వనమాల సురేష్, అనూష ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పరకాల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రాయి జయంతి వేడుకలు.



పరకాల ఏప్రిల్ 5 (వుదయం (బతినిధి): పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పరకాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొయ్యడా శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు సంఘ సంస్కర్త భారత మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం ఆ మహానీయుడికి ఘన నివాళులు అరిపించారు.. అనంతరం వారు మాట్లాడుతూ జగ్జీవన్ రాయ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంద నాగరాజు,కార్యదర్శి పబ్బ శ్రీనివాస్, సమన్వయం కమిటీ సభ్యులు చందుపట్ల రాఘవరెడ్డి, దుబాసి వెంకటస్వామి,బొచ్చు చెందర్, చిన్నల గొనాద్,మడికొండ సంపత్ కుమార్,మడికొండ శ్రీనివాస్,నల్లెళ్ల అనిల్,దుప్పటి సంబశివుడు బండారి కృష్ణ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదా సిశ్రీధర్ సతీష్,నాని, మంద శామ్ బోచ్చు కోమల రాఘవ వీనియ్ రమేష్ రాజేష్ రాహుల్ కుమార్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## నారాయణపేట ఎస్సై వెంకటేశ్వర్లు



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 05(వుదయం ప్రతినిధి) నారాయణపేట పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రజలు బ్యాంకుల నుండి డబ్బులు డ్రా చేసుకొని ఇంటికి వెళ్లే సమయంలో షాపింగ్ చేసే సమయంలో, డబ్బులు ఎక్కువగా ఉండి బ్యాంకుకు తీసుకెళ్లే సమయంలో దొంగలు మన దగ్గరలో ఉండి ప్రజలను ఏమార్చి , ఏమరపాటుగా ఉన్నప్పుడు రెప్పపాటులో దొంగతనలు చేస్తు పరారవుతున్నారని అలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు.పోలీసులు కరపత్రాలు ద్వారా జిల్లా కేంద్రంలో బ్యాంకుల వద్ద, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద, గోల్డ్ మార్కెట్ల వద్ద, షాపింగ్ మాల్ లో వద్ద, ఆర్డిఓ ఆఫీస్, బస్టాండ్ వద్ద, ప్రధాన చౌరస్తాల్లో కరపత్రాలను పంచుతూ ప్రజలకు విస్తృతంగా అవగాహన పోలీసులు కల్పించినట్లు ఆయన తెలిపారు. నగలు బంగారం డబ్బు సెల్ ఫోన్ల పట్ల జాగ్రత్త వహించాలని,బ్యాంకు నుండి కానీ లేదా మరే ఇతర సంస్థ నుండి గాని బంగారం లేదా డబ్బులు డ్రా చేసి తీసుకుంటున్నట్లయితే మీరు జాగ్రత్తగా ఉండాలని పలు సూచనలు చేశారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జగ్జీవన్ జయంతి

హుజూర్‌నగర్, ఏప్రిల్05(వుదయం ప్రతినిధి): విద్యతోనే సమాజంలో మార్పు వస్తుందని బడుగు బలహీన వర్గాల్లో విద్యాభివృద్ధికి కృషి చేసిన బాబు జగ్జీవన్ రామ్ చిరస్మరణీయమని కేఆర్ఆర్ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వేముల వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం కళాశాలలో జగ్జీవన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఆర్ పిచ్చి రెడ్డి, గురవయ్య, యాదగిరి, డి శ్రీనివాసరావు ఉన్నారు.

# తల్లిని కడ తెరిచిన కసాయి కొడుకు

భువనగిరి, ఏప్రిల్05(వుదయం ప్రతినిధి):తన భార్యకు ఉన్న అక్రమ సంబంధాన్ని ప్రశ్నించిన తల్లిని కడతెర్చిన కసాయి కొడుకు యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం గుర్రాల దండి పరిధి కొత్త తండాలో ఈ దారుణం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కొత్త తండాలో నివాసముంటున్న బానోత్ మోజీ (50) సంవత్సరాలను తన కొడుకు బానోత్ శ్రీను అర్ధరాత్రి మద్యం సేవించి తీవ్రంగా గాయ పరిచాడు. ఇరుగు పొరుగు స్పందించి 108సాయం తో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా ఆమె మృతి చెందిందని తెలిపారు. నిందితుడు శ్రీను కు భార్య పిల్లలు ఉండగా భార్యకు అదే తండాకు చెందిన మరొక వ్యక్తితో కొన్ని నెలలుగా అక్రమ సంబంధం పెట్టుకోవడంతో భార్యను పుట్టింటికి పంపించి వచ్చిన తర్వాత రాత్రి తల్లిని హతమార్చాడు.

## సీతారామ భక్తులకు మజ్జిగ పంపిణీ చేస్తున్న మహిళా భక్తులు



దమ్మపేట, ఏప్రిల్05(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలోని వివిధ ప్రాంతాల నుండి భద్రాచలం శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవానికి విచ్చేయుచున్న భక్తులకు దమ్మపేట బాలాజీ సెంటర్ నందు మహిళా భక్తులు పాదచారులకు మరియు ద్విచక్ర వాహనదారులకు గత రెండు రోజులుగా చల్లటి మజ్జిగను అందిస్తూ వారి భక్తిని చాటుకుంటున్నారు వారిని వుదయం ప్రతినిధి మజ్జిగ పంపిణీ పై వివరణ అడగ్గా చాలా సుధీర ప్రాంతాల నుండి ఎర్రని ఎండలో కాలినడకన ప్రయాణం చేస్తున్న భక్తులకు మజ్జిగ పంపిణీ చేస్తున్నామని మానవసేవే మాధవసేవ అన్న రీతిగా ఈ కార్యక్రమం చేపట్టినట్టు వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గుర్రం కళ్యాణి,చిన్ని సుధారాణి, కోరిపల్లి కుమారి, తదితరులు పాల్గొన్నారు

## గీసుకొండ మండలం లో ఎక్సయిస్ దాడులు ఐదుగురు అరెస్ట్.



పరకాల ఏప్రిల్ 5 (వుదయం ప్రతినిధి): పరకాల ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి ఆదేశాల ప్రకారం గుడుంబా నిర్మూలన స్పెషల్ డ్రైవ్ లో భాగంగా శనివారం రోజున పరకాల ఎక్సయిస్ స్టేషన్ పరిధిలోని గీసుకొండ మండలం మనుగొండ, ఎలుకుర్తి గ్రామాలలో దాడులు నిర్వహించి గీసుకొండ కు చెందిన పోలేపాక సబిత, కోట స్రవంతి, ఎలుకుర్తి కి చెందిన బొడిగే దేవేంద్ర, బొల్లు సాంబ లక్ష్మి, మనుగొండ కు చెందిన ఎంబడి మల్లమ్మ లను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి (25) లీటర్ల గుడుంబా ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ దాడులలో ఎస్సై జ్యోతి, సిబ్బంది లక్ష్మణ చారి, విజయ్ కుమార్ పాల్గొన్నట్లు పరకాల సీఐ ఎక్సైజ్ తాతాజీ పేర్కొన్నారు.

## నూతన గీర్దావర్ గా పద్మజ బాధ్యతలు స్వీకరణ



బిబెల్లంపల్లి,ఏప్రిల్ 5 (వుదయం ప్రతినిధి) తాండూరు మండల గీర్దావర్ 1గా పద్మజా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ.. రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## అభివృద్ధి పనులకు భూమి పూజ...

కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల ఏప్రిల్ 05 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ 13వ 15వ 19వ వార్డులలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక నిధుల ద్వారా మంజూరైన నిధులతో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివృద్ధి సంక్షేమానికి నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ ప్రతి ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీలు నెరవేరుస్తూ అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందన్నారు గత ప్రభుత్వాలు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి లాగినా కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమపైని ప్రత్యేక దృష్టి సారించింది అన్నారు

అందులో భాగంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక నిధుల ద్వారా అభివృద్ధి పనులకు భూమి పూజ చేయడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలి

బిస్మారాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 05(వుదయం ప్రతినిధి)

భారత మాజీ ఉప ప్రధానమంత్రి దివంగత బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం ఎల్బీనగర్ చౌరస్తాలో బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ విగ్రహాలకు భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయులు చూపిన మార్గంలో యువత పయనించి వారి ఆశయ సాధనకు కృషి చేయాలని సూచించారు. నివాళులు అర్పించిన వారిలో ఆదిరాల రమేష్, మహేష్ యాదవ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు కార్పొరేట్ ఆసుపత్రుల మాదిరిగానే ఉచిత ప్రభుత్వ వైద్య సేవలు

**ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల ద్వారా పేద ప్రజలకు కార్పొరేట్ ఆసుపత్రుల మాదిరిగానే ఉచిత వైద్య సేవలను ప్రభుత్వం అందిస్తుంది**

**రానున్న సంవత్సర కాలంలో అన్ని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన అన్ని వసతులు కల్పిస్తాం**

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో 23.75 కోట్ల రూపాయలతో నిర్మించిన క్రిటికల్ కేర్ యూనిట్ ను ప్రారంభం**





నల్గొండ ఏప్రిల్ 05(వుదయం ప్రతినిధి): రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల ద్వారా పేద ప్రజలకు కార్పొరేట్ ఆసుపత్రుల మాదిరిగానే ఉచిత వైద్య సేవలను ప్రభుత్వం అందిస్తున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో 23.75 కోట్ల రూపాయలతో నిర్మించిన క్రిటికల్ కేర్ యూనిట్ ను ప్రారంభించారు. రానున్న సంవత్సర కాలంలో అన్ని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన అన్ని వసతులు కల్పిస్తామని తెలిపారు. గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులలో లివర్, కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెలల్లోనే 22 కోట్ల ఎల్ఓసిలు ఇవ్వడం జరిగిందని, ఉదయం ఎల్ఓసికి దరఖాస్తు చేసుకుంటే సాయంత్రంలోగా ఎల్ ఓ సి ఇస్తున్నామన్నారు. హైదరాబాద్, వరంగల్ తర్వాత అతిపెద్ద పట్టణాలలో నల్గొండ ఒకటని, నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో అన్ని రకాల వైద్య సౌకర్యాలు కల్పించడం జరిగిందని, గాంధీ, నీలోఫర్ తర్వాత ఎక్కువ ప్రసవాలు ఇక్కడ జరుగుతున్నాయని అన్నారు. హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారి, నార్కెట్పల్లి- అద్దంకి జాతీయ రహదారి ఉండడం క్రిటికల్ కేర్ యూనిట్ అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. కేవలం సంవత్సర కాలంలో క్రిటికల్ కేర్ యూనిట్ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలకు అనుబంధంగా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి ఉన్నందున వసతులు కల్పించేందుకు అవకాశం ఉందని, మరో మూడు కోర్సులు మెడికల్ కళాశాలకు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అందువల్ల క్రిటికల్ కేర్ యూనిట్లో అవసరమైన లిఫ్టు, వెంటిలేటర్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. పేద ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లి కార్పొరేట్ వైద్యం పొందలేరు కాబట్టే రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచిందని, అంబులెన్స్ సౌకర్యంతో పాటు, అన్ని సౌకర్యాలు కల్పించినట్లు ఆయన వెల్లడించారు. దేవరకొండ లాంటి మారుమూల గిరిజన ప్రాంతాలలో సైతం ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల వైద్య సేవలను ప్రభుత్వ ఆసుపత్రులలో అందించడం జరుగుతున్నదని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ ఆసుపత్రి సూపరింటెండెంట్ అరుణకుమారి,

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ వేణుగోపాల్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఆస్పత్రి వైద్యులు,ఇతర అధికారులు ,టి ఎస్ ఎం ఐ డి సి ఈ ఈ జైపాల్ రెడ్డి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా 50 పడకలతో అదునాతన సౌకర్యాలతో నిర్మించిన ఈ క్రిటికల్ కేర్ యూనిట్లో దయాలసిస్ యంత్రాలు, క్రిటికల్ కేర్ యంత్రాలు, అడ్వాన్స్డ్ మానిటరింగ్ యంత్రాలు, పేషెంట్ మానిటర్లు, 24/7 కేర్ యంత్రాలు ఉన్నాయని తెలిపారు.

# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు

**యువత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ను ఆదర్శంగా, స్పూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలి**

**అందరూ సమానంగా ఉండాలని, అంటరానితనమన్నదే ఉండకూడదని, అంటరానితనం నిర్మూలనకు కృషి**

**వ్యవసాయ, రక్షణ శాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా ఎన్నో మార్పులను తీసుకొచ్చారు**

**రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవర్**





నల్గొండ ఏప్రిల్ 05(వుదయం ప్రతినిధి): యువత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ను ఆదర్శంగా, స్పూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అంటరాని వారికి తన జీవితాన్ని అంకితం చేశారని, అందరూ సమానంగా ఉండాలని, అంటరానితనమన్నదే ఉండకూడదని, అంటరానితనం నిర్మూలనకు కృషి చేశారన్నారు. వ్యవసాయ, రక్షణ శాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా ఎన్నో మార్పులను తీసుకొచ్చారని, ప్రత్యేకించి వ్యవసాయంలో హరిత విప్లవానికి కృషి చేశారన్నారు. ఈరోజు దేశంలో ఎగుమతులు మంచి, స్థాయిలో ఉన్నాయంటే దానికి కారణం జగ్జీవన్ రామ్ అని అన్నారు. జగ్జీవన్ రామ్ కూతురు మీరా కుమార్ లోక సభ స్పీకర్ గా తెలంగాణ బిల్లును పాస్ చేయడంలో ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు. నల్గొండ జిల్లాలో అభివృద్ధిలో భాగంగా ఈనెల 7న అడ్వాన్సుడ్ టెక్నాలజీ కేంద్రాన్ని ప్రారంభించనున్నామని ,దీని ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించడం ప్రత్యంకించి దళితులకు ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేయడం అభినందనీయమని పోలీస్ శాఖను అభినందించారు. ప్రతి ఒక్కరూ క్రమ పద్ధతిలో జీవన విధానం మలచుకొని ముందుకు వెళ్లి జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేసినప్పుడే ఆయనకు నిజమైన నివాళు లర్పించిన వారమవుతామని అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్ ను బాగు చేయించేందుకు 25 లక్షల రూపాయలను జిల్లా మినరల్ ఫండ్ నుండి ఇవ్వాలని ఆయన జిల్లా కలెక్టర్ తో కోరారు. అంతేకాక తన ఎమ్మెల్యే నిధుల నుండి మరికొంత మొత్తాన్ని ఇస్తామన్నారు. రాజీవ్ యువ వికాసం కింద దళితులకు స్వయం ఉపాధి అవకాశాలు ఎన్నో ఉన్నాయని ,వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా దళిత యువతకు అయిన విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంలో ఎస్సి స్టడీ సెంటర్ ను ఏర్పాటు చేస్తామని, అంతేగాక వన్ టౌన్ లో ఉన్న లైబ్రరీ పూర్తిగా శిథిలావస్థలో ఉన్నందున దాని స్థానంలో మోడల్ లైబ్రరీని కడతామని, ఎస్ ఎల్ బి సి వద్ద 25 ఎకరాలలో అన్ని వర్గాల వారికి 6 నుండి 12వ తరగతి వరకు చదివేందుకు యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ను ఏర్పాటు చేస్తున్నామని, ఇందుకు ప్రభుత్వం 30 కోట్ల రూపాయలు ఇదివరకే మంజూరు చేసిందని వచ్చే నెలలో టెండర్లు పిలవనున్నామనిమంత్రి వెల్లడించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఎలాంటి వనరులు లేని బీహార్ లాంటి అత్యంత వెనుకబడిన "ఆరా" ప్రాంతం నుండి వచ్చిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అంచలంచలుగా ఎదుగుతూ భారత ఉప ప్రధానిగా అయ్యారని, వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని, ప్రతి ఒక్కరూ వారి వ్యూహాన్ని నేర్చుకోవాలన్నారు. గంగ పరివాహక ప్రాంతంలో గ్రీన్ రెవల్యూషన్ తీసుకురావడంలో, ఆ ప్రాంతాన్ని వీట్ బౌల్ గా ఎలా చేయాలో అన్న విషయమై ఆయన చేసిన అధ్యయనం గొప్పదన్నారు. ఆయన సందేశాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు బాగా చదువుకోవాలని కోరారు. వ్యవసాయ శాఖ మంత్రిగా, రక్షణ శాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా తన స్పష్టమైన మార్పు చూయించారన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గొప్ప సంఘసంస్కర్త, స్వాతంత్ర సమరయోధుడని, ప్రతి ఫోర్టు పోలియోలో తనదైన ముద్రను వేశారన్నారు. దళిత వర్గాల్లో ఆయన చేసిన కృషి మరువలేనిదని, ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా వారు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంతకుముందు మర్రి గూడా చౌరస్తాలో ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్, చక్రాల రామరాజు, మాజీ జెడ్పీటీసి లక్ష్మయ్య, దున్న యాదగిరి,బుర్ర సుధాకర్ తదితర దళిత నాయకులు మాట్లాడారు. అంతకుముందు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు బాబు జగ్జీవన్ జయంతి సందర్భంగా కలా ప్రదర్శన ఇచ్చారు.

## మహానేత బాబు జగ్జీవన్ రామ్ జన్మదిన వేడుకలు



మరికల్ ఏప్రిల్05(వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలోని శనివారం ఇందిరా గధీ చౌరస్తా దగ్గర మహానేత బాబు జగ్జీవన్ రామ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు ఎమ్మార్పీఎస్ మండల యువజన నాయకుడు గూప నరసింహులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అనుగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఆయన పేద వర్గాలకు ఎన్నో సేవలు చేశారని ఆయన గొప్ప రాజకీయ నాయకుడని ఆయనను పొగిడారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రామస్వామి మాస్ అన మాజీ ఎంపిటిసి సీమ గోపాల్ శ్రీనివాసులు రాజు ప్రశాంత్ వెంకటేష్ రమేష్ తో పాటు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## నివాళులర్పించిన చల్లా ధర్మారెడ్డి..



పరకాల ఏప్రిల్ 5 (వుదయం ప్రతినిధి):వరంగల్ జిల్లా సంగెం మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు మొండ్రాయి గ్రామ వాస్తవ్యులు పెండ్లి పురుషోత్తం తల్లి మాజీ సర్పంచ్ పెండ్లి కొమురమ్మ శనివారం ఉదయం మరణించగా విషయం తెలిసిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆమె పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.అనంతరం అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

ఆయన వెంట పరామర్శించిన వారిలో నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

## సీఎం సహాయనిధి పేదలకు వరం.. ఎమ్మెల్యే మందుల సామేల్

**లబ్ధిదారులకు 10 లక్షల 68 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**



తుంగతుర్తి/ శాలిగౌరారం, ఏప్రిల్ 5,(వుదయం ప్రతినిధి):సీఎం సహాయనిధి నిరుపేదలకు వరమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శనివారం రోజు 99 నియోజకవర్గ పరిధిలోని తిరుమలగిరి పట్టణంలోని శుభం ఫంక్షన్ హాల్ లో సీఎంఆర్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాలిగౌరారం మండలానికి చెందిన 25 మంది లబ్దారులకు మంజూరైన 10 లక్షల 68 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్,మాజీ ఎంపిటిసి నోముల జనార్దన్,భూపతి వెంకన్న,బోడ విజయ్,శానాల యుగంధర్ రెడ్డి,నోముల రవి, భూపతిశ్రీనివాస్,కడారి అంజయ్య,అన్నెబోయిన రమేష్,అన్నెబోయిన రవి తదితరులు పాల్గొన్నారు.

## కృత్రిమ కాలు అందజేసిన ఎమ్మెల్యే జారె



దమ్మపేట, (వుదయం ప్రతినిధి): దమ్మపేట మండలం చిన్నగొల్లగూడెం గ్రామంలో జోనుబోయిన మల్లయ్య రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడి కాలు కోల్పోయి నడవలేని స్థితిలో ఉన్న విషయాన్ని స్థానిక నాయకులు గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దృష్టికి తీసుకురావడంతో జర్మన్ టెక్నాలజీ తో నడవడానికి అనుకూలంగా ఉండే కృత్రిమ కాలు ఏర్పాటు చేసి ఈ రోజు వారికి స్వయంగా ధరింపజేశారుఅనంతరం అదే గ్రామంలో గుండె సంబందిత వ్యాధితో మరణించిన తాళ్ల వెంకటస్వామి దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

# బహుజన వర్గాల ఆశాజ్యోతి డా.బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శనీయం

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల జిల్లా ఏప్రిల్05(వుదయం ప్రతినిధి): బహుజన వర్గాల ఆశాజ్యోతి డా. బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించిన డా. బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలకు మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి పోటు రవీందర్ రెడ్డి, షెడ్యూల్డ్ కులాల కార్పొరేషన్ ఈ. డి. దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి కుల సంఘాల నాయకులతో కలిసి హాజరై జగ్జీవన్ రామ్ చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, దళితుల సంక్షేమం కోసం నిర్విరామంగా కృషి చేసిన మహనీయుడు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శనీయమని అన్నారు. దేశానికి స్వాతంత్రం రాకముందే భారత మంత్రివర్గంలో కార్మిక శాఖ మంత్రిగా పని చేశారని, స్వాతంత్రం అనంతరం కేంద్ర మంత్రిగా, పార్లమెంట్ సభ్యుడిగా, భారత ఉప ప్రధానిగా వివిధ ఉన్నత పదవులలో దేశ అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. వినూత్న సంస్కరణలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ దళిత, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి విశిష్ట కృషి చేశారని తెలిపారు. ప్రజా సంక్షేమంలో ఆదర్శాలను ఆచరణలో చూపి స్ఫూర్తిగా నిలిచిన మహనీయుల చరిత్ర భావితరాలకు అందించాలని, వారి ఆశయాలను కొనసాగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల తో పాటు, సామాజిక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం

**పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాబ్ మేళాలో కనీసం 30 వేల బేసిక్ పే నుండి ఉద్యోగాలు ఇవ్వడం సంతోషకరం**
**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**





నల్గొండ ఏప్రిల్ 05(వుదయం ప్రతినిధి): శాంతి భద్రతల తో పాటు, సామాజిక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పోలీస్ శాఖను అభినందించారు. జిల్లా పోలీస్ యంత్రాంగం ఆధ్వర్యంలో శనివారం నల్గొండ జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాబ్ మేళాలో కనీసం 30 వేల బేసిక్ పే నుండి ఉద్యోగాలు ఇవ్వడం సంతోషమని అన్నారు. పోలీసులు 24 గంటలు పని చేసే ఉద్యోగులుగా ప్రజల భద్రతతో పాటు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ముఖ్యంగా నల్గొండ జిల్లాలో పోలీస్ తరఫున ఇంత పెద్ద జాబ్ మేళా నిర్వహించడం జిల్లాలో మొదటిదని అన్నారు. ఈ జాబ్ మేళాలో ఉన్నత చదువులు చదివిన వారు కూడా ఉద్యోగాల కోసం వచ్చారని అన్నారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో మరో జాబ్ మేళాను త్వరలోనే నల్గొండ లో ఏర్పాటు చేస్తామన్నారు. మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా నల్గొండ జిల్లాను తీర్చిదిద్దడంలో మిషన్ పరివర్తనను అమలు చేయడం, అలాగే ఇతర సామాజిక సేవా కార్యక్రమాలను చేయడం అభినందనీయమన్నారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఇలాంటి సామాజిక కార్యక్రమాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన వారికి నియామక పత్రాలను అందజేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ మాట్లాడుతూ మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన వారు మొదటిసారి వేతనం తక్కువగా ఉన్నప్పటికీ నిరాశపడవద్దని, అనుభవం కోసం కృషి చేయాలని, తాను కూడా మొదటి సారి 18000 /-రూపాయల ఇంటర్న్షిప్ తో బొంబాయి లో పని చేశానని తెలిపారు. ఎంత దూరంలో ఉద్యోగం వచ్చినా పనిచేయాలని, భవిష్యత్తులో మంచి అవకాశాలు పొందేందుకు ఇది ఉపయోగపడుతుందని అన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ పోలీస్ ఆధ్వర్యంలో పరేడ్ మైదానంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు 112 కంపెనీలు వచ్చాయని, సుమారు 2500 ఖాళీలు ఈ జాబ్ మేళాలో భర్తీ చేయనున్నామని, 4,000 మంది అభ్యర్థులు ఇప్పటివరకే రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. ఇప్పటివరకు ఎక్కువగా 45 వేల జీతానికి ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని అన్నారు. యువత సంఘవిద్రోహ శక్తులుగా తయారు కాకుండా ఇలాంటి జాబ్ మేళాలు నిర్వహించడం ద్వారా వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో ఈ జాబ్ మేళా ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉద్యోగాలు పొందిన వారు మొదటి ఉద్యోగం అని తేలికగా తీసుకోకుండా, కష్టపడి పని చేయాలని, రానివారు నిరాశ పడవద్దు అని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రెండు నెలల క్రితం యువతేజం అనే కార్యక్రమాన్ని ప్రారంభించామని, ప్రతి గ్రామంలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ ను ఏర్పాటు చేశామని చెప్పారు. జాబ్ మేళాలో హాజరైన వారందరికీ ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా భోజన సదుపాయం కల్పించడం పట్ల ఆయన రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ మౌనిక వందన సమర్పణ చేయగా, డీఎస్పీ శివరాంరెడ్డి, జాబ్ కో-ఆర్డినేటర్ రవి తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యంతో పేదింట్లో సంతోషం..

**తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**
**నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**





నకిరేకల్ ఏప్రిల్ 05(వుదయం ప్రతినిధి ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం పేదింట్లో సంతోషం అని తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శనివారం నాడు నార్కెట్పల్లి మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో తెల్లరేషన్ లబ్ధిదారులైన మేడి సోములు (లేట్) అరుణ గారి కుటుంబ సభ్యులతో కలిసి సన్నబియ్యం అన్నం తిన్న మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం.

ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ పేద వారికి వరం సన్నబియ్యం పథకం అని తెలిపారు. అరుణ గారి ఇంట్లో ఈరోజు సన్న బియ్యం తో భోజనం చేయడం సంతోషంగా ఉందన్నారు.

పేదవారు కళ నెరవేరిందిఉగాది రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ పథకం ప్రారంభించాం.. బ్రహ్మణవెల్లంల ప్రాజెక్టు ద్వారా 20 గ్రామాల్లో చెరువులు కుంటలు నింపుతున్నాం అన్నారు.

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ లను నిర్మాణం చేపట్టాం అనిరాబోయే ఐదు సంవత్సరాల్లో తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం ఉంటుంది..త్వరలో ఇందిరమ్మ ఇండ్లలను నిర్మాణం చేపడుద్దాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి కార్యక్రమంలో పాల్గొన్న పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి .



నారాయణఖేడ్ మున్సిపల్ ఏప్రిల్05(వుదయం ప్రతినిధి): పట్టణంలోని ఎమ్మెల్యే గారి స్వగృహంలో ఈరోజు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి .అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారు ప్రముఖ స్వతంత్ర సమరయోధులు మాజీ ఉప ప్రధాని సమసమాజ స్థాపనకై కృషిచేసిన కృషివలుడు అని ఆయన కొనియాడారు కులవ రహిత సమాజం కోసం కొట్లాడిన వీరుడు వారు చేసిన సేవలను మనం ఎప్పుడు మరిచిపోలేనివని వారు అన్నారు . ఈ కార్యక్రమంలో వారితోపాటు మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, తాహెర్ ఆలీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు,రమేష్ చౌహాన్,పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, సర్దార్ నాయక్ మాజీ జడ్పీటీసీ,శంకర్ ముదిరాజ్, బాల్ రెడ్డి,వెంకట్ రెడ్డి,కిషన్ నాయక్, తదితర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు .

# ప్రధాని ఫోటో పెట్టాల్సిందే

**బోయిన్ పల్లిలో బిజెపి కాంగ్రెస్ నాయకుల వాగ్వాదం**



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 05(వుదయం ప్రతినిధి) రేషన్ షాపుల్లో ప్రధాని నరేంద్రమోడీ ఫోటో పెట్టి తీరాల్సిందే నని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు.శనివారం నారాయణపేట మండలం బోయిన్ పల్లి,లక్ష్మీపూర్,చిన్నాజట్రం,అమిరెడ్డి పల్లి గ్రామాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి కాంగ్రెస్ నాయకులు ప్రారంభించడానికి వెళ్లారు.అయితే బోయిన్ పల్లి లో ప్రారంభోత్సవం సందర్భంగా రేషన్ షాపుల్లో ప్రధాని నరేంద్రమోడీ ఫోటో పెట్టక పోవడంపై బిజెపి నాయకులు ఆందోళనకు దిగారు.

బోయిన్ పల్లి గ్రామం లో రేషన్ బియ్యం సరఫరాలో కిలోకు కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ గారు 40 రూపాయలు చెల్లిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం కేవలం 10రూపాయలు పెట్టి సి ఎం.రేవంత్ రెడ్డి ఫోటో పెట్టి పేరు చెప్పుకుంటు జనాలను మోసం చేస్తున్నారని ప్రధాని ఫోటో పెట్టాల్సిందేనని ఆందోళనకు దిగారు.సి ఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారని సిఎం ఫోటోతోనే పంపిణీ చేస్తామని కాంగ్రెస్ నాయకులు వాదనకు దిగారు.దాంతో రెండు పార్టీల నాయకుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.

అధికారులు చర్యలు తీసుకోవాలి
బిబిజెపి మండల అధ్యక్షులు జ్యోతి

కేంద్ర ప్రభుత్వం డబ్బులతో బియ్యం పంపిణీ జరుగుతుందనీ రేషన్ షాపుల్లో ప్రధాని నరేంద్రమోడీ ఫోటో పెట్టకుండా వ్యవహరిస్తున్న కింది స్థాయి అధికారులపై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని మండల బిజెపి అధ్యక్షులు జ్యోతి సాయి బన్న డిమాండ్ చేశారు.అధికారులు ప్రోటో కాల్ పాటించడం లేదని మండిపడ్డారు.రేషన్ షాపుల్లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో సి ఎం, ఎమ్మెల్యే,కలెక్టర్ ఫోటోలు పెట్టి ప్రధాని స్థానిక ఫోటో పెట్టక పోవడం దారుణమని అన్నారు. ప్రోటో కాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేకపోతే బిజెపి ఆందోళనకు దిగుతుందని హెచ్చరించారు. పాటు బ్యానర్ లో సైతం ప్రధాని మోడీ ఫోటో వేయకుండా రేవంత్ రెడ్డి ఫోటో వేసి జనాలను పిచ్చోళ్లను చేస్తున్న ఈ ప్రభుత్వాన్ని అధికారులను ప్రతి గ్రామంలో

# కమ్యూనిస్టు గుమ్మడి నర్సయ్యకు ఆదర్శం

**ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి**
**గుమ్మడి నర్సయ్యకు అవార్డు ప్రదానం**
**సన్మానం నగదు పురస్కార ప్రదానం**
**తన జీవితమంతా ప్రజలతోనే**
**మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్యకు**
**నిర్మలాదేవి నారాయణ రావుల జీవన సాఫల్య పురస్కార కార్యక్రమం**



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 05(వుదయం ప్రతినిధి) కమ్యూనిస్టు యోధుడు ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య రాజకీయ ప్రస్థానం ఆయన త్యాగం పోరాటం నిరాడంబరత చిత్తశుద్ధి ప్రజలతోనే నేటికీ జీవితం కొనసాగిస్తున్న స్ఫూర్తి ఆదర్శనీయమని శాసన మండలి సభ్యులు కూచుకుళ్ల దామోదర్ రెడ్డి అన్నారు.శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని తిరుమల ఫంక్షన్ హాల్ లో సి.ఎన్.ఆర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో చింతలపల్లి నిర్మలాదేవి నారాయణ రావు జీవన సాఫల్య పురస్కారాన్ని గుమ్మడి నర్సయ్యకు ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి సిపిఐ సిపిఎం నాయకులు భాస్కర్ రావు దంపతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా గుమ్మడి నర్సయ్యను శాలువతో సత్కరించి మెమొంటో,25000 నగదును సన్మాన పత్రాన్ని అందచేశారు.ఈ సభకు చింతలలపల్లి .భాస్కర్ రావు సభాధ్యక్షత వహించారు.ఈసభలో ఎమ్మెల్సీ దామోదర రెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టుగా ఆయన జీవితం అంకితం చేశాడని ఆయన ప్రజలకు చేస్తున్న సేవ జనాదరణ అభినందనీయమని నేటి యువతే కాకుండా ప్రజా జీవితంలో అందరం ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని అన్నారు.కీర్తి శేషులు సి. నారాయణ రావు తన రాజకీయ జీవితానికి మొదటి దశలో బాసటగా నిలిచి వారి కుటుంబమంతా అండగా నిలిచిందని అన్నారు.తల్లి తండ్రులను స్మరిస్తూ అవార్డు నెలకొల్పడం నేటిరోజుల్లో చాలా అరుదైన విషయమని అన్నారు. అవార్డు గ్రహీత గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో నా సేవల్ని నా జీవితాన్ని గుర్తించి సి.ఎన్.ఆర్ విద్యాసంస్థల తరుపున అవార్డు ఇవ్వటం గర్వకారణమని అన్నారు.తన జీవితాంతం కమ్యూనిస్టు పార్టీలోనే ఉంటూ ఇల్లెందు ప్రజల గొంతుకగా నిస్వార్థ సేవ చేస్తానని ఆదీవిసీల హక్కులకోసం జనంతోనే జీవిస్తూ సమసమాజం కోసం పేదరిక నిర్మూలనకోసం కూలిరేట్లకోసం గిట్టుబాటు ధరలకోసం పనిచేస్తానని తెలిపారు. ప్రభుత్వం పోడుభూముల సమస్యలు పరిష్కరించాలని ఆదివాసీ గిరిజనులకు పట్టాలివ్వాలని కోరారు. కమ్యూనిజం పోయిందని బాధపడాల్సిన అవసరం లేదని తరతరాలుగా త్యాగాలు చేసి కమ్యూనిస్టు పార్టీ పేదలకోసం పనిచేసిందని అదే లక్ష్యంతో మనమంతా ముందుకు సాగాలని సమసమాజం తప్పనిసరి గా ఏదో ఒకరోజు వస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు బాల్ నర్సింహ్మా,ఆనంద్ జీ,సిపిఎం నాయకులు వర్ధం పర్వతాలు,ఆర్.శ్రీనివాస్లు,ఐద్వామహిళాసంఘం అధ్యక్షురాలు కందికొండగీత ,టి యు సిఐ.ఉపాధ్రక్షురాలు ఎస్.ఎల్. పద్మ,,గుమ్మడి నర్సయ్య కూతురు ప్రొఫెసర్ అనురాధ, ప్రజాపంథ నాయకులు కృష్ణ ,బయోపిక్ డైరెక్టర్ పరమేశ్వర్ హివ్రాలే,డాక్టర్ నూర్జహాన్,కోట్ల వెంకటేశ్వర్ రెడ్డి,నాగవరం బాల్ రాం ,డాక్టర్ రామ్ కిషన్ ,సమన్వయ కర్తలు వనపట్ల సుబ్బయ్య, కందికొండ మోహన్ కల్వకోలు మద్దిలేటి పి.వహీద్ ఖాన్, ఎదిరెపల్లి కాశన్న,ముచ్చర్ల దినకర్,వెంకటపతి గుడిపల్లి నర్సింహ్మా రెడ్డి , కాశీదాసు, ఆర్కల రాజేష్,విష్ణుమూర్తి గాయకుడు సత్తార్,గుడిపల్లి నిరంజన్ ,సి.భాస్కర్ రావు కుటుంబ సభ్యులు వెంకటేష్ చంద్రకళ, కవిత, ఫస్టియోద్దీన్,గౌస్ ,తదితరులు పాల్గొన్నారు

# మధిర సేవా సమితి ఆధ్వర్యంలో బాపు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు.



మధిర ఏప్రిల్ 5 (వుదయం ప్రతినిధి) మధిర సేవా సమితి ఆధ్వర్యంలో బాపు జగ్జీవన్ రావు 118 వ జయంతి వేడుకలు శనివారం మధిర పట్టణంలోని అభిరామ్ టవర్స్ నందు అధ్యక్షులు పల్లబోతు ప్రసాదరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధునిగా, గాంధేయ వాదిగా అందరికీ ఆదర్శనీయులుగా నిలిచారన్నారు. సుదీర్ఘకాలం పాటు పార్లమెంటేరియన్ గా, కేంద్ర ఆహార వ్యవసాయ, రక్షణ శాఖల మంత్రి, ఉప ప్రధానిగా సమర్థవంతంగా విధులు నిర్వహించారన్నారు. హరిత విప్లవాన్ని విజయవంతం చేసి భారతదేశ స్వయం సమృద్ధి సాధించడంలో కరువులు తరిమి వేయటంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. అణగారిన వర్గాలకు ఆత్మగౌరవంతో జీవించాలన్న మనోధైర్యాన్ని ఇచ్చిన మహనీయుడు బాపూజీ అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పల్లకి ప్రసాదరావు, మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి, లింగంపల్లి అప్పారావు, షేక్ జహంగీర్, రిటైర్డ్ ఎంప్లాయ్ సత్యనారాయణ, సామినేని రామనాథం, మాచర్ల శ్రీనివాసరావు, ఎస్.కె ఖాదర్, శాఖమూడి బ్రహ్మయ్య, దాచేపల్లి రాము, నంబూరి మురళీకృష్ణ, ఇన్ స్టైల్ రాము, కొత్తూరు నరసింహారావు, బత్తుల శ్రీనివాసరావు, పబ్బతి జగదీష్, ఎస్కే సైదా,ఒట్టే సైదులు, మహంకాళి వెంకట శ్రీనివాస్ రావు, చలువాది కృష్ణమూర్తి (ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయ్), వంగవీటి రాజశేఖర్,వేముల నవీన్ కుమార్, బహటం వనజ, బహటం శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

# రాములోరి కల్యాణానికి 'అయోధ్య' తలంబ్రాలు





బెల్లంపల్లి, ఎప్రిల్05 (వుదయం ప్రతినిధి) తాండూరు మండలంలోని బోయపల్లి, ద్వారాకపూర్ గ్రామాల ఆలయాల్లో శ్రీ రామ నవమి సందర్భంగా నిర్వహించే సీతారాములు కల్యాణానికి బుగ్గ దేవాలయం అన్నదానం ట్రస్టు చైర్మన్, మాజీ ఎంపీపీ మాసాడి శ్రీదేవి శ్రీ రాములు దంపతులు అయోధ్య నుండి తెచ్చిన ముత్యాలు తలంబ్రాలు పట్టు వస్త్రాలు అలయకమిటి సబ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,

నేటి యువతకు భగవంతుడిపై మక్కువ చేయడంతో పాటు ప్రతీ ఒక్కరిలో చిన్నతనంనుంచి ఆధ్యాత్మిక చింతనకు దగ్గర ఉండాలని కోరారు. అందరూ శ్రీరాముని ఆదర్శంగా తీసుకోవాలని సందేశాన్ని ఇచ్చారు.

# దశదినకర్మకు హాజరైన ఎమ్మెల్యే



మహిళా ఉపాధ్యక్షులు గాజుల సుకన్య,కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ ఏప్రిల్ 05(వుదయం ప్రతినిధి ):నకిరేకల్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చెరుకు సతీష్ తండ్రి చెరుకు శ్రీరాములు అనారోగ్యంతో మరణించగా వారి దశదిన కర్మకు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ పరామర్శించిన ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చెవుగోని రజిత శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్

# రామోజీపల్లిలో అంబలి పంపిణీ కార్యక్రమం - GMR ఫౌండేషన్ సేవా కార్యక్రమం



నారాయణఖేడ్ ఏప్రిల్05(వుదయం ప్రతినిధి ): నియోజకవర్గంలోని శంకరంపేట్ మండలంలో ఉన్న రామోజీపల్లి గ్రామంలో GMR ఫౌండేషన్ చైర్మన్ గుజ్జపు మచ్చేందర్ గారి ఆదేశాల మేరకు గ్రామ ప్రజల కోసం అంబలి పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీనివాస్, బి. తుకారాం, అభి పవార్, సతీష్, హనుమంతు, కిషన్, రాజు, సంగయ్య, మహేష్, సాయిలు తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ సేవా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

గ్రామస్తులు ఫౌండేషన్కు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ విధమైన కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని అభిప్రాయపడ్డారు.

# రాజీవ్ యువ వికాసం పథకానికి బీ.సీ,ఈ.బి.సి యువతీ, యువకులు దరఖాస్తు చేసుకోండి

### జిల్లా బిసి సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి ఖాజా నాజిమ్ అలీ అప్సర్

నాగర్ కర్నూల్ ఏప్రిల్ 05 (వుదయం ప్రతినిధి)నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని నాగర్ కర్నూలు జిల్లాలోని బి.సి, అత్యంత వెనుకబడిన తరగతుల ఈ.బీ.సీ నిరుద్యోగ యువతీ, యువకులు వివిధ రకాల వ్యాపారాలను నిర్వహించేందుకు సద్వినియోగం చేసుకునేలా విరివిగా దరఖాస్తులు చేసుకోవాలని నాగర్ కర్నూలు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, అభివృద్ధి శాఖ అధికారి ఖాజా నాజిమ్ అలీ అప్సర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పేరుతో బిసి అత్యంత వెనుకబడిన తరగతుల ఈ బీసీ కులాల యువతి, యువకుల వారికి బీసీ సంక్షేమ కార్పొరేషన్ ద్వారా పథకం అమలు చేయడం జరుగుతుందన్నారు. ఆయా వర్గాల జనాభా ప్రాతిపదికన జిల్లా, మున్సిపాలిటీలు, మండలాలకు యూనిట్లు కేటాయిస్తారనీ రూ.50 వేల వరకు ఖర్చయ్యే యూనిట్లకు ప్రభుత్వం వంద శాతం సబ్సిడీ ఇస్తుందన్నారు.

రూ.50వేల నుంచి రూ.లక్ష వ్యయంతో కూడిన ప్రాజెక్టులకు 90 శాతం సబ్సిడీ 10 శాతం బ్యాంకు రుణం ఉంటుందనీ, రెండు లక్షల వరకు 80 శాతం, 4 లక్షల వరకు ఉన్న యూనిట్లకు 70 శాతం సబ్సిడీ ఇచ్చి మిగిలిన 30 శాతం బ్యాంకు రుణాల ద్వారా గ్రౌండింగ్ చేయడం జరుగుతుందని తెలియజేశారు.

నిరుద్యోగులు స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించుకోవడానికై బీసీ,



ఈబీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేసేందుకు ప్రవేశపెట్టిన ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 14వ తేదీ వరకు గడువు ఉందని తెలిపారు.

ఆసక్తి ఉన్న వారు ఆన్ లైన్ లో https://tgobmms.cgg.gov.in లో దరఖాస్తు చేసుకొని, హార్డు కాపీలను మండల ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ లో అందజేయాలని కోరారు.

ఆన్ లైన్ లో దరఖాస్తులకు ఆధార్, రేషన్ కార్డు, తాజా ఆదాయ ధృవీకరణ పత్రం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత జారీ చేసిన కుల ధృవీకరణ పత్రం, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో జత చేసి అందజేయాలని కోరారు. రవాణా వాహనాల యూనిట్ల కు దరఖాస్తు చేసుకునేవారు శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ రంగ యూనిట్లకు దరఖాస్తు చేసుకునే వారు పట్టా పాసు పుస్తకం, వికలాంగులైతే సదరన్? ధృవీకరణ పత్రాలు అదనంగా జత చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి 21 నుండి 55 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న వారు అర్హులు కాగా వ్యవసాయ యూనిట్లు స్థాపించుకునే వారికి 60 ఏళ్ల వరకు అవకాశం ఉందని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లోని వారికి 1,50,000 ల రూపాయల లోపు మరియు

మున్సిపాలిటీల పరిధిలో దరఖాస్తు చేసుకునేవారి కుటుంబ వార్షికాదాయం రెండు లక్షల రూపాయలలోపు ఉండాలని తెలిపారు. రూ.50 వేలలోపు యూనిట్లకు వంద శాతం, లక్ష లోపు యూనిట్లకు 90 శాతం, రెండు లక్షల లోపు యూనిట్లకు ఎనబై శాతం, నాలుగు లక్షల లోపు యూనిట్లకు 70 శాతం సబ్సిడీ అందజేస్తారని పేర్కొన్నారు.

యూనిట్ వ్యయంలో సబ్సిడీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు రుణంగా మంజూరు చేస్తారన్నారు.

నాగర్ కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 10,000 మంది ఆన్లైన్ దరఖాస్తు చేసుకోగా, కేవలం 2000 మంది మాత్రమే తమ దరఖాస్తుల ప్రింటెడ్ హార్డ్ కాపీలను అందజేశారని, మిగిలిన వారందరూ కూడా ఆన్లైన్ అప్లికేషన్ ప్రింటెడ్ కాపీలను తప్పనిసరిగా ఆయా కార్యాలయాల్లో అందజేయాలని ఆయన కోరారు. ఆసక్తి ఉన్న బిసి, ఈబీసీ వారు చివరి రోజు వరకు వేచి చూడకుండా వెంటనే దరఖాస్తు చేసుకొని ప్రభుత్వం కల్పించిన సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఖాజా నాజిమ్ అలీ అప్సర్ కోరారు.

## భగవద్గీత పోటీల్లో మధిర మహిళ చంద్రకళకు బంగారు పతకం



మధిర,ఏప్రిల్05(వుదయం ప్రతినిధి)మైసూర్ దత్త పీఠం వారు నిర్వహించిన భగవద్గీత కంఠస్థ పోటీలలో పాల్గొని అమరా చంద్రకళ బంగారు పథకం సాధించడం గర్వకారణం అని పలువురు మహిళలు పేర్కొన్నారు. భగవద్గీత కంఠస్థ పోటీలలో బంగారు పథకం సాధించిన చంద్రకళను శనివారం ఆమె స్నేహితులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమతో కలిసి ఉండే చంద్రకళ భగవద్గీత కంఠస్థ పోటీలలో పాల్గొని బంగారు పతకం సాధించడం మహిళా లోకానికే గర్వకారణమన్నారు. బంగారు పతక గ్రహీత మాట్లాడుతూ కృష్ణ పరమాత్మ ఆశీస్సులతో బంగారు పతకం సాధించడం జరిగిందన్నారు. ఈ భగవద్గీత కంఠస్థ పోటీలలో పాల్గొనటంలో సహకరించిన పద్మ ఏలూరి, లక్ష్మీ సుమతి, గీతా మకరందం టీం ఉపాధ్యాయులకు ఆమె ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో లగడపాటి రాధ, ఊట్ల సత్యవతి, కూరపాటి సీతామహాలక్ష్మి, మాధవరపు గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## కొండపాక లో జగ్జీవన్ రాం జయంతి వేడుకలు



కొండపాక ఏప్రిల్05(వుదయం ప్రతినిధి): స్వాతంత్ర సమరయోధుడు, భారత దేశ మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగజీవన్ రాం 118వ జన్మదినం పురస్కరించుకొని కొండపాక మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు కొమ్ము విజయకుమార్. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి యువతరం జగ్జీవన్ రామ్ ను ఆదర్శంగా తీసుకొని ఆయన చూపిన దారిలో నడుస్తూ కుల మతాలకతీతంగా అందరం సమానమే అనే సహృద్భావంతో దేశ ఉన్నతికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేష్ , సిద్దిపేట జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షులు వడ్లకొండ రవీందర్, ఉపసర్పంచ్ నరసింగారావు, ఆత్మ కమిటీ సభ్యులు డైరెక్టర్లు దొబ్బలపల్లి శ్రావణి, యూత్ కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ కుంచెం రవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బ్రహ్మం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## యువత ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి



జన్నారం, ఏప్రిల్ 5(వుదయం విలేఖరి) యువత తము అనుకున్నది సాధించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని జన్నారం మండల ఎస్ఐ రాజ వర్ధన్ కోరారు. శనివారం ఉదయం జన్నారం మండలంలోని బంగారు తండా గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు, యువకులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. చదువుతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. యువత గంజాయి, తదితర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం యువకులకు ఆయన వాలీబాల్ కిట్టు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాజీ ఉప ప్రధానికి ఘన నివాళి

- సామాజిక సమానత్వ పోరాట యోధుడు
- కాంగ్రెస్ నేత రెడ్డబోయిన శంకర్



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి)

డోర్నకల్: భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్118వ జయంతి సందర్భంగా జగ్జీవన్ రామ్ కూడలిలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి పలువురు నివాళులర్పించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన మహనీయులు అని కొనియాడారు. ఆయన వెంట ఉద్యమకారులు కాంగ్రెస్ శ్రేణులు మహమ్మద్ ఫరీద్,మున్నా తదితరులు ఉన్నారు.

### కామారెడ్డి జిల్లా టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతి

జుక్కల్, ఏప్రిల్05(వుదయం ప్రతినిధి): బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా తెలంగాణ పోగ్రసివ్ టీచర్స్ ఫెడరేషన్ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి శనివారం పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు అనిల్ కుమార్, జిల్లా అధ్యక్షులు లింగం, మండల అధ్యక్షులు గ్యార బాబయ్య, జిల్లా బాధ్యులు నాగభూషణం, నరేందర్, ప్రకాష్, నళినీ, లక్ష్మి పాల్గొన్నారు.

## యువత జగ్జీవన్ రామ్ ను ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలి

### –జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్

కోదాడ సూర్యాపేట ఏప్రిల్ 5(వుదయం) శనివారం దివంగత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్సు స్టాండ్ సెంటర్ లో అదనపు కలెక్టర్ పి.రాంబాబు, జిల్లా ఎస్పీ నరసింహ తో కలిసి పాల్గొన్నారు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అంటరాని వారికి తన జీవితాన్ని అంకితం చేశారని, అందరూ సమానంగా ఉండాలని, అంటరానితనం నిర్మూలనకు కృషి చేశారన్నారు. దేశంలో అత్యధిక కాలం పార్లమెంటరీ సభ్యుడుగా ఉన్న ఏకైక నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ అని, వ్యవసాయ , రక్షణ శాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా ఎన్నో మార్పులను తీసుకొచ్చారని బీహార్ రాష్ట్రంలో పుట్టి పెరిగినా బ్రిటిష్ ప్రభుత్వం ఉన్నప్పుడు స్వాతంత్రం, హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ ముందుకు పోయే విధంగా కృషి చేశారని, ప్రత్యేకించి అంటరానితనం, కుల వివక్షత నిర్మూలనకు, కార్మికుల హక్కుల కోసం ఎంతో కృషి చేశారని, ఎన్నో మంత్రివర్గ



శాఖలు సమర్థవంతంగా నిర్వహించారని 1971 లో రక్షణ శాఖ మంత్రిగా, 1974 లో కరువు వచ్చినప్పుడు సమర్థవంతంగా పాలన అందించారని అన్నారు. ఒక ఉప ప్రధాని స్థానంలో సమర్థవంతంగా పాలన అందించారని దళితుల అభ్యున్నతికి కృషి చేశారని, నేటి యువత బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణుమాధవ్, ఎస్సీ కార్పొరేషన్ అభివృద్ధి అధికారి బిఎస్ లత, ఇడి యస్ సి కార్పొరేషన్ శ్రీనివాస్ నాయక్, ఎస్టి కార్పొరేషన్ అభివృద్ధి అధికారి శంకర్ నాయక్, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ అధికారి నరసింహారావు, డిఎంహెచ్వో కోటాచలం, అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, సూర్యాపేట మాజీ శాసనసభ్యులు దోసపాటి గోపాల్, మున్సిపల్ మాజీ చైర్మన్లు జుట్టుకొండ సత్యనారాయణ, అన్నపూర్ణ, మాజీ జెడ్పిటిసి జిడి బిక్షం, కుల సంఘ నాయకులు మట్టపల్లి సైదులు, కోట గోపి, నెమ్మది వెంకటేశ్వర్లు, బోలెడు వినయ్, ములకలపల్లి రాములు, బుజ్జ వీరయ్య, నిమ్మల శ్రీనివాసరావు, టీఎన్జీవో జిల్లా సెక్రెటరీ దున్న శ్యామ్, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

### : రాజానెల్లి ఫ్రెండ్స్ యూత్ అసోషియేషన్ ఆధ్వర్యంలో

సంగారెడ్డి జిల్లా (ఎప్రిల్ 5) వుదయం దినపత్రిక జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని కోహీర్ మండలం రాజానెల్లి గ్రామంలో భారతదేశ మాజీ ఉప ప్రధానీ మంత్రి బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఫ్రెండ్స్ యూత్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యూత్ ప్రెసిడెంట్ , డీ .ధనరాజ్ మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు ,



నేటి యువత ఆయన అడుగుజాడలలో నడవాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలోడి ధనరాజ్ యూత్ ప్రెసిడెంట్ ధనరాజ్ . మధుకర్. బాగప్ప.ఏవన్ గోల నర్సింలు. గోల సురేష్.హబ్రహం. మెషె. పి.లక్ష్యాన్. చింటూ . సంగన.ఈశ్వర్.కజమియా.ఉపరి వినయ్. జ్యోత్ . నాగప్ప పటేల్ తదితరులు తదితరులు పాల్గొన్నారు

## ఘర్ వాపస్ బీ జె పి నాయికలు

సంగారెడ్డి జిల్లా (ఎప్రిల్ 5) వుదయం దినపత్రిక జహీరాబాద్ మాజీ మంత్రివర్యులు హరీష్ రావు గారి సమక్షంలో బి.ఆర్.ఎస్ పార్టీలో చేరిన బిజెపి నాయకులు...మాజీ సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్..గుడిగరపల్లి భూమయ్యవిజేందర్ రెడ్డి మాజీ ఎంపిటిసి..సంతోష్ పాటిల్ ఝురాసంగంసుభాష్ రావు..

పలువురు నేతలు



## నేడు ఆవురాశిపల్లి గ్రామంలో నాటక ప్రదర్శన..

నాగర్ కర్నూల్ ఏప్రిల్ 05 (వుదయం ప్రతినిధి) శ్రీరామనవమి పండుగ సందర్భంగా జిల్లా లోని నాగర్ కర్నూల్ మండలం పరిధిలోని ఆవురేసిపల్లి గ్రామంలో ఆదివారం నాడు రాత్రి 8 గంటలకు రచ్చకట్ట దగ్గర జ్ఞాన వికాస భారతి,అవురాసిపల్లి గ్రామ కళాకారుల ఆధ్వర్యంలో శ్రీకృష్ణరాయబారం పాండవోద్యోగము పూర్తి నాటకము,చింతామణి మనీ, కాటిసీను నాటక ప్రదర్శించనున్నట్లు జ్ఞాన వికాస భారతి అధ్యక్షుడు సంజీవ గౌడ్ ప్రధాన కార్యదర్శి మర్యాద వెంకటయ్య వ్యవస్థాపక అధ్యక్షులు బ్రహ్మచారి లు తెలిపారు. ఈ ప్రాంత కళాకారులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. వివరాలకు 9493450524 లో సంప్రదించాలన్నారు.

## కీమ్యాతాండ ప్రజలతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్,

### పేదవాడి ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం తీసుకున్న ప్రతిష్టాత్మక నిర్ణయం సన్న బియ్యం పంపిణీ

నాగర్ కర్నూలు జిల్లా శాసన సభ్యులు కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్. నాగర్ కర్నూల్ ఏప్రిల్ 05 (వుదయం ప్రతినిధి) శనివారం జిల్లా లోని బిజినపల్లి మండలం కీమ్యాతాండ గ్రామంలో రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యం తో ప్రాథమిక పాఠశాల లో ఏర్పాటుచేసిన భోజన కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గ్రామస్తులతో కలిసి భోజనం చేశారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ%ా%.. పేదవాడి కడుపు నింపేందుకు ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక నిర్ణయం తీసుకుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్హత గల ప్రతి పేదవాడికి ఆరోగ్యకరమైన, రుచికరమైన ఆహారాన్ని అందించడంలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని, రేషన్ కార్డుదారులకు ఎలాంటి ఆర్థిక భారం లేకుండా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. జిల్లాలోని 558 రేషన్ షాపులలో 2,43,107 రేషన్ కార్డులు ఉన్నాయని,వాటికి 4946.455 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో 100 శాతం చౌక ధరల దుకాణాల ద్వారా అర్హత గల లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేసేందుకు చర్యలు చేపడుతున్నామని, ఈ కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. శాసన సభ్యులు కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, మాట్లాడుతూ%ా%. ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఉపయోగపడుతుందని , ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యం అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమని,పేద ప్రజలు ఆకలితో బాధపడకుండా పోషకాహారాన్ని పొందాలన్నదే ఈ పథక ప్రధాన ఉద్దేశమని వివరించారు. సన్న బియ్యం అమలులో ఎలాంటి ఇబ్బందులు లేని విధంగా చర్యలు తీసుకోవాలని, పంపిణీ వ్యవస్థలో ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కీమ్యాతాండ రేషన్ కార్డు లబ్ధిదారులు మాట్లాడుతూ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం, ఎమ్మెల్యే ,జిల్లా కలెక్టర్ తమతో భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఇంతకు ముందు కిరాణా దుకాణాలలో సన్న బియ్యం కొనుగోలు చేసేవారని, ఇప్పుడు ఖరీదు చేసే అవసరం లేకుండా ప్రభుత్వం ఉచితంగా సన్న బియ్యం అందిస్తుందని రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు .

## ఆదర్శప్రాయుడు బాబు జగ్జీవన్ రామ్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు టౌన్ ఏప్రిల్05(వుదయం ప్రతినిధి):

దార్శనికుడు, దేశంలో సమసమాజ స్థాపనకు కృషి చేసిన స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నేటి తరానికి ఆదర్శప్రాయుడని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.

బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని పురస్కరించుకొని శనివారం పటాన్చెరు పట్టణంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ప్రజలందరూ బాపూజీ అని ప్రేమగా పిలుచుకునే బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సంగ్రామం తో పాటు, తదనంతరం ఏర్పడిన ప్రభుత్వాలలో మంత్రిగా పనిచేసి ఉత్తమ పరిపాలనదక్షుడిగా ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. ప్రధానంగా దేశంలోని షెడ్యూలు కులాలు, అనగారిన బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని కొనియాడారు.

నేటితరం యువతరానికి, ప్రజాప్రతినిధులకు జగ్జీవన్ రామ్ ఆదర్శప్రాయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు కొమరగూడెం వెంకటేష్, రుద్రారం శంకర్, అఫ్జల్, దళిత సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్



# మార్కెట్ ట్రంఫట్

## దాదాపు రూ.10 లక్షల సంపద నష్టం

ట్రంప్ సుంకాలు అంతర్జాతీయంగా వాణిజ్య యుద్ధానికి దారి తీయవచ్చని, అమెరికాను ఆర్థిక మాంద్యంలోకి నెట్టవచ్చన్న భయాందోళనలతో ప్రపంచ దేశాల స్టాక్ మార్కెట్లు భారీ పతనాన్ని చవిచూశాయి. భారత ఈక్విటీ సూచీలూ ఇందుకు అతీతమేమీ కాదు. శుక్రవారం ట్రేడింగ్‌లో సెన్సెక్స్ ఒక దశలో 1,054.81 పాయింట్ల మేర క్షీణించి 75,240.55 వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని నమోదు చేసింది. చివరికి సూచీ 930.67 పాయింట్ల (1.22 శాతం) నష్టంతో 75,364.69 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 345.65 పాయింట్లు (1.49 శాతం) కోల్పోయి 22,904.45 వద్దకు జారుకుంది. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎల్ అండ్ టీ, ఇన్ఫోసిస్ వంటి మార్కెట్ దిగ్గజాలతో పాటు ఐటీ, మెటల్, ఫార్మా రంగ షేర్లలో ఇన్వెస్టర్లు పెద్ద ఎత్తున అమ్మకాలకు పాల్పడటం సూచీల భారీ నష్టాలకు కారణమైంది. ఈక్విటీ మదుపరుల సంపదగా భావించే బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.9.98 లక్షల కోట్లు తగ్గి రూ.403.34 లక్షల కోట్లకు (4.73 లక్షల కోట్ల డాలర్లు) పడిపోయింది. ఈ వారంలో సెన్సెక్స్ 2,050.23 పాయింట్లు (2.64 శాతం), నిఫ్టీ 614.8 పాయింట్లు (2.61 శాతం) కోల్పోయాయి. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 23 నష్టపోయాయి. టాటా స్టీల్ 8.59 శాతం క్షీణించి సూచీ టాప్ లూజర్‌గా మిగిలింది. టాటా మోటార్స్ 6.15 శాతం పతనమైంది. ఎల్ అండ్ టీ, అదానీ పోర్ట్స్ 4 శాతానికి పైగా.. ఇండ్‌సఇండ్ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా, హెచ్‌సీఎల్ టెక్, టీసీఎస్ 3 శాతానికి పైగా తగ్గాయి. ప్రధాన కంపెనీలతో పోలిస్తే చిన్న, మధ్య స్థాయి షేర్లలో మధ్యాహ్నం నుంచి అమ్మకాలు పోటెత్తాయి. దాంతో బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 3.08 శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 3.43 శాతం క్షీణించాయి. రంగాల వారీ సూచీలన్నీ నేలచూపు చూశాయి. అత్యధికంగా మెటల్ 6.34 శాతం నష్టపోగా.. క్యాపిటల్ గూడ్స్, ఆయిల్ అండ్ గ్యాస్, కమోడిటీస్, ఇండస్ట్రియల్స్, ఎనర్జీ, రియల్టీ, ఐటీ సూచీలు 3 శాతానికి పైగా తగ్గాయి. ఫారెక్స్ ట్రేడింగ్‌లో డాలర్‌తో రూపాయి మారకం విలువ 14 పైసలు క్షీణించి రూ.85.44 వద్ద ముగిసింది. ఈక్విటీ మార్కెట్లో నష్టాలు, విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల పెట్టుబడుల తరలింపు మన కరెన్సీకి గండికొట్టాయి. అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు భారీగా తగ్గాయి. బ్రెంట్ రకం క్రూడాయిల్ పీపా ధర ఒకదశలో 6.62 శాతం తగ్గి 65.50 డాలర్లకు దిగివచ్చింది. అంతర్జాతీయ వాణిజ్య అనిశ్చితి నేపథ్యంలో ఇంధన గిరాకీ తగ్గవచ్చన్న అంచనాలు ఇందుకు కారణమయ్యాయి. మన విదేశీ మారకం (ఫారెక్స్) నిల్వలు 5 నెలల గరిష్ఠ స్థాయికి పెరిగాయి. మార్చి 28తో ముగిసిన వారం నాటికి ఫారెక్స్ నిల్వలు మరో 659.6 కోట్ల డాలర్ల మేర పెరిగి మొత్తం 66,539.6 కోట్ల డాలర్లకు చేరాయని ఆర్‌బీఐ వెల్లడించింది. నిల్వలు పెరుగుతుండటం వరుసగా ఇది నాలుగోవారం. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో బాంబు పేల్చారు. వారి దేశంలోకి దిగుమతయ్యే ఔషధాలపైనా గతంలో ఎన్నడూ లేని విధంగా సుంకాలను త్వరలోనే విధిస్తామని తాజాగా ప్రకటించారు. ఈ నెల 2న సుంకాలు ప్రకటించిన సందర్భంలో ఔషధాలు, సెమీకండక్టర్లకు మినహాయింపునిచ్చిన పెద్దన్న.. ఆకస్మికంగా యూటర్న్ తీసుకోవడం ఈ రెండు ఇండస్ట్రీల వర్గాలను విస్మయానికి గురిచేసింది.






# ఆర్బీఐ మూడు సార్లు

## వడ్డీ రేట్లను తగ్గిస్తుందా?

ఫిబ్రవరిలో విడుదలైన కేంద్ర బ్యాంకు అంచనా ప్రకారం.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారతదేశ ఆర్థిక వ్యవస్థ 6.7% వృద్ధి చెందుతుందని అంచనా. ఈ సంవత్సరం ద్రవ్యోల్బణం సగటున 4.2% ఉంటుందని అంచనా. దీని వలన ఆర్‌బిఐ రేట్లను తగ్గించే అవకాశం ఉంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన సుంకాల కారణంగా భారతదేశ ఆర్థిక వృద్ధి అవకాశాలు తగ్గవచ్చని సిటీ బ్యాంక్ ఆర్థికవేత్తలు అంటున్నారు. దీనిని ఎదుర్కోవడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ సంవత్సరం వడ్డీ రేట్లను మూడుసార్లు తగ్గించడం ద్వారా 75 బేసిస్ పాయింట్లు తగ్గించవచ్చు. దీనితో పాటు, ఈ సంవత్సరానికి వడ్డీ రేట్లలో మొత్తం 100 బేసిస్ పాయింట్ల తగ్గింపును సిటీ అంచనా వేసింది. సిటీ ఈ అంచనా జేపీ మోర్గాన్, నోమురా అంచనాలకు అనుగుణంగా ఉంది. అమెరికా విధించిన 27% సుంకం 2025-26లో భారతదేశ జిడిపి వృద్ధిని దాదాపు 40 బేసిస్ పాయింట్లు తగ్గించవచ్చని సిటీకి చీఫ్ ఇండియా ఎకనామిస్ట్ సమీరాన్ చక్రవర్తి ఒక నివేదికలో అంచనా వేశారు. దీనితో పాటు, ఈ సంవత్సరం ఆర్‌బిఐ వడ్డీ రేట్లను మొత్తం 100 బేసిస్ పాయింట్లు తగ్గించవచ్చని అంచనా వేశారు. ఫిబ్రవరిలో రిజర్వ్ బ్యాంక్ రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ఈ విధంగా ఇప్పుడు 75 బేసిస్ పాయింట్ల కోత అంచనా. ఈ సుంకాల కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి వెళితే, అది భారతదేశ ఎగుమతులపై పెద్ద ప్రతికూల ప్రభావాన్ని చూపే అవకాశం ఉందని చక్రవర్తి అంటున్నారు. దీనితో పాటు సుంకాల కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో తలెత్తే అనిశ్చితి ప్రైవేట్ పెట్టుబడుల ఉద్దేశాలను బలహీనపరుస్తోందని ఆయన అన్నారు. ఫిబ్రవరిలో విడుదలైన కేంద్ర బ్యాంకు అంచనా ప్రకారం.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారతదేశ ఆర్థిక వ్యవస్థ 6.7% వృద్ధి చెందుతుందని అంచనా. ఈ సంవత్సరం ద్రవ్యోల్బణం సగటున 4.2% ఉంటుందని అంచనా. దీని వలన ఆర్‌బిఐ రేట్లను తగ్గించే అవకాశం ఉంది. ఆర్‌బిఐ రేటు నిర్ణయ కమిటీ వచ్చే వారం సమావేశమవుతుంది. నిర్ణయం ఏప్రిల్ 9న ప్రకటించనుంది. అదే సమయంలో రాయిటర్స్ ఆర్థికవేత్తలపై నిర్వహించిన సర్వేలో రిజర్వ్ బ్యాంక్ ఏప్రిల్ 9న జరిగే సమావేశంలో వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గించవచ్చని వెల్లడించింది.

# గోల్డెన్ రూ. 56 వేలకు దిగిరానుందా.?



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్స్ బాదుడుతో అటు స్టాక్ మార్కెట్లు.. ఇటు ఎల్లో మెటల్స్.. మరోవైపు క్రూడ్ ఆయిల్ లాంటివి అన్ని కూడా అతలాకుతలం అవుతున్నాయి. యూఎస్ స్టాక్ మార్కెట్లతో పాటు మన దేశీయ మార్కెట్లు కూడా భారీ స్థాయిలో పతనం కాగా.. ఇప్పుడు బంగారం వంతు వచ్చింది. ఒక్క రోజులోనే 24 క్యారెట్ల బంగారం ధర రూ. 1750 మేరకు తగ్గింది. అటు 22 క్యారెట్ల బంగారం కూడా రూ. 1610 మేరకు తగ్గుదల కనిపిస్తోంది. అలాగే బిజినెస్ ఎనలిస్టులు రాబోయే రోజుల్లో 40 శాతం మేరకు తగ్గి.. బంగారం ధరలు రూ. 56 వేలకు దిగే ఛాన్స్ ఉందని అంటున్నారు. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ. 83,990గా ఉండగా.. 24 క్యారెట్ల బంగారం ధర రూ. 91,630గా ఉంది.

ఇక బంగాలురు, చెన్నై, ముంబై, కేరళలో కూడా ఇదే ధర కొనసాగుతోంది. ఇక ఢిల్లీలో 22 క్యారెట్ల బంగారం ధర రూ. 84,140గా.. 24 క్యారెట్ల బంగారం ధర రూ. 91,780గా కొనసాగుతోంది. వెండి ధరలు కూడా బంగారం బాటలో పయణిస్తున్నాయి.

వరుసగా మూడు రోజుల్లో సుమారు రూ. 6100 మేరకు తగ్గింది వెండి ధర. లక్షల్లో కొనసాగిన వెండి ధరలు ఇప్పుడు రూ. 98,900కి చేరింది. హైదరాబాద్‌లో ప్రస్తుతం కేజీ వెండి ధర రూ. 1,07,900గా ఉంది. కేరళ, చెన్నైలోనూ ఇదే ధర కొనసాగుతోంది. ఇక ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, బెంగళూరులో కేజీ వెండి ధర రూ. 98,900గా నమోదైంది.

# నూతన ఎగ్జిమ్ నిబంధనలు ప్రకటించిన ఆర్‌బీఐ




వ్యాపార సౌలభ్యాన్ని ప్రోత్సహించే చర్య ల్లో భాగంగా విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టం (ఫెమా)-1999 పరిధిలో ఎగుమతి, దిగుమతి లావాదేవీలకు సంబంధించి సవరించిన ముసాయిదా నిబంధనలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ప్రతిపాదించింది. ఈ సవరించిన ముసాయిదా నిబంధనల ప్రకారం ఎగుమతిదారుకు గడువు తేదీ ముగిసిన రెండేళ్ల తర్వాత కూడా బకాయి సొమ్ము అందకపోయినా, అలా తాను అందుకోవాల్సిన సంచిత బకాయి రూ.25 కోట్లు దాటినా సంబంధిత ఎగుమతిదారుడు అడ్వాన్స్‌గా పూర్తి సొమ్ము చెల్లింపు లేదా వెనక్కి తీసుకోవడానికి వీలు లేని లెటర్ ఆఫ్ క్రెడిట్ హామీ పొందిన తర్వాత మాత్రమే మరిన్ని ఎగుమతులను ఆమోదించవచ్చు. అలాగే బంగారం, వెండి దిగుమతుల విషయంలో అధీకృత డీలర్ అడ్వాన్స్ చెల్లింపులు చేయడానికి ఇక ఏ మాత్రం అనుమతించరు. మరింతగా వ్యాపార సౌలభ్యం కల్పించడం లక్ష్యంగానే ఈ ముసాయిదా నిబంధనలు విడుదల చేసినట్టు ఆర్‌బీఐ తెలిపింది.

# చైనా స్టార్టప్‌ల తరహాలో ఆలోచించాలి



భారత స్టార్టప్ సంస్థలు ఆలోచనలు మారాలని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ అన్నారు. చైనా తరహాలో డీప్ టెక్ స్టార్టప్‌లపై దృష్టి పెట్టాలని సూచించారు. స్టార్టప్ మహాకుంబ్ కార్యక్రమంలో పియూష్ గోయల్ మాట్లాడుతూ.. దేశంలోని పలు స్టార్టప్ సంస్థలు ఫుడ్ డెలివరీ, బెట్టింగ్, ఫాంటసీ స్పోర్ట్స్ వంటి యాప్‌లపై ఎక్కువగా ఆలోచన చేస్తోన్నాయన్నారు. ఇలాంటి వాటి వల్ల దిగువ శ్రేణి కార్మికులు తయారై సంపన్నులు కాలు బయటపెట్టకుండా ఆహారం పొందగలుతున్నారన్నారు. మరోవైపు చైనా చైనా సంస్థలు ఎఐ, ఇవిలు, సెమీ కండక్టర్ల రంగాలను ఎంచుకుంటున్నాయన్నారు. భారత్‌లో 1000 డీప్ టెక్ స్టార్టప్‌లు మాత్రమే ఉండటం ఆందోళనకరమన్నారు. ఇక్కడి యువతరం రూ.25 లక్షలు, రూ.50 లక్షలకు తమ గొప్ప ఆలోచనలను విదేశీ కంపెనీలకు అమ్మేసుకుంటున్నారన్నారు. మంత్రి పీయూష్ గోయల్ వ్యాఖ్యలపై జెప్టో సిఇఓ అదిత్ పలిచా తీవ్రంగా స్పందించారు. విమర్శించడం తేలిక అంటూ వ్యాఖ్యానించారు. భారత స్టార్టప్‌లను తక్కువ చేయొద్దని, డీప్‌టెక్ సంస్థల వృద్ధి కోసం ప్రభుత్వం ఎలాంటి సహాయం అందిస్తోందని తెలుపాలని ఇన్ఫోసిస్ మాజీ సిఎఫ్ఓ మోహన్‌దాస్ పారు ప్రశ్నించారు.

# శ్రీ రామ నవమి - లోక కళ్యాణ కలిమి

హిందూ క్యాలెండర్ వివరణ ప్రకారం త్రేతా యుగంలో చైత్రమాసంలో శుక్ల పక్షం నవమి తిథి పుణ్య గడియల్లో, అనగా 06 ఏప్రిల్ 2025న మధ్యాహ్న వేళల్లో అయోధ్యలో శ్రీ రాముడు జన్మించడం జరిగిన శుభ సందర్భంగా “రామ నవమి” పర్వదినాన్ని వైభవంగా, భక్తి ప్రపత్తులతో నిర్వహించుకోవడం అనాదిగా ఆచరించబడుతున్నది. అయోధ్య పదానికి అర్థంగా ‘అ’ అనగా ‘లేదు’అని, ‘యోధ్య’అనగా ‘సంఘర్షణ’ అని, ‘సంఘర్షణలు లేని ప్రదేశం’ అని అర్థం చేసుకుంటున్నాం. ఈ రోజున పవిత్ర భావనలతో సీతారాముల మందిరాలకు వెళ్లి పూజలు చేయడం, స్వామి వాకదరి దీవెనలు పొందడం, భజనలు-కీర్తనలు పాడడం, సీతా రాముల కళ్యాణ వేడుకలు నిర్వహించడం, హనుమ, లక్ష్మణ సీతా సమేత రామచంద్ర స్వామి ఉత్సవ విగ్రహాలతో ఊరు వాడ ఊరేగింపులు నిర్వహించడం చూస్తూ ఉన్నాం.శ్రీ విష్ణువు లేదా శ్రీ కృష్ణుడు మరో మానవ అవతారంగా శ్రీ రాముడిగా భువిపైకి రావడం, తన జీవనశైలిగా పాటు విలువలకు కట్టుబడి జీవితాన్ని సుసంపన్నం చేసుకోవడం ద్వారా మానవాళికి సరైన జీవన విధానాలను బోధించడం జరిగింది. శ్రీ రామ నవమి పర్వదినం : శ్రీ రామ నవమికి ముందు నవరాత్రులను ‘చైతన్య నవరాత్రులు’గా భక్తి శ్రద్ధలతో పాటించడం, రాముడి జన్మ స్థలమైన అయోధ్యలో ప్రధాన వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతున్నది. అయోధ్యతో పాటు భద్రాచలం, రామేశ్వరం లాంటి పలు ప్రధాన సీతారాముల దేవాలయాల్లో కూడా రామ నవమి వేడుకలు అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించడం, లక్షల్లో భక్తులు దర్శనాలకు క్యూ కట్టడం చూస్తున్నాం. మర్యాద పురుషోత్తముడిగా శ్రీ రాముడు మానవ రూపంలో దైవంగా మానవీయ విలువలను తను ఆచరించి మనకు సనాతన ధర్మాలను బోధించడం జరుగుతున్నది. శ్రీ రాముడి జీవితం ‘మంచి’ లేదా సన్మార్గం’కు ప్రతిరూపంగా, రావణుడి జీవితం ‘చెడు’ లేదా ‘దుర్మార్గం’ ప్రతిబింబించే విధంగా ఉండడం, రాముడి జీవితం ‘చెడు పై మంచి విజయం’గా మనకు మార్గనిర్దేశనం చేస్తున్నది. రావణుడిపై రాముడి విజయం అమానవీయతపై మానవీయ విలువల విజయంగా కూడా భావిస్తున్నాం. రామ, సీత, దశరథ్, హనుమ, కౌసల్య పాత్రల వైశిష్ట్యం: శ్రీ రాముడి తండ్రి ‘దశరథ్ (దశ బీ రథ్ = పది రథాలు) అనగా సుసంపన్న జీవితాలకు పది ఇంద్రియాలను సూచిస్తున్నది. వీటిలో ఐదు కర్మేంద్రియాలు (మాట లేదా నోరు, చేతులు, కాళు,, విసర్జన కేంద్రాలు, సంతోనోత్పత్తి కేంద్రాలు), మరో ఐదు జ్ఞానేంద్రియాలు (చూపు, వాసన, వినికిడి, రుచి, స్పర్శ) అని తెలుసుకుంటూ, సమతుల జీవన గమనానికి ఈ పది ఇంద్రియాలను నియంత్రించుకోవడం నేర్చుకోవాలని సూచిస్తున్నది. రాముడి తల్లి ‘కౌసల్య’ అనగా ‘అద్భుత నైపుణ్యాలు లేదా కౌశలాలు కలిగిన వారు’ అని అర్థం చేసుకోవాలి. కౌసల్య బోధనలతో రాముడు అద్వితీయ జీవన కౌశలాలను నేర్చుకున్నట్లు తెలుసుకోవాలి. రాముడిని ‘ఆత్మ’ లేదా ‘సోల్’గా, సీతను ‘మనస్సు’గా, హనుమను ‘భక్తి, క్రమశిక్షణ, స్వయం-అవగాహన’గా, రావణుడిని ‘గర్వం’కి రూపమని భావిస్తారు. ఆత్మను మనస్సుతో ఏకం చేయడానికి (రాముడిలో సీతను ఏకం చేయడం) భక్తికి కట్టుబడిన హనుమ సహాయంతో రామణుడి అతి గర్వానికి తగు శాస్తి జరగడం, సీతారాములు ఇద్దరు ఒకటి కావడం జరిగింది. సత్య యుగం నుంచి కలియుగం వరకు.. :

కాల చక్రంలో సత్య యుగంలో దేవుళ్లు, రాక్షసుల మధ్య యుద్ధాలు జరగడం, త్రేతాయుగంలో రెండు మహారాజ్యాల మధ్య పోరాటం జరగడం, ఆదర్శ రాముడి చేతుల్లో అనైతిక రామణుడి మరణం సంభవించడం చూసాం. ద్వాపరయుగంలో జగన్నాథుడి దర్శకత్వంలో ఒకే కుటుంబానికి చెందిన రెండు (పాండవులు, కౌరవులు) సోదర సమూహాల మధ్య యుద్ధం జరిగి దుర్మార్గపు ఆలోచనలపై సన్మార్గపు సదాలోచనలు గెలవడం జరిగింది. నేడు నడుస్తున్న కలియుగంలో వ్యక్తుల్లో గర్వం, దురాశ, అక్రమార్జన లాంటి దుర్గుణాలు మొలకెత్తి నిరంతరం అంతరంగాల్లో అంతర్యుద్ధం జరుగుతూ ఉన్నది. త్రేతాయుగంలో శ్రీ రామాయణం (రాముడి జీవన ప్రయాణం)లో బాల, అయోధ్య, అరణ్య, కిష్కింధ, సుందర, యుద్ధ, ఉత్తర అనబడే ఏడు కాండలు ఉన్నాయని, అందుకోని ప్రతి పాత్ర మానవజాతికి సన్మార్గాలను చూపుతున్నాయని మనకు తెలుసు.

ప్రపంచ మానవాళికి అందిన అరుదైన అపూర్వ జీవనశైలి శాశ్వత నిఘంటువులుగా ఇతిహాసాలుగా శ్రీమద్? రామాయణం, భారత భాగవతాలు అందించబడ్డాయి. ప్రతి ఒక్కరు దేవుడిపై భక్తి, శ్రద్ధలతో సత్యధర్మ, క్రమశిక్షణ, సహృదయాలనే సుగుణాలను కలిగి తమ జీవితాలను సుసంపన్నం చేసుకోవాలి, ఈ మార్గంలో శ్రీ రాముడు మనకు అదృశ్య చేయూతను ఇస్తున్నాడని నమ్ముతూ మన జీవనయానాలను కొనసాగిద్దాం, అశాంతికి తావు లేని ప్రపంచాన్ని నిర్మించుకుందాం.

# జాతీయం – అంతర్జాతీయం



## బాబు జగ్జీవన్‌రామ్ జయంతి మీరాకుమార్ సహా పలువురు నివాళులు

న్యూఢిల్లీ : భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్‌ది నేడు జయంతి. ఈ సందర్భంగా ఆయన కుమార్తె కాంగ్రెస్ నేత, మాజీ లోక్‌సభ స్పీకర్ మీరాకుమార్ శనివారం ఢిల్లీలోని సమతాస్థల్ (జగ్జీవన్ రామ్ మెమోరియల్ పార్క్)లో ఆయన స్మారక స్తూపానికి పూలమాల వేసి నివాళుర్పించారు. ఈ సందర్భంగా మీరా కుమార్ తన తండ్రి ఐక్యతా వారసత్వాన్ని ఆమె కొనియాడారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 'బాబుజీ గొప్ప వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి. దేశానికి అంకితభావంతో ఉండేవారు. ముఖ్యమైన విషయం ఏమిటంటే.. దేశంలో వికసిస్తున్న అనేక సంస్కృతులను ఏకం చేసే సామర్థ్యం ఆయనకు ఉంది. ఇది అద్భుతమైన సామర్థ్యం. దేశాన్ని ముందుకు తీసుకెళ్లే రాజకీయ నాయకులందరికీ ఈ గుణం ఉండటం అవసరం' అని ఆమె అన్నారు.కాగా, బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ ఆయనకు నివాళు లర్పించారు. బాబు జగ్జీవన్‌రామ్ తన జీవితాన్ని అణగారిన, దోపిడీకి గురైన దళితుల హక్కుల కోసం అంకితం చేశారు. ఆయన దళితుల హక్కుల్ని, వారి భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని, దేశ రాజ్యాంగ విలువల్ని బలోపేతం చేశారు. ఆయన ఆలోచనలు, పోరాటాలు ఎల్లప్పుడూ మనకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయి అని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. జగజ్జీవన్‌రామ్ దేశంలో సమానత్వం కోసం కృషి చేసిన గ్రేట్ ఛాంపియన్. బాబుజీ.. సమాజంలోని దోపిడికి గురైనవారు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం నిస్వార్థంగా పోరాడారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి ఆయన మరపురాని కృషి చేశారు అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎక్స్ పోస్టులో తెలిపారు. జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఖర్గే ఘనంగా నివాళులర్పించారు.

## క్రైస్తవులపై పెరుగుతున్న 'సంఘ్' దాడులు



సంఘ్ పరివార్, విశ్వహిందు శక్తులు ఆంధ్రప్రదేశ్‌లో కొంత కాలంగా క్రిస్టియన్లను లక్ష్యంగా చేసుకోవడానికి ప్రయత్నిస్తున్న సంగతి తెలిసిందే. గ్రామాల వారీగా చర్చిలు, క్రిస్టియన్ల వివరాలను సేకరించడానికి, వారికి వ్యతిరేకంగా ఇతరులను రెచ్చగొట్టడానికి సంఘ్ పరివార్ చేస్తున్న ప్రయత్నాలను ప్రజాశక్తి వెలుగులోకి తీసుకువచ్చింది. అయితే, మధ్యప్రదేశ్‌ను క్రైస్తవులపై దాడులకు ప్రయోగశాలగా సంఘ్ పరివార్ శక్తులు మార్చుకున్నాయని ఆ రాష్ట్ర సిపిఎం కార్యదర్శి జస్‌విందర్ సింగ్ చెప్పారు. ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ మధ్యప్రదేశ్‌లో సంఘ్ పరివార్ శక్తులు చెలరేగిపోతున్న తీరును వివరించారు. 'జబల్పూర్‌లో విహెచ్‌పి గుండాలు మలయాళీ క్రైస్తవ పూజారులపై దాడి చేశారు. ఇది మైనారిటీలపై గత కొన్నేళ్లుగా జరుగుతున్న అణచివేతలకు కొనసాగింపే. మధ్యప్రదేశ్‌లో సాధారణంగా ముస్లింలు సంఘ్ పరివార్ దాడులకు గురవుతుంటారు. అయితే ఆదివాసీ ప్రాంతాల్లో మాత్రం ఇప్పుడు క్రైస్తవులనే లక్ష్యంగా చేసుకుంటున్నారు.' అని ఆయన వివరించారు. ఈ దాడులకు వ్యతిరేకంగా చురుకుగా పోరాడుతున్నట్లు చెప్పారు. ' 2024 జనవరి 22న, ప్రధాని రామ్ మందిరాన్ని ప్రారంభించిన రోజే, జ్హాబువా జిల్లాలో చర్చ్‌ను సంఘ్ పరివార్ కూల్చివేసింది. గోడలపై "జై శ్రీరామ్" అని రాశారు. మరో చర్చ్‌పై కాషాయ జెండా ఎగురవేశారు. ఎప్పుడూ లేని విధంగా నర్మదా నదికి కుంభమేళా నిర్వహించిక్రైస్తవ చర్చ్‌లను ధ్వంసం చేశారు.' అని ఆయన తెలిపారు. 'దీని అర్థం ముస్లింలపై దాడులు జరగడం లేదని కాదు. వారిపై కూడా మరింత ప్రణాళికాబద్ధంగా జరుగుతున్నాయి. దురదృష్టకరమైన విషయం ఏమిటంటే, ఈ దాడులన్నింటికీ వెనుక పోలీసులుఉన్నారు. ఇటీవలే ఇండోర్ జిల్లాలోని మ్హౌ పట్టణంలో ఊరేగింపు సందర్భంగా ఒక మసీదు మీద దాడి జరిగింది. దాడిచేసినవారి పేర్లు ఇచ్చినా, ఎఫ్ఐఆర్‌లో "గుర్తు తెలియని వ్యక్తులు" అనే పేర్లతో నమోదు చేశారు. అదే సమయంలో, 13 మంది ముస్లిం యువకులపై అబద్ధపు కేసులు బనాయించి, వారి ఇళ్లు బుల్డోజర్లు పంపించి కూల్చేశారు. ఇన్ని దాడులు జరుగుతున్నా సిపిఎం తప్ప బాధితుల తరపున మరే పార్టీ మాట్లాడటం లేదని అన్నారు.

## పాపువా న్యూ గినియాలో భారీ భూకంపం..

పాపువా న్యూ గినియాలో భారీ భూకంపం సంభవించింది. శనివారం ఉదయం (స్థానిక సమయం) పాపువా న్యూ గినియాలో 6.9 తీవ్రతతో భూ ప్రకంపనలు సంభవించినట్లు యుఎస్ జియోలాజికల్ సర్వే ప్రకటించింది. పసిఫిక్ ద్వీప దేశమైన అలిస్ ద్వీపానికి 10 కిలోమీటర్ల (6 మైళ్ళు) లోతులో ఈ భూకంపం సంభవించిందని తెలిపింది. ఇది న్యూ బ్రిటన్ ద్వీపంలోని కింబే పట్టణానికి తూర్పున 194 కి.మీ (120 మైళ్ళు) దూరంలో ఆఫ్‌షోర్‌లో ఏర్పడినట్లు పేర్కొంది. భూకంపం వచ్చిన వెంటనే పసిఫిక్ సునామీ హెచ్చరిక కేంద్రం సునామీ హెచ్చరిక జారీ చేయగా,
తరువాత ఉపసంహరించుకుంది. భూకంపం కారణంగా పాపువా న్యూ గినియా తీరప్రాంతంలోని కొన్ని ప్రాంతాలలో 1 నుండి 3 మీటర్ల ఎత్తులో అలలు ఎగసిపడతాయని భావించారు. భూ ప్రకంపనల వల్ల ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని అధికారులు పేర్కొన్నారు.

## అమెరికా నుంచి ఇప్పటి వరకు 682 మంది భారతీయుల బహిష్కరణ

అమెరికా నుంచి జనవరి మొదలు ఇప్పటి వరకు మొత్తం 682 మంది భారతీయులు బహిష్కరణకు గురయ్యారు. వారిలో చాలా మంది అక్రమంగా అమెరికాలోకి చొరబడినవారే. ఈ విషయాన్ని ప్రభుత్వం శుక్రవారం పార్లమెంటుకు తెలిపింది. బహిష్కరణ, చట్టబద్ధ చర్యలు, అమెరికాలో సరైన దస్తావేజులు లేని హోదా వంటి సమస్యలు ఎదుర్కొంటున్న భారతీయ పౌరులకు మద్దతు ఇస్తున్నామని, తగు చర్యలు చేపడుతున్నామని విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ లోక్‌సభకు తెలిపారు. 2025 జనవరి నుంచి ఇప్పటి వరకు అమెరికా నుంచి 682 మంది భారతీయులను డిపోర్ట్ చేశారని ఆయన ఓ ప్రశ్నకు రాతపూర్వకంగా సమాధానం ఇచ్చారు. భారత ప్రభుత్వం, అమెరికా ప్రభుత్వంతో సహకరిస్తోందని కూడా ఆయన తెలిపారు. మరో ప్రశ్నకు సమాధానంగా ఎంత మంది భారతీయులు అక్రమంగా అమెరికాలోకి ప్రవేశించారన్న డేటాగానీ, ఏ రూట్‌లో వారు చొరబడిందన్న విషయం కానీ ప్రభుత్వం వద్ద లేదని ఆయన స్పష్టం చేశారు.



## సింగపూర్‌లో భారత సంతతి మహిళకు 'సాంస్కృతిక వారసత్వ అవార్డు'

సింగపూర్‌కు చెందిన భారత సంతతికి చెందిన కళాకారిణి విజయలక్ష్మి మోహన్, సింగపూర్ సమాజానికి, యువతరానికి తమ సాంస్కృతిక వారసత్వం, నైపుణ్యాలు, సంప్రదాయాలను ప్రోత్సహించి, అందించినందుకు గాను 'సాంస్కృతిక వారసత్వ అవార్డు'ను అందుకున్నారు. ఆమె సహా మొత్తం ఐదుగురికి ఈ అవార్డు దక్కింది. సింగపూర్ సంస్కృతి, సమాజం, యువ శాఖ మంత్రి ఎడ్విన్ టోంగ్ శుక్రవారం నేషనల్ గ్యాలరీ సింగపూర్‌లో అవార్డును ప్రదానం చేశారు. 66 ఏళ్ల విజయలక్ష్మి మోహన్ తిరుచ్చికి చెందిన 5000 ఏళ్ల నాటి ముగ్గు(రంగోలి)ను సుష్మ, రేఖాగణిత(సిమ్మెట్రికల్ అండ్ జామెట్రికల్) షేపులో వేసి మెప్పించి అవార్డును అందుకున్నారు. తమిళనాడు తిరుచ్చిలో పుట్టిపెరిగిన ఆమె తన తల్లి నుంచి ప్రతి రోజు ఉదయం వాకిట్లో ముగ్గులు వేయడం నేర్చుకుంది. తమిళనాడులో తెల్ల సున్నపు పొడితో ముగ్గు(కోలం) వేస్తుంటామని ఆమె తెలిపారు. ఆ ముగ్గులు కూడా ఓ పద్ధతి ప్రకారం రేఖాగణితం రీతిలో వేస్తుంటామని ఆమె అన్నట్లు 'ద స్ట్రెయిట్స్ టైమ్స్' పేర్కొంది. విజయలక్ష్మి మోహన్ 1992లో సింగపూర్ వెళ్లారు. తర్వాత 2005లో అక్కడి పౌరసత్వం పొందారు. ఆమె ప్రతి రోజు ఉదయం 6.30 గంటలకు తన ఇంటి వాకిట బియ్యపు పొడితో ముగ్గులు(రంగోలి) వేస్తుంటారు. ఆమెకు అవార్డు కింద 5000 సింగపూర్ డాలర్ల బహుమానం, దాంతోపాటు 20000 సింగపూర్ డాలర్లు ప్రాజెక్ట్ గ్రాంట్‌గా పొందేందుకు అర్హత పొందారు.

## పృథ్వీరాజ్ సుకుమారన్‌కి ఐటి శాఖ నోటీసులు

కొచ్చి: ఎల్2. ఎంపురాన్ చిత్రంపై కేంద్ర ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలు కొనసాగుతున్నాయి. గుజరాత్‌లో ముస్లింలను లక్ష్యంగా చేసుకుని సంఘ్ పరివార్ గూండాలు సాగించిన నరమేధాన్ని కళ్లకు కట్టేలా చూపడంతో చిత్ర బృందంపై కన్నెర్ర చేసింది. తాజాగా నటుడు, చిత్ర దర్శకుడు పృథ్వీరాజ్ సుకుమారన్‌కి ఐటి శాఖ నోటీసులు జారి చేసినట్లు సమాచారం. ఆయన సహ నిర్మాతగా వ్యవహరించిన సినిమాలకు సంబంధించి వివరణ కోరింది. ఏప్రిల్ నెలాఖరులోపు వివరణనివ్వాలని ఆదేశించింది. 2022 డిసెంబర్‌లో మలయాళ చిత్ర పరిశ్రమలో కొంతమంది వ్యక్తులపై ఐటి దాడులు నిర్వహించింది.

ఐటి శాఖ ఇచ్చిన తాజా నోటీసు అనుమానిత పన్ను ఎగవేతకు సంబంధించిన దర్యాప్తుకు కొనసాగింపుగా తెలుస్తోంది. ఆ చిత్ర నిర్మాతల్లో ఒకరు, కేరళ వ్యాపారవేత్త గోకులం గోపాలన్ నివాసం, కార్యాలయంలో శుక్రవారం ఈడి దాడులు చేపట్టిన సంగతి తెలిసిందే. ఆయనకు చెందిన గోపాలన్ చిట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌పై విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టం (ఎఫ్ఇఎంఎ) నిబంధనల కింద ఇడి అధికారులు కేసు నమోదు చేశారు.

## సైనిక శిబిరాన్ని సందర్శించిన కిమ్‌జోంగ్ ఉన్



పోంగ్యాంగ్ : ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ సైనిక శిబిరాన్ని సందర్శించినట్లు స్థానిక మీడియా కొరియన్ సెంట్రల్ న్యూస్ (కెసిఎన్ఎ) శనివారం తెలిపింది. కొరియన్ పీపుల్స్ ఆర్మీకి చెందిన ప్రత్యేక ఆపరేషన్ యూనిట్ల సైనికశిక్షణా శిబిరాన్ని శుక్రవారం సందర్శించినట్లు నివేదించింది. శిక్షణలో భాగంగా వివిధ ప్రత్యేక ఆపరేషన్ యూనిట్ల సైనికులు నిర్వహించిన సాధారణ వ్యూహాత్మక శిక్షణ, చిన్న ఆయుధాల పోటీలను వీక్షించారని పేర్కొంది. ప్రత్యేక ఆపరేషన్ దళాలను బలోపేతం చేయడం ప్రస్తుత సైనిక వ్యూహంలో కీలక భాగమని కిమ్ పేర్కొన్నట్లు కెసిఎన్ఎ తెలిపింది. ప్రత్యేక ఆపరేషన్ యూనిట్లకు కొత్తగా సరఫరా చేయనున్న స్నిపర్ రైఫిల్స్‌ను కిమ్ పరీక్షించారు. స్నిపర్ రైఫిల్స్‌ను పరిక్షిస్తున్న దృశ్యాలను మీడియా విడుదల చేసింది. దేశీయంగా అభివృద్ధి చేసిన స్నిపర్ రైఫిల్ పనితీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేసినట్లు వెల్లడించింది.

## దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్‌పై వేటు



సియోల్: అభిశంసనకు గురైన దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌ను ఆ పదవి నుంచి తొలగిస్తూ ఆ దేశ రాజ్యాంగ ధర్మాసనం తీర్పు ఇచ్చింది. గత ఏడాది డిసెంబర్‌లో మార్షియల్ చట్టాన్ని ప్రయోగించినందుకు యూన్ సుక్ యోల్‌కు వ్యతిరేకంగా నిరసనలు వెల్లువెత్తాయి. ఆయనపై పార్లమెంట్‌లో అభిశంసన జరిగింది. అభిశంసనలో ఓడిన యూన్‌ను ఆఫీసు నుంచి తప్పిస్తూ రాజ్యాంగ కోర్టు శుక్రవారం ఆదేశాలు ఇచ్చింది. రాజ్యాంగ కోర్టు తాత్కాలిక చీఫ్ మూన్ యంగ్ బే ఇచ్చిన ఆదేశాలను జాతీయ టివిలో ప్రసారం చేశారు. దీంతో ప్రజలు సంబరాల్లో తేలారు. యూన్‌పై అభిశంసనను 8 మంది సభ్యులున్న రాజ్యాంగ కోర్టు బెంచ్ సమర్థించింది. యూన్ సుక్ యోల్ రాజ్యాంగాన్ని ఉల్లంఘించి మార్షియల్ చట్టాన్ని విధించినట్లు మూన్ తెలిపారు. అభిశంసనకు గురైన వెంటనే యూన్ సుక్ యోల్‌ను జైలుకు తరలించారు. గత నెలలో జైలు నుంచి విడుదలయ్యారు. సియోల్‌లోని ఒక కోర్టు యూన్ అరెస్టును రద్దు చేసిన నేపథ్యంలో ఆయనకు నిర్బంధం నుంచి విముక్తి లభించింది. గత డిసెంబరులో సైనిక పాలన విధిస్తూ యూన్ వెలువరించిన ఆదేశాలు దక్షిణ కొరియాలో పెను సంక్షోభాన్ని సృష్టించిన సంగతి తెలిసిందే.

## యూనస్‌తో మోడీ భేటీ



బంగ్లాదేశ్‌లో హిందువులతో సహా మైనారిటీలపై దాడులు జరగడం భారత్‌కు ఆందోళన కలిగిస్తోందని, ఈ అరాచకాలపై సమగ్రంగా దర్యాప్తు జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బంగ్లాదేశ్ చీఫ్ అడ్వయిజర్ మహమ్మద్‌యూనస్‌తో భారత ప్రధాని నరేంద్రమోడీ ప్రస్తావించారు. బాధితులకు బంగ్లాదేశ్ ప్రభుత్వం భద్రత కల్పిస్తుందన్న నమ్మకంతో ఉన్నామని ప్రధాని మోడీ ఆశాభావం వ్యక్తం చేశారు. బిమ్‌స్టెక్ సదస్సు సందర్భంగా ఇరువురు నేతలు శుక్రవారం భేటీ అయ్యారు. గత ఏడాది ఆగస్టులో అప్పటి బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా పదవి నుంచి వైదొలగి దేశం విడిచివెళ్లిన తరువాత భారత్, బంగ్లాదేశ్ నేతల మధ్య భేటీ జరగడం ఇదే మొదటిసారి. యూనస్‌తో మోడీ భేటీ తరువాత విదేశాంగ కార్యదర్శి విక్రం మిస్రీ ఈ వివరాలు తెలియజేశారు. సుస్థిర, ప్రగతిశీల, ప్రశాంత, ప్రజాస్వామ్య బంగ్లాదేశ్‌కు తమ మద్దతు ఉంటుందని ప్రజలే కేంద్రంగా ఉండే సంబంధాలకు భారత్ ప్రాధాన్యం ఇస్తుందని మోడీ పేర్కొనట్టు చెప్పారు. '' బంగ్లాదేశ్‌తో సానుకూల, నిర్మాణాత్మక సంబంధాలను భారత్ కోరుకుంటోందని ప్రధాని తెలియజేశారు. సరిహద్దుల్లో అక్రమ వలసలను నియంత్రించాలని కోరారు. సరిహద్దు భద్రత, సుస్థిరత కాపాడేందుకు చొరబాట్లను అడ్డుకోవాలని కోరారు" అని మిస్రీ తెలిపారు. .

## రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోరిన ముస్లిం లా బోర్డ్




న్యూఢిల్లీ : పార్లమెంట్ ఆమోదించిన వక్ఫ్ సవరణ బిల్లుపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేసేందుకు ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ (ఎఐఎంపిఎల్‌బి) రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోరింది. ఎఐఎంపిఎల్‌బి బోర్డ్ జనరల్ సెక్రటరీ మౌలానా ఫజ్లూర్ రహీమ్ ముజద్దాది రాష్ట్రపతికి రాసిన లేఖలోని వివరాలను బోర్డ్ ప్రతినిధి ఎస్.క్యూ.ఆర్.ఇలియాస్ శుక్రవారం రాత్రి మీడియాకు విడుదల చేశారు. ఈ బిల్లు పూర్తిగా 'రాజ్యాంగ విరుద్ధం' మరియు 'దేశంలోని ముస్లింలపై దాడి'గా పేర్కొన్నారు. వక్ఫ్ సవరణ బిల్లులో మతపరమైన, ధార్మిక కార్యకలాపాలలో చారిత్రాత్మకంగా కీలకంగా వ్యవహరించే వక్ఫ్ సంస్థ నిర్వహణ మరియు స్వయంప్రతిపత్తిని ప్రభావితం చేసే పలు మార్పులు ఉన్నాయని లేఖలో పేర్కొన్నారు. వక్ఫ్ బిల్లు ముస్లింల ప్రాథమిక హక్కులను ఉల్లంఘిస్తోందని, భారత రాజ్యాంగం హామీ ఇచ్చిన మత స్వేచ్ఛ, సమానత్వం, మతసంస్థల రక్షణకు సంబంధించి ఈ చట్టంలోని నిబంధనలు విరుద్ధంగా ఉన్నందున పున:పరిశీలించాల్సిన అవసరం ఉందని తాము విశ్వశిస్తున్నామని ఎఐఎంపిఎల్‌బి ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు. ఇటీవల ఆమోదించిన బిల్లు, దేశవ్యాప్తంగా ముస్లిం కమ్యూనిటీపై దాని ప్రభావాల గురించి ఆందోళనను వ్యక్తం చేయనున్నట్లు తెలిపారు. ఈ బిల్లు ఆమోదం పొందడం ప్రజాస్వామ్యంలో చీకటి అధ్యాయంగా సూచిస్తుందని అన్నారు. అధికారం మత్తులో ఉన్న పాలక బిజెపి తన పరిమితులను దాటుతోందని, తప్పులను, వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి దేశంలో మతవిద్వేషాన్ని ప్రోత్సహిస్తోంది. వక్ఫ్ సవరణ బిల్లు కూడా అందులో భాగమని, ఈ బిల్లు ఆమోదయోగ్యం కాదని అన్నారు.

## లారీని ఢీకొట్టిన మినీ బస్సు ఐదుగురు మృతి

కలబురగి : రోడ్డుపై ఆగి ఉన్న లారీని మినీ బస్సు ఢీకొట్టడంతో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు మృతి చెందిన ఘటన శనివారం తెల్లవారుజామున కలబురగి జిల్లా జీవర్గి సమీపంలో జరిగింది. ఈ ప్రమాదంలో 11 మందికి తీవ్రగాయాలయ్యాయి. బాగల్‌కోట్ నుండి గుల్బర్గాలో ఉన్న ఖ్వాజా బండా నవాజ్ దర్గాకు వెళుతుండగా ఈ దుర్ఘటన జరిగింది. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకున్నారు. మృతులు మెహబూబ్ గడ్డంకేరి (52), వాజిద్ మహబూబ్ (2), మెహబూబి ఉస్మాన్‌సాబ్ (53), ప్రియాంక మంజునాథ్ (13), మహబూబ్ ఉస్మాన్‌సాబ్ (29)గా గుర్తించారు. తీవ్రగాయాలపాలైన వారందరినీ వెంటనే కలబురగిలోని ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే మరణించగా, మరొకరిని ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందారని పోలీసులు వెల్లడించారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ అడ్డూర్ శ్రీనివాసులు, అదనపు ఎస్పీ మహేష్ మేఘన్నవర్, డిప్యూటీ ఎస్.పి. లోకేశ్వర్, సీపీఐ రాజేసాబ్ నదాఫ్ లు సంఘటనా స్థలాన్ని సందర్శించారు. ఈ ఘటనపై నెలోగి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.

# చక్కని ఆరోగ్యం


## థైరాయిడ్ మందులు మానేస్తున్నారా..

థైరాయిడ్ మందులు మధ్యలో మానేస్తే మీ శరీరంలో థైరాయిడ్ హార్మోన్ స్థాయిలు తగ్గిపోతాయి. ప్రత్యేకించి మీకు హైపోథైరాయిడిజం ఉంటే అది మరిన్ని అనర్థాలకు దారి తీస్తుంది. మీ శరీరం అవసరమైన థైరాయిడ్ హార్మోన్‌ను ఉత్పత్తి చేయదు. ఇలా ఉన్నట్టుండి థైరాయిడ్ మందులు ఆపేయడం అంత మంచిది కాదని నిపుణులు అంటున్నారు. ఒక వేళ మీకు ఇప్పటికే థైరాయిడ్, హైపో థైరాయిడిజం ఉండి మీరు గనకు మందులు మానేస్తే మీలో దీనికి సంబంధించిన లక్షణాలు మరింత ఎక్కువవుతాయి. ఉదాహరణకు ఎప్పుడూ అలిసిపోయినట్టుగా, శక్తి లేనట్లు అనిపించడం. బరువు పెరగడం, చలిని తట్టుకోలేకపోవడం, మలబద్ధకం, జుట్టు రాలిపోవడం, కండరాలు బలహీనంగా అవ్వడం కొన్నిసార్లు డిప్రెషన్ లక్షణాలు కనిపించడం వంటివి కనిపిస్తాయి. అంతేకాదు గుండె వేగంగా కొట్టుకోవడం, గొంతు బొంగురుపోవడం, రుతుక్రమంలో మార్పులు, ముఖం కాళ్లు చేతుల్లో వాపులు ఇవన్నీ హైపో థైరాయిడిజం లక్షణాలు. మొదటి వారంలో థైరాయిడ్ హార్మోన్ స్థాయిలు తగ్గడం ప్రారంభించినప్పుడు కొంతమందికి తేలికపాటి అలసట, నీరసం వంటి లక్షణాలు కనిపించవచ్చు. అదే ఒక నాలుగు వారాల పాటు మందులు వేసుకోవడం మానేస్తే.. ఈ లక్షణాలు మరింత



ముదిరి ఇబ్బంది పెడతాయి. థైరాయిడ్ మందులు మానేయడం వల్ల జీవక్రియ మందగిస్తుంది, దీని ఫలితంగా బరువు పెరగడం, చలికి సున్నితత్వం అలసట వస్తుంది. శరీరం తగినంత థైరాయిడ్ హార్మోన్లను తయారు చేయడంలో ఇబ్బంది పడుతోంది. ఔషధం అకస్మాత్తుగా ఆపివేసినప్పుడు, మానసిక స్థితిలో మార్పులు, నిరాశ మరియు శక్తి లేకపోవడం వంటి లక్షణాలు మళ్లీ కనిపించవచ్చు లేదా అధ్వాన్నంగా మారవచ్చు. ఆపడం వల్ల శక్తి హెచ్చుతగ్గులు, క్రమరహిత ఋతుస్రావం, జుట్టు రాలడం మరియు జీవక్రియ అసమతుల్యత వంటి తక్షణ పరిణామాలు ఉండవచ్చు. చికిత్స చేయని హైపోథైరాయిడిజం వల్ల గుండె జబ్బులు, బోలు ఎముకల వ్యాధి, వంధ్యత్వం మరియు అభిజ్ఞా క్షీణత ఎక్కువగా సంభవిస్తాయి. గర్భధారణ సమయంలో మందులు తీసుకోవడం మానేయడం వల్ల గర్భస్రావం, ముందస్తు జననం మరియు పుట్టుకతో వచ్చే అసాధారణతలు పెరిగే ప్రమాదం ఉంది. స్థిరమైన హార్మోన్ స్థాయిలను నిర్ధారించడానికి, థైరాయిడ్ మందులను ప్రతిరోజూ ఖాళీ కడుపుతో తీసుకోవాలి. హార్మోన్ల స్థిరత్వాన్ని కాపాడుకోవడానికి, ఆరోగ్య పరిస్థితిని బట్టి మోతాదు మారుతుంది మరియు క్రమం తప్పకుండా పర్యవేక్షించాల్సిన అవసరం ఉంది. రోగుల హార్మోన్ల స్థాయిలు స్థిరీకరించబడిన తర్వాత మరియు వారి లక్షణాలు తగ్గిన తర్వాత వారి మందులు తీసుకోవడం మానేయమని వైద్యుడు సలహా ఇవ్వాలి. క్రమం తప్పకుండా థైరాయిడ్ పనితీరును పరీక్షించడం వల్ల మందులు మానేయడం వల్ల కలిగే ఏవైనా ప్రతికూల ప్రభావాలను గుర్తించడంలో మరియు మార్పులను అంచనా వేయడంలో సహాయపడుతుంది. మందులు హఠాత్తుగా ఆపేయడం సాధారణంగా మంచిది కాదు. ఇది లక్షణాలు త్వరగా తీవ్రంగా తిరిగి రావడానికి దారితీస్తుంది. మీరు థైరాయిడ్ మందులు ఆపాలని ఆలోచిస్తుంటే, ముందుగా మీ వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం. వారు మీ పరిస్థితిని అంచనా వేస్తారు, మీరు ఆపడం సురక్షితమో కాదో నిర్ణయిస్తారు అవసరమైతే క్రమంగా ఎలా ఆపాలో మీకు మార్గనిర్దేశం చేస్తారు. కొన్ని సందర్భాల్లో, తాత్కాలిక థైరాయిడ్ పనిచేయకపోవడం (ఉదాహరణకు, గర్భధారణ సమయంలో) వంటి వాటిలో, డాక్టర్ పర్యవేక్షణలో మందుల మోతాదును క్రమంగా తగ్గించి పూర్తిగా ఆపేయవచ్చు. అయితే, ఇది మీ థైరాయిడ్ హార్మోన్ స్థాయిలను క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ వైద్యుల పర్యవేక్షణలోనే చేయాలి.

## లేత వయసులోనే మెదడుకి వృద్ధాప్యం..!



సాధారణంగా వయస్సు పెరిగే కొద్దీ మెదడు సామర్థ్యం కూడా తగ్గి మెదడు వృద్ధాప్యం సంభవిస్తుంది. దీనివల్ల వృద్ధులలో జ్ఞాపకశక్తి కోల్పోవడం, చిత్తవైకల్యం ఎక్కువగా కనిపిస్తుంటాయి. కానీ వయస్సు మాత్రమే కాదు కొన్ని కారణాల వల్ల వృద్ధాప్యం రాకముందే ఇలా మెదడు వృద్ధాప్యంలోకి అడుగు పెడుతున్నట్లు తాజా అధ్యయనాలు వెల్లడించాయి. వయసు పెరిగే కొద్దీ సాధారణంగా శారీరక బలం కూడా తగ్గుతుంది. వయసు పెరిగే కొద్దీ కంటి చూపు, వినికిడి శక్తి, మెదడు శక్తి వంటి శక్తి స్థాయిలు, చురుకుదనం తగ్గుతుంటాయి. ఆరోగ్య సమస్యలు కూడా సాధారణంగా 60 ఏళ్ల తర్వాత కనిపిస్తాయి. అలాగే వయస్సు పెరిగే కొద్దీ మెదడు సామర్థ్యం కూడా తగ్గి మెదడు వృద్ధాప్యం సంభవిస్తుంది. దీనివల్ల వృద్ధులలో జ్ఞాపకశక్తి కోల్పోవడం, చిత్తవైకల్యం ఎక్కువగా కనిపిస్తుంటాయి. కానీ వయస్సు మాత్రమే కాదు కొన్ని కారణాల వల్ల వృద్ధాప్యం రాకముందే మెదడు వృద్ధాప్య సంకేతాలను చూపించడానికి కారణమవుతాయని ది లాన్సెట్‌లోని ఓ నివేదిక తెలిపింది. చిన్న వయసులోనే నిశ్చలంగా ఉండే, అనారోగ్యకరమైన జీవనశైలి మెదడు జీవితకాలాన్ని క్రమంగా తగ్గిస్తుందని ఈ నివేదిక వెల్లడించింది. సరళంగా చెప్పాలంటే మెదడు వృద్ధాప్యం అంటే ఒక వ్యక్తి వయస్సు పెరిగే కొద్దీ అతని మెదడు పనితీరు, సామర్థ్యం, నిర్మాణంలో క్షీణత సంభవించడం. మెదడు ప్రతి సెకనుకు పది లక్షలకు పైగా కొత్త నాడీ కనెక్షన్లను ఏర్పరుస్తుంది. ఆరు సంవత్సరాల వయస్సు, యుక్తవయస్సు వచ్చేసరికి, మెదడు పరిమాణం దాని పరిమాణంలో దాదాపు 90 శాతం వరకు పెరుగుతుంది. మెదడు సామర్థ్యం 30 – 40 సంవత్సరాల మధ్య తగ్గడం ప్రారంభమవుతుంది. 60 సంవత్సరాల తర్వాత మెదడు సామర్థ్యం క్షీణత రేటు పెరుగుతుంది. ఇదే మెదడు వృద్ధాప్యం. ది లాన్సెట్‌లోని ఒక నివేదిక ప్రకారం.. వయస్సు మాత్రమే కాకుండా నిశ్చలమైన, అనారోగ్యకరమైన జీవనశైలి కూడా మెదడు వృద్ధాప్యాన్ని వేగవంతం చేస్తుందని వెల్లడించింది. ది లాన్సెట్‌లోని ఒక నివేదిక ప్రకారం నిశ్చల, అనారోగ్యకరమైన జీవనశైలి వయస్సుకు ముందే మెదడు వృద్ధాప్యాన్ని వేగవంతం చేస్తుందని పరిశోధకులు కనుగొన్నారు. అనారోగ్యకరమైన, నిశ్చల జీవనశైలి మెదడు వృద్ధాప్యానికి కారణం. ఈ క్రమం తప్పకుండా వ్యాయామం, శారీరక శ్రమ, హృదయ సంబంధ ఫిట్‌నెస్, ఆరోగ్యకరమైన జీవనశైలిని నిర్వహించడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం అన్నీ మెదడు వృద్ధాప్య లక్షణాలను తగ్గించడంలో సహాయపడతాయి. ఇది అభిజ్ఞా సామర్థ్యాన్ని పెంచడంలో, చిత్తవైకల్యం ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.



## మెట్లు ఎక్కే సమయంలో మొకాళ్లలో నొప్పి వస్తుందా?

చాలా మందికి నేటి కాలంలో చిన్న వయసులోనే ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ఎప్పుడో 60 ఏళ్లకు రావల్సిన జబ్బులు నేటి కాలంలో 45 ఏళు దాటిన వారిలోనూ కనిపిస్తున్నాయి. సాధారణంగా తుంటి నొప్పి, మోకాళ్ల నొప్పి, కీళ్ల నొప్పులు వంటి ఆరోగ్య సమస్యలు వృద్ధాప్యంలో మొదలవుతాయి. నేటి కాలంలో 45 ఏళ్లు దాటిన వారిలో తుంటి నొప్పి, మోకాళ్ల నొప్పి, కీళ్ల నొప్పులు వంటి ఆరోగ్య సమస్యలు మొదలవుతాయి. దీంతో వయసు పెరిగే కొద్దీ కొంతమందికి నడవడం, తిరగడం కష్టమవుతుంది. ముఖ్యంగా మెట్లు ఎక్కడం సరిగ్గా చేయకపోతే, అది తీవ్రమైన సమస్యలకు దారితీయవచ్చని ముంబైలోని పరేల్‌లోని గ్లెనీగల్స్ హాస్పిటల్‌లోని సీనియర్ కన్సల్టెంట్, ఆర్థోపెడిక్ ఆర్థోపెడిక్స్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ అనుప్ ఖత్రి వివరించారు. మెట్లు ఎక్కేటప్పుడు తప్పుడు భంగిమ కారణంగా కీళ్లను మరింత ఒత్తిడికి గురి చేస్తుంది. నిజానికి, మెట్లు ఎక్కేటప్పుడు సగం కాలును మెట్లపై ఉంచే బదులు, పూర్తి పాదంను ఉపయోగించాలి. ముందుగా కుడి కాలును ఉంచాలి. బలహీనమైన కాలును ముందుగా మెట్లపై ఉంచితే, మోకాళ్లలో తీవ్రమైన ఒత్తిడి ఏర్పడి నొప్పి కలిగిస్తుందని ఆయన అన్నారు. మెట్లు ఎక్కేటప్పుడు నిటారుగా ఉండే భంగిమ చాలా ముఖ్యం. మెట్లు ఎక్కేటప్పుడు, శరీరం దీనికి సిద్ధంగా ఉంటుంది. కొంతమంది మెట్లపైకి తొందరగా ఎక్కుతుంటారు. ఇలా చేయకుండా మీ సమయాన్ని వెచ్చించి నెమ్మదిగా మెట్లు ఎక్కాలి. ఇది మోకాళ్లపై అదనపు ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుందని డాక్టర్ చెప్పారు. అలాగే మెట్లు ఎక్కేటప్పుడు హ్యాండ్‌రైల్ ఉపయోగించడం కొంచెం సహాయపడుతుంది. వీలైతే ఎక్కేటప్పుడు బరువైన వస్తువులను మోయకుండా ఉండటం బెటర్. ఎందుకంటే ఇది మీ మోకాళ్లు, తుంటిపై అదనపు ఒత్తిడిని కలిగించి, నొప్పిని పెంచుతుంది. మంచి నాణ్యత గల కుషన్డ్ బూట్లు, పాదరక్షలను ధరించాలి. మీకూ మెట్లు ఎక్కేటప్పుడు కీళ్లలో భరించలేని నొప్పిని అనుభవిస్తే, వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.

ఇది చిన్న సమస్యని విస్మరించడం వల్ల నొప్పి మరింత తీవ్రమవుతుంది. రోజుకు నలభై ఐదు నిమిషాల శారీరక శ్రమ, వ్యాయామం మోకాళ్లను బలపరుస్తుంది. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటుంది. ఎక్కువసేపు కూర్చోవడానికి బదులుగా నడవడం వల్ల మోకాళ్లకు రక్త ప్రసరణ పెరుగుతుంది. ఒకవేళ మీరు నడవలేకపోతే లేదా కొద్దిగా నడిచిన తర్వాత కూడా నొప్పి అనిపిస్తే వెంటనే నిపుణుడిని సంప్రదించి చికిత్స తీసుకోవడం మంచిది.


## వంధ్యత్వానికి ప్రధాన కారణం అదేనట..?



భారతదేశంలో వంధ్యత్వం ఒక పెద్ద సమస్యగా మారుతోంది. స్త్రీలు అయినా, పురుషులు అయినా.. ప్రతి ఒక్కరూ దాని బాధితులుగా మారుతున్నారు. చెడు ఆహారపు అలవాట్లు, అనారోగ్యకరమైన జీవనశైలి వంధ్యత్వానికి ప్రధాన కారణాలుగా వైద్య నిపుణులు చెబుతున్నారు. భారతదేశంలో వంధ్యత్వం ఒక పెద్ద సమస్యగా మారుతోంది. స్త్రీలు అయినా, పురుషులు అయినా.. ప్రతి ఒక్కరూ దాని బాధితులుగా మారుతున్నారు. చెడు ఆహారపు అలవాట్లు, అనారోగ్యకరమైన జీవనశైలి వంధ్యత్వానికి ప్రధాన కారణాలుగా వైద్య నిపుణులు చెబుతున్నారు. పెళ్లైన తరువాత.. గర్భం దాల్చాలనే లక్ష్యంతో ఒక జంట తమ భాగస్వామితో ఒక సంవత్సరం పాటు లైంగిక సంబంధం కలిగి ఉన్నప్పటికీ.. ఇంకా బిడ్డను కనలేకపోతే, దానిని వంధ్యత్వం అంటారు అని నిపుణులు అంటున్నారు. వ్యక్తిగత పరిశుభ్రత సరిగ్గా పాటించకపోవడం వల్ల ఇన్ఫెక్షన్లు వస్తాయని గైనకాలజిస్ట్ డాక్టర్ చంచల్ శర్మ అంటున్నారు. ఈ ఇన్ఫెక్షన్ మహిళల పునరుత్పత్తి అవయవాలకు వ్యాపిస్తుంది. నేటి కాలంలో, ఆహారపు అలవాట్లు చాలా చెడ్డవిగా మారాయి. చెడు ఆహారపు అలవాట్లు మహిళల రోగనిరోధక శక్తిని ప్రభావితం చేస్తాయి. నేటి కాలంలో, కెరీర్ కారణంగా మహిళలు ఆలస్యంగా వివాహం చేసుకుంటారు.. ఇది సంతానోత్పత్తిని ప్రభావితం చేస్తుంది.. మహిళలు బిడ్డను కనడంలో సమస్యలను ఎదుర్కొంటారు. అంతేకాకుండా పురుషులలో కూడా వంధ్యత్వం సమస్య పెరుగుతోంది. పురుషుల్లో వీర్యకణాల సంఖ్య తగ్గడం కూడా వంధత్వానికి దారితీస్తుంది.. దీనికి కారణం చెడు ఆహారపు అలవాట్లు, జీవనశైలి కూడా.. అని వైద్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా.. ఉరుకులు పరుగుల జీవితంలో.. పురుషులు, స్త్రీల జీవనశైలి క్షీణిస్తోంది. నిద్రపోయే, మేల్కొనే విధానం మారుతోంది.. క్యాటరింగ్‌లో ఫాస్ట్ ఫుడ్ ట్రెండ్ పెరిగింది. మద్యం, ఇతర మాదకద్రవ్యాలకు బానిస కావడం పెరుగుతోంది. ఈ కారకాలన్నీ వంధ్యత్వానికి కారణమవుతున్నాయి. ఆయుర్వేదం ప్రకారం శమన చికిత్స, శోధన చికిత్స ద్వారా చికిత్స జరుగుతుందని డాక్టర్ చంచల్ చెప్పారు. మొదటి మూడు నెలలు, రోగి శరీరం నుండి మురికి పదార్థాలు తొలగించబడతాయి. దీని తరువాత త్రిదోషాలు అంటే వాత, పిత్త, కఫాలు సమతుల్యమవుతాయి. అప్పుడు గర్భం కోసం ప్రయత్నాలు జరుగుతాయి. దీనితో పాటు, అనేక విషయాలను గుర్తుంచుకోవాలి.. నిపుణుల సూచనలతో ప్రయత్నించడం ద్వారా గర్భం దాల్చవచ్చని పేర్కొన్నారు.

## తరచూ ఛాతినొప్పి వస్తుందా?

గుండెపోటు నొప్పి సాధారణంగా ఛాతీ ఎడమ వైపున వస్తుంది. అయితే కొంతమందికి ఏమి తిన్నా, ఏమి తాగినా ఛాతి నొప్పి వస్తుంటుంది. దీనికి చాలా కారణాలు ఉంటాయి. కొంతమందికి ఏమి తిన్నా, ఏమి తాగినా ఛాతీ నొప్పి వస్తుంటుంది. దీనికి చాలా కారణాలు ఉంటాయి. కానీ పునరావృతమయ్యే ఛాతీ నొప్పికి మాత్రలు వేసుకునే బదులు, ఇంట్లో దొరికే కొన్ని పదార్థాలను ఉపయోగించి ఛాతీ నొప్పి నుంచి తేలిగ్గా ఉపశమనం పొందవచ్చు. ఎలాగంటే..చల్లటి నీటిలో కొద్దిగా నిమ్మరసం కలిపి



వారం పాటు తాగితే ఛాతీ నొప్పి తగ్గుతుంది. నిమ్మరసం కొంతమందికి సరిపోకపోవచ్చు. కాబట్టి దీనిని తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. ధనియాలను పొడి చేసి నీటిలో నానబెట్టాలి. ఆ తర్వాత ఆ నీటిని వడకట్టి పాలు, చక్కెరతో కలిపి తాగితే ఛాతీ నొప్పి తగ్గుతుంది. చిన్న జామకాయను కోసి, నీటిలో బాగా మరిగించి కషాయం తయారు చేసి, మజ్జిగలో కలిపి తాగడం వల్ల కూడా ఛాతీ నొప్పి తగ్గుతుంది. కొత్తిమీర ఆకులను కొబ్బరి నీళ్లలో కలిపి, రాతి చక్కెర, ఏలకుల పొడిని ఆ మిశ్రమంలో కలిపి, రోజుకు మూడు సార్లు తీసుకుంటే ఛాతీ నొప్పి తగ్గుతుంది. అయినా ఛాయి నొప్పి తగ్గకపోతే వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

## గుడ్లు తినేవారికి గుండె జారిపోయే వార్త..



రోజువారీ ఆహారంలో గుడ్లు చేర్చుకోవడం ఆరోగ్యానికి మంచిదే. గుడ్లలో నిండుగా పోషకాలు ఉండటం వల్ల శరీరానికి అనేక ప్రయోజనాలు కలుగుతాయి. అయితే, తాజాగా జరిగిన ఒక అధ్యయనం గుడ్ల గురించి ఒక షాకింగ్ విషయాన్ని వెల్లడించింది. గుడ్లలో ఉండే లినోలెయిక్ ఆమ్లం క్యాన్సర్‌కు సంబంధం కలిగి ఉందని పరిశోధకులు గుర్తించారు. మన శరీరానికి పోషకాలు అందించే లిస్టులో గుడ్లు మొదటి స్థానంలో ఉంటాయి. చాలా మందికి గుడ్లు అంటే చాలా ఇష్టం. గుడ్లు ప్రోటీన్‌కు మంచి మూలం అని అందరూ భావిస్తారు. జిమ్‌లో వ్యాయామం చేసిన తర్వాత చాలా మంది గుడ్లు లేదా ఆమ్లెట్ తినడానికి ఇష్టపడతారు. వీటితో ఎన్నో రకాల రెసిపీలను చిటికెలో చేసేయొచ్చు. అందుకే వీటని ఎక్కువగా తినడానికి ఇష్టపడుతుంటారు. కానీ తాజా అధ్యయనాలు మాత్రం గుడ్డు ప్రియులకు గుండె పగిలే వార్త చెప్పాయి. వీటి కారణంగా ప్రమాదకర క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉందంటున్నారు. తాజా నివేదిక ప్రకారం, గుడ్లు, గింజల నుంచి తీసిన నూనెల్లో లభించే లినోలెయిక్ ఆమ్లం వల్ల ట్రిపుల్-నెగటివ్ రొమ్ము క్యాన్సర్ చాలా వేగంగా పెరుగుతుందని తాజా అధ్యయనం తేల్చింది. ఇది చాలా ప్రమాదకరమైన రకం క్యాన్సర్. ఈ రకమైన రొమ్ము క్యాన్సర్‌కు ఈస్ట్రోజన్, ప్రొజెస్టెరాన్, హెచ్ ఈ ఆర్2 వంటి గ్రాహకాలు ఉండవు. సాధారణంగా వీటినే చికిత్సలో లక్ష్యాలుగా ఉపయోగిస్తారు. అందువల్ల, ఈ రకం క్యాన్సర్‌కు చికిత్స చేయడం చాలా కష్టం. లినోలెయిక్ ఆమ్లం, క్యాన్సర్ మధ్య ఉన్న సంబంధం చాలా ముఖ్యమైనదిగా పరిశోధకులు భావిస్తున్నారు. పాశ్చాత్య ఆహారపు అలవాట్లలో ఈ ఆమ్లం ఎక్కువగా ఉండటం వల్ల ఇది శరీరంలో అధికంగా చేరుతోంది. శరీరంలోని కణాలు, క్యాన్సర్ కణాలు కూడా పెరగడానికి పోషకాలు అవసరం.ఎమ్ టోర్ సీ1 అనే ఒక నెట్‌వర్క్ శరీరంలో పోషకాల లభ్యతను బట్టి కణాల అభివృద్ధిని నియంత్రిస్తుంది. ఈ అధ్యయనం లినోలెయిక్ ఆమ్లం ఒక రకమైన ఒమేగా-6 అసంతృప్త కొవ్వు అని, ఇది గుడ్లు, సోయాబీన్ నూనె పొద్దుతిరుగుడు నూనెల్లో ఎక్కువగా ఉంటుందని పేర్కొంది. ఈ ఆమ్లం క్యాన్సర్ కు మార్గాన్ని సులభం చేయగలదు. దీని ఫలితంగా, క్యాన్సర్ కణాల పెరుగుదల చాలా వేగంగా జరుగుతుంది.

# సినిమా

## మోక్షజ్ఞ తొలి సినిమా కోసం రంగంలోకి మరో డైరెక్టర్ ఇప్పటికైన మోక్షం వచ్చినట్టేనా?




నందమూరి బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ ఎంట్రీ కోసం నందమూరి అభిమానులు కళ్లల్లో ఒత్తులు వేసుకొని మరీ ఎదురు చూస్తున్నారు. ప్రశాంత్ వర్మ డైరెక్షన్ లో మోక్షజ్ఞ సినిమాను అనౌన్స్ చేసిన ఈ సినిమా షూటింగ్ పలు కారణాల వలన ఆగిపోయిందని తెలుస్తుంది. కారణాలు అయితే ఇప్పటి వరకు బయటకు రాలేదు. సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న వార్తల ప్రకారం ప్రశాంత్ వర్మ ఈ ప్రాజెక్ట్ నుంచి ఔట్ అయ్యాడని, అందుకే సినిమా ఆగిపోయిందని టాక్ గట్టిగా వినిపించింది. కాని ఇంత వరకూ అఫీషియల్ గా మాత్రం ఏ విషయం బయటకు రాలేదు. మోక్షజ్ఞ కోసం డైరెక్టర్ వెంకీ అట్లూరి ఓ మంచి కథను రెడీ చేశారని తెలుస్తోంది. ఈ కథ బాలయ్య కూడా విన్నారని ..దాంతో వెంకీతో మోక్షజ్ఞ సినిమా ఫిక్స్ అయినట్టు సమాచారం. మరోవైపు బాలయ్య సూపర్ హిట్ మూవీ ఆదిత్య 369 సీక్వెల్ తో మోక్షజ్ఞ.. హీరోగా ఎంట్రీ ఇస్తారని అప్పట్లో ప్రచారం జరిగింది. తాజాగా ఆ విషయంపై ఆదిత్య 369 డైరెక్టర్ సింగీతం శ్రీనివాసరావు స్పందించారు. తమ మూవీ సీక్వెల్ కోసం అంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని మాకు తెలుసు. అందుకే స్క్రిప్ట్ కూడా సిద్ధం చేశాం. ఆదిత్య 369 సీక్వెల్ తో బాలయ్య.. మోక్షును ఇండస్ట్రీకి పరిచయం చేయాలని అనుకుంటున్నారు. ఎప్పటికైనా సీక్వెల్ చేయాలని మాత్రం బాలయ్య మనసులో ఉంది. అంటే సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో ఆదిత్య 369 సీక్వెల్ ఉంటుందని అర్ధమవుతుంది. అయితే వెంకీ అట్లూరి మోక్షజ్ఞ కోసం ప్రత్యేకంగా ఒక స్టోరీ సిద్ధం చేసినట్లు సమాచారం. బాలకృష్ణ కూడా ఈ సినిమా స్టోరీ వినాలనుకుంటున్నారని, కథ నచ్చితే వెంటనే సినిమా షూటింగ్ పనులు ప్రారంభం అవుతాయని తెలుస్తుంది. ఈ సినిమాలో మోక్షజ్ఞ లవర్ బాయ్ పాత్రలో కనిపించబోతున్నారని సమాచారం. ఇలా మోక్షజ్ఞ సినిమాకు సంబంధించి తరచూ ఏదో ఒక వార్త వస్తున్నప్పటికీ ఆయన ఏ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తారనేది సస్పెన్స్‌గా మారింది.




## ఓటీటీలో తమిళ హిట్ సినిమా.. తెలుగులో స్ట్రీమింగ్

కోలీవుడ్‌లో తెరకెక్కిన 'పెరుసు' సినిమా ఎవరూ ఊహించని విధంగా విజయం సాధించింది. ఇప్పుడు ఈచిత్రం ఓటీటీలో విడుదల కానున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఇందులో నటుడు వైభవ్‌తో పాటు సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ నిహారిక కీలక పాత్రలలో మెప్పించారు. ఆపై సునీల్ రెడ్డి, బాల శరవణన్, రెడిన్ కింగ్స్‌లీ, చాందిని తమిళరసన్ నటించారు. 'టాంటిగో' (శ్రీలంక చిత్రం) ఆధారంగా 'పెరుసు' మూవీని దర్శకుడు ఇళంగో రామ్ తెరకెక్కించారు. స్టోన్ బెంచ్ ఫిల్మ్స్, బవేజా స్టూడియోస్, ఎంబర్ లైట్ స్టూడియో సంయుక్తంగా నిర్మించాయి. మార్చి 14న కోలీవుడ్‌లో మాత్రమే విడుదలైన పెరుసు చిత్రం మంచి విజయాన్ని దక్కించుకోవడమే కాకుండా విమర్శకుల నుంచి కూడా ప్రశంసలు అందుకుంది. కథ తెగనచ్చేసిందంటూ నెటిజన్లు పోస్టులు పెట్టారు. థియేటర్ రన్ పూర్తి చేసుకున్న పెరుసు ఏప్రిల్ 11న నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్‌కు రానుంది. తమిళ్, తెలుగు, కన్నడ,మలయాళంలో విడుదల చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు.

## జి.డి. నాయుడు బయోపిక్‌లో శివానీ రాజశేఖర్

ఆర్. మాధవన్ హీరోగా నటిస్తున్న కొత్త సినిమాకు 'జి.డి.ఎన్' అనే టైటిల్‌ను ఇప్పటికే ఖరారు చేశారు. భారత ప్రముఖ ఇంజనీరు జి.డి. నాయుడు జీవితం ఆధారంగా ఈ సినిమా తెరకెక్కనుంది. ఇందులో రాజశేఖర్, జీవితల కుమార్తె కూడా నటిస్తున్నారు. 'ఎడిసన్ ఆఫ్ ఇండియా, మిరాకిల్ మేన్, వెల్త్ క్రియేటర్ ఆఫ్ కోయంబత్తూరు' వంటి పేర్లను గడించిన గోపాల స్వామి దొరైస్వామి నాయుడు షార్ట్‌గా జి. డి. నాయుడు అని కూడా అంటారు. ఇప్పుడు ఆయన జీవితం ఆధారంగా 'జి.డి.ఎన్' మూవీ తెరకెక్కుతోంది. ఈ బయోపిక్‌కు కృష్ణకుమార్ రామకుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా టైటిల్ లోగోను మేకర్స్ ఇప్పటికే రిలీజ్ చేశారు. ప్రియమణి, జయరాం, యోగిబాబు ఇతర ప్రధాన పాత్రల్లో నటించనున్నట్లుగా మేకర్స్ వెల్లడించారు. జీడీ నాయుడు బయోపిక్‌లో టాలీవుడ్ హీరోయిన్ శివానీ రాజశేఖర్ కూడా నటించనుంది. ఇందులో మాధవన్‌తో పాటుగా బిగ్ స్క్రీన్‌పై ఆమె కనిపించనున్నారు. త్వరలో ఈ మూవీ సెట్స్ మీదకు వెళ్తుండటంతో ఏర్పాట్లు స్పీడ్‌గా చేస్తున్నారు. కోయంబత్తూరుకు చెందిన జి.డి నాయుడు కేవలం మూడో తరగతి వరకు మాత్రమే చదువుకున్నారు. కానీ, ఆటోమొబైల్, అగ్రికల్చర్, టెక్స్‌టైల్, ఫొటోగ్రఫీ వంటి సెక్టార్స్‌లో కొన్ని పరికరాల ఆవిష్కరణలు చేశారు. ముఖ్యంగా ఎలక్ట్రికల్ ఫీల్డ్‌లో విప్లవం సృష్టించారని చెప్పవచ్చు. భారతదేశంలో మొట్టమొదటి ఎలక్ట్రిక్ మోటార్‌ను రూపొందించింది ఆయనే కావడం విశేషం. అందుకే ఆయన్ను ఎడిసన్ ఆఫ్ ఇండియాగా పిలుస్తారు. 1893లో జన్మించిన ఆయన 1974లో మరణించారు. ఈ మధ్యకాలంలో మాధవన్ నటిస్తున్న రెండో బయోపిక్ ఇది. ఇస్రో మాజీ శాస్త్రవేత్త నంబి నారాయణన్ జీవితం ఆధారంగా 'రాకెట్రీ: ది నంబి ఎఫెక్ట్' సినిమా (2022)లో నటించడంతో పాటు డైరెక్షన్ కూడా చేసి మెప్పించారు మాధవన్. ఈ సినిమాకు జాతీయ అవార్డు వచ్చింది. ఇప్పుడు మళ్లీ మరో బయోపిక్‌లో మాధవన్ నటిస్తుండటం విశేషం. మరి... వెండితెరపై మిరాకిల్ మేన్‌గా మాధవన్ ఏ స్థాయిలో ప్రేక్షకులను మెప్పిస్తారో చూడాలి.






## '14 రోజులు గర్ల్‌ఫ్రెండ్ ఇంట్లో' చిక్కుకుపోతే..
### ఓటీటీలోకి వచ్చేసిన మూవీ.!

తెలుగు యువ నటులు అంకిత్ కొయ్య, శ్రియా కొంతం జంటగా రూపొందిన రొమాంటిక్ లవ్‌స్టోరీ '14డేస్ గర్ల్‌ఫ్రెండ్ ఇంట్లో'. ఈ సినిమాకు శ్రీహర్ష దర్శకత్వం వహించగా.. సత్య నిర్మించాడు. మార్చి 07న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మిక్స్‌డ్ టాక్‌తో నడిచింది. అయితే తాజాగా ఈ చిత్రం ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ ప్రస్తుతం ఈ సినిమా స్ట్రీమింగ్ అవుతుంది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. హర్ష (అంకిత్ కొయ్య) ఎప్పుడు ఫిల్మ్ మేకర్ అవ్వాలని కలలు కంటూ ఉంటాడు. అయితే ఈ క్రమంలోనే హర్షకి ఒక డేటింగ్ యాప్‌లో ఆహాన (శ్రియ కొంతం) అనే అమ్మాయి పరిచయం అవుతుంది. ఇద్దరి స్నేహం కాస్తా ప్రేమగా మారుతుంది. ఆహాన తల్లిదండ్రులు ఒక రోజు పెళ్లికి వెళ్లడంతో ఇంట్లో ఎవరు లేరని హర్షను తన ఇంటికి రమ్మని ఆహ్వానిస్తుంది. అలా తన గర్ల్‌ఫ్రెండ్‌ను కలవడానికి వెళ్లిన హర్షకు అదే ఇంట్లో 14 రోజులు ఉండాల్సి వస్తుంది. ఆహాన తల్లిదండ్రులకు, తాతకు తెలియకుండా హర్ష ఆ ఇంట్లో అన్ని రోజులు ఎలా గడిపాడు? హర్షను దాచడంలో ఆహాన ఎలాంటి కష్టాలు పడింది? పెళ్లికి వెళ్లిన ఆమె తల్లిదండ్రులు ఎందుకు అనుకోకుండా త్వరగా తిరిగి వచ్చారు? ఆహానకు ఎదురైన మరో సమస్య ఏమిటి? ఆ సమస్య నుంచి ఆహాన, హర్ష ఎలా తప్పించుకున్నారు అనే ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకోవాలంటే ఈ సినిమాను తప్పక చూడాలి.

# తమిళనాడు బీజేపీ అధ్యక్షుడి రేసులో ఆ నలుగురు



**చెన్నై:** తమిళనాడు బీజేపీ అధ్యక్షుడి రేసులో తాను లేనంటూ ప్రస్తుతం ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడుగా ఉన్న కె.అన్నామలై కీలక వ్యాఖ్యలు చేయడంతో ఆయన స్థానంలో ఎవరికి పార్టీ అధ్యక్షుడి పగ్గాలు అప్పగించనున్నారనే ఊహాగానాలు మొదలయ్యాయి. ఈనెల 8-10 తేదీల మధ్య కొత్త నేతను పార్టీ అధిష్టానం ఎన్నుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. సామాజిక వర్గం, పార్టీ పట్ల విధేయత వంటివి సహజంగానే పరిగణనలోకి తీసుకుంటారు. ఈ క్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి రేసులో నాలుగు పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వీరిలో తమిళిసై సౌందరరాజన్, నైనార్ నాగేంద్రన్, ఎల్.మురుగన్, వనతి శ్రీనివాసన్ ఉన్నారు.

**1.తమిళిసై సౌందరరాజన్**

తమిళనాడు బీజేపీ సీనియర్ నేతగా, పార్టీ విధేయురాలిగా తమిళిసై సౌందర్‌రాజన్‌కు పేరుంది. గతంలో తమిళనాడు బీజేపీ అధ్యక్షురాలిగా, ఇటీవల వరకూ తమిళనాడు గవర్నర్‌గా ఆమె పనిచేశారు. 2024లో తిరిగి ఎన్నికల రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. సౌత్ చెన్నై లోక్‌సభ సీటు నుంచి పోటీ చేసి డీఎంకే అభ్యర్థి తమిళాచి తంగపాండియన్ చేతిలో ఓడిపోయారు. రాజకీయాల్లో అనుభవం ఉన్నప్పటికీ గతంలో ఆమె రాష్ట్ర బీజేపీ అధక్షురాలిగా ఉన్నప్పుడు పార్టీకి పెద్దగా లాభించినది లేదనే చెప్పాలి. అయితే విధేయత, అందరికి తెలిసిన వ్యక్తినే పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా ఎంపిక చేయదలచుకుంటే ఆమె ఈ పదవికి గట్టి పోటీదారుగానే చెప్పాలి.

**2.నైనార్ నాగేంద్రన్**

సీజన్డ్ పొలిటీషన్‌గా ఈయనకు పేరుంది. అటు అన్నాడీఎంకేతోనూ, ఇటు బీజేపీతోనూ ఆయనకు సాన్నిహిత్యం ఉంది. అడ్మినిస్ట్రేషన్ అనుభవం ఉంది. అన్నాడీఎంకే ప్రభుత్వంలో (2001-2006) మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత 2017లో ఆయన బీజేపీలో చేరారు. విద్యుత్, పరిశ్రమలు, రవాణా వంటి కీలక పదవుల్లో పనిచేశారు. తిరునల్వేలి నుంచి పలుమార్లు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేశారు. గెలిచిన సందర్భాలతో పాటు ఓడిన సందర్భాలు కూడా ఉన్నాయి. మార్వార్ సామాజిక వర్గానికి చెందిన ఆయనకు దక్షిణ తమిళనాడుతోనూ, మర్వార్ వర్గీయుల్లోనూ పలుకుబడి ఉంది. ఈ క్రమంలో ఆయనను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నుకునే అవకాశం ఉండొచ్చు. అయితే 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆయన ఓడిపోవడం ఆయనకు ప్రతికూలం కావచ్చు.

**3.ఎల్.మురుగన్**

రాష్ట్ర బీజేపీ మాజీ అధ్యక్షుడుగా ఉన్న ఎల్.మురుగన్ ప్రస్తుతం కేంద్ర సహాయ మంత్రిగా ఉన్నారు. ఆయనకు రాష్ట్ర అధ్యక్షుడిగా పగ్గాలు అప్పగిస్తే దళిత ఓటర్లను పార్టీ వైపు ఆకర్షించే అవకాశం మెండుగా ఉంటుంది. న్యాయవాది కావడం, ఆర్ఎస్ఎస్‌తో ఉన్న అనుబంధం ఆయనకు కలిసొచ్చే అంశాలు. బీజేపీ చీఫ్‌గా ఆయన 2020 నుంచి 2021 వరకూ పనిచేశారు. పార్టీని విస్తరించే ప్రయత్నాలు గట్టిగానే చేశారు. అయినప్పటికీ 2021 అసెంబ్లీ ఎన్నికల్లో ధరపురం, 2024 లోక్‌సభ ఎన్నికల్లో నీలగిరి నియోజకవర్గం నుంచి ఓటమి చవిచూశారు. అయితే హిందుత్వవాదిగా, దళిత ప్రతినిధిగా చూసినప్పుడు ఆయనకు రాష్ట్ర అధ్యక్షుడిగా పగ్గాలు అప్పగించే అవకాశాలు మెరుగ్గానే ఉన్నాయి.

**4.వనతి శ్రీనివాసన్**

ప్రస్తుతం కోయంబత్తూరు సౌత్ ఎమ్మెల్యేగా వనతి శ్రీనివాసన్ ఉన్నారు. తమిళనాడు బీజేపీ మహిళా నేతల్లో ప్రముఖులుగా ఆమెకు పేరుంది. పార్టీ మహిళా విభాగం జాతీయ అధ్యక్షురాలిగా పార్టీకి సేవలందించారు. 2021లో ప్రముఖ నటుడు కమల్‌హాసన్‌పై గెలవడం ఆమెకు రాజకీయంగానూ మంచి గుర్తింపు తెచ్చింది. ఓబీసీ కావడం, సంస్థాగత అనుభవం కలిసొచ్చే అంశాలు.

# ఈ రూల్స్ తెలుసా.. వీరు టోల్ ఫీజు కట్టనక్కర్లేదు




భారతదేశంలో ప్రతి రాష్ట్రంలోనూ అనేక టోల్ ప్లాజాలు ఉన్నాయి. ప్రస్తుత లెక్కల ప్రచారం దేశ వ్యాప్తంగా సుమారు 1063 టోల్ ప్లాజాలు ఉన్నాయి. వీటి సంఖ్య కూడా నానాటికి పెరుగుతోంది. గత 5 సంవత్సరాల్లో 400 లకు పైగా కొత్త టోల్ ప్లాజాలు ఏర్పాటయ్యాయి. త్రీ వీలర్ నుంచి భారీ వాహనాల వరకు రోడ్డుపై నడపాలంటే టోల్‌గేట్ వద్ద ట్యాక్స్ కట్టాల్సి ఉంటుంది. ప్రతి ఒక్కరూ టోల్ చెల్లిస్తేనే టోల్ గేట్ దాటేందుకు అనుమతిస్తారు. అయితే, గతంలో మాన్యువల్‌గా టోల్ ఛార్జీలు చెల్లించేవారు. కానీ, ఇప్పుడు అంతా ఆన్‌లైన్ సిస్టమ్ అయ్యింది. ఫాస్టాగ్ అందుబాటులోకి వచ్చింది. ఈ ఫాస్టాగ్ సహాయంతో క్షణాల్లో చెల్లింపులు జరిగిపోతున్నాయి. అయితే, ఫాస్టాగ్‌ను ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం.. కొన్ని నిబంధనలు కూడా పెట్టింది. అందులో 10 సెకన్ల నియమం చాలా కీలకమైంది. ఈ నియమం ద్వారా ఎలాంటి టోల్ ఫీజు చెల్లించకుండానే టోల్ గేట్ దాటే అవకాశం ఉంటుంది. మరి ఈ నియమం గురించి పూర్తి వివరాలు తెలుసుకుందాం. ప్రతిరోజూ లక్షలాది వాహనాలు టోల్ ప్లాజాల గుండా వెళుతుంటాయి. వీటి కోసం నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అనేక నియమనిబంధనలు రూపొందించి. ఈ నియమాల్లో ఒకటి 10 సెకన్ల రూల్. దీని ప్రకారం.. టోల్ ప్లాజా వద్ద ఒక వాహనం నిర్ణీత సమయం కంటే ఎక్కువ సేపు నిలిచి ఉన్నట్లయితే.. అలాంటి వాహనానికి టోల్ ఛార్జ్ వర్తించదు. వారు టోల్ చెల్లించాల్సిన అవసరం లేదు. రద్దీ సమయాల్లోనూ ఈ నియమం వర్తిస్తుందని ఎన్‌హెచ్‌ఏఐ స్పష్టం చేసింది. ఈ రూల్‌ని ఎన్‌హెచ్‌ఏఐ 2021లో తీసుకువచ్చింది.

**వీరు కూడా టోల్ చెల్లించాల్సిన అవసరం లేదు..**

టోల్ ట్యాక్స్ పేమెంట్ విషయంలో మరో రూల్ కూడా ఉంది. అది కూడా సామాన్యులకు ఉపయుక్తంగా ఉంటుంది. ఎన్‌హెచ్‌ఏఐ నిబంధనల ప్రకారం.. టోల్ ప్లాజాకు 20 కిలోమీటర్ల దూరంలోని వాహనాలకు ఈ ఫీజు నుంచి మినహాయింపు ఉంటుంది. స్థానిక ప్రజలు తమ వాహనాలపై నిరంతరం వెళ్లాల్సి ఉంటుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని ఈ నిబంధనను రూపొందించారు. అయితే, కమర్షియల్ వాహనాలకు మాత్రం ఈ అవకాశం లేదు. స్థానికులై ఉండి.. టోల్ ట్యాక్స్ మినహాయింపు కావాలంటే.. లోకల్ రెసిడెంట్ పాస్ గానీ, నెలవారీ పాస్ గానీ తీసుకోవాలి. అలాగే లోకల్ ప్రూఫ్ ఉండాలి. లేదంటే రెట్టింపు ఫైన్ కట్టాల్సి వస్తుంది.

# వక్ఫ్ బిల్లు ఆమోదంపై భారీ ఎత్తున నిరసనలు



**న్యూఢిల్లీ:** పార్లమెంట్ లో వక్ఫ్ సవరణ బిల్లుకు ఆమోదం ముద్ర పడిన కొన్ని గంటల వ్యవధిలోనే పెద్ద ఎత్తున నిరసన వ్యక్తమవుతోంది. పార్లమెంట్ లో ఆమోదం పొందిన వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తూ పశ్చిమ బెంగాల్, తమిళనాడులో నిరసన గళం వినిపిస్తూ నిరసనకు దిగాయి ముస్లిం సంఘాలు. .'వక్ఫ్ సవరణ బిల్లును మేము వ్యతిరేకిస్తున్నాం' అంటూ పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కోల్ కతా, తమినాడులోని చెన్నై, గుజరాత్ లోని అహ్మదాబాద్ లో భారీ ఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళలన్నీ జాయింట్ ఫారమ్ ఆఫ్ వక్ఫ్ ప్రొటెక్షన్ ఆధ్వర్యంలోని జరిగినట్లు జాతీయ న్యూస్ ఏజెన్నీ ఏఎన్ఐ తెలిపింది.

**అహ్మదాబాద్‌లో తీవ్రరూపం**

వక్ఫ్ బిల్లుపై నిరసన కార్యక్రమం అహ్మదాబాద్ లో తీవ్రరూపం దాల్చింది. రోడ్లపై కూర్చొని పెద్ద ఎత్తున నిరసన తెలపడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. అయితే పోలీసులు వారిని బలవంతంగా తొలగించే ప్రయత్నం చేసే క్రమంలో అక్కడ మరింత ఉద్రిక్తత నెలకొంది.

**తమినాడు వ్యాప్తంగా విజయ్ తమిళగ వెట్రి కజగం నిరసన**

చెన్నైలో కూడా ఇలాంటి దృశ్యాలు కనిపించాయి, అక్కడ ఇటీవలే పార్టీ స్థాపించిన నటుడు విజయ్ 'తమిళగ వెట్రి కజగం' రాష్ట్రవ్యాప్త నిరసనను ప్రకటించింది. చెన్నై, కోయంబత్తూర్, తిరుచిరాపల్లి వంటి ప్రధాన నగరాల్లో టీవీకే కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తున్నారు. చేతిలో ఫ్లకార్డులతో తమ నిరసన తెలిపారు. ముస్లింల హక్కులను హరించవద్దు అంటూ నిరసన వ్యక్తమైంది. కాగా, రెండు రోజుల పాటు జరిగిన సుదీర్ఘ చర్చ, తీవ్రస్థాయి వాదోపవాదాల అనంతరం వక్ఫ్ (సవరణ) బిల్లు%-%2025పై పార్లమెంటు ఆమోద ముద్ర పడింది. విపక్షాల తీవ్ర అభ్యంతరాల మధ్యే లోక్‌సభ బుధవారం ఈ బిల్లును ఆమోదించడం తెలిసిందే. అది గురువారం రాజ్యసభ ఆమోదం కూడా పొందింది. 13 గంటలకు పైగా జరిగిన చర్చ అనంతరం అర్ధరాత్రి ఒంటి గంట దాటాక ఓటింగ్ ప్రక్రియ సుదీర్ఘంగా జరిగింది. దాదాపుగా ప్రతి సవరణపైనా ఓటింగ్‌కు విపక్షాలు పట్టుబట్టాయి. వాటి సవరణలన్నీ వీగిపోయాయి. చివరికి బిల్లు ఆమోదం పొందింది. దానికి అనుకూలంగా 128, వ్యతిరేకంగా 95 ఓట్లు పడ్డాయి. వక్ఫ్ బిల్లును కేంద్రం ఇక రాష్ట్రపతి ఆమోదానికి పంపనుంది. రాష్ట్రపతి సంతకం అనంతరం అది చట్టంగా రూపుదాల్చుతుంది. వక్ఫ్ బిల్లును లోక్‌సభ 288%-%232 ఓట్లతో ఆమోదించడం తెలిసిందే

## బాలీవుడ్ హీరో మనోజ్ కుమార్ మృతి

**ముంబై :** బాలీవుడ్‌లో విషాదం చోటు చేసుకుంది. సీనియర్ నటుడు, దర్శకుడు మనోజ్ కుమార్ ఈ ఉదయం కన్నుమూశారు. 87 ఏళ్ల మనోజ్ కుమార్ కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. మనోజ్ కుమార్ మరణంపై బాలీవుడ్ తీవ్ర విచారం వ్యక్తంచేస్తోంది. ప్రముఖ నటుడి మరణం అభిమానులు, ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.మనోజ్ కుమార్ చాలా రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. శుక్రవారం ఉదయం ఆయన తుది శ్వాస విడిచారు. మనోజ్ కుమార్ తన దేశభక్తి చిత్రాలకు ప్రసిద్ధి చెందారు. ఆయన బాలీవుడ్‌లో 'భరత్ కుమార్'గా పిలుస్తారు.మనోజ్ కుమార్ మరణంపై చిత్రనిర్మాత అశోక్ పండిట్ మాట్లాడుతూ, "... దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత, మా ప్రేరణ, భారత చలనచిత్ర పరిశ్రమకు 'సింహం' మనోజ్ కుమార్ మనతో లేరు. ఇది పరిశ్రమకు భారీ నష్టం " అని అన్నారు. జూలై 24, 1937న హరికృష్ణ గిరి గోస్వామిగా జన్మించిన మనోజ్ కుమార్ హిందీ చిత్రసీమలోకి ప్రవేశించి చాలా మంచి పేరు తెచ్చుకున్నారు. అతను "షహీద్" (1965), "ఉప్కార్" (1967), "పురబ్ ఔర్ పశ్చిమ్" (1970), "రోటీ కప్డా ఔర్ మకాన్" (1974) వంటి దేశభక్తి ఇతివృత్తాలతో కూడిన చిత్రాల్లో నటించడమే కాకుండా దర్శకత్వం కూడా చేశారు. ఈ సినిమాల కారణంగా ఆయనను 'భరత్ కుమార్' అని కూడా పిలిచేవారు.దేశభక్తి చిత్రాలే కాకుండా, "హరియాలీ ఔర్ రాస్తా", "వో కౌన్ థీ", "హిమాలయ్ కి గాడ్ మే", "దో బదన్", "పత్తర్ కే సనమ్", "నీల్ కమల్" "క్రాంతి" వంటి ఇతర ముఖ్యమైన చిత్రాల్లో నటించాడు, దర్శకత్వం వహించాడు. 1995లో 'మైదాన్-ఎ-జంగ్' చిత్రం ఆయన నటించిన చివరి సినిమా. అవార్డులు, గౌరవాలు మనోజ్ కుమార్ భారతీయ సినిమాకు చేసిన కృషికి గాను 1992లో పద్మశ్రీ, 2015లో దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు అందుకున్నారు.

## డీఎంకే సర్కార్‌కు ఎదురుదెబ్బ



**న్యూఢిల్లీ/చెన్నై :** వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే నీట్ పరీక్ష విషయంలో డీఎంకే ప్రభుత్వానికి ఎదురు దెబ్బ తగిలింది. నీట్ పరీక్ష నుంచి తమ రాష్ట్రాన్ని మినహాయించాలని తమిళనాడు చేసిన అభ్యర్థనను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరస్కరించారు. ఈ విషయాన్ని శుక్రవారం ఆ రాష్ట్ర శాసనసభలో ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ప్రకటించారు. తమ ప్రభుత్వం అన్ని వివరణలు ఇచ్చినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నీట్‌ను ఉప సంహరించుకోలేదన్న ఆయన.. ఈ వ్యవహారంలో తమిళనాడు చేస్తున్న పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ క్రమంలో భవిష్యత్ కార్యాచరణ నిర్ణయించేందుకు ఈ నెల 9వ తేదీన పార్టీలకతీతంగా ఎమ్మెల్యేందరితోనూ ప్రత్యేక సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. నీట్‌కు వ్యతిరేకంగా తమిళనాడు ఎప్పటి నుంచో పోరాటం చేస్తోంది. నీట్ పరీక్ష పత్రాల లీకేజీ, పరీక్షను క్లియర్ చేయలేని స్థితిలో పలువురు అభ్యర్థులు బలవన్మరణానికి పాల్పడడంతో ఇదొక తీవ్ర అంశంగా మారిందక్కడ. కోచింగ్‌లకు వెళ్లే స్తోమత లేని విద్యార్థుల పాలిట ఇదొక శాపంగా మారిందనే అభిప్రాయం అక్కడ వ్యక్తమైంది. సామాజిక న్యాయం దక్కాలంటే నీట్ వద్దనే నినాదంతో పోరాడుతూ వస్తోంది. అందుకే నీట్ బదులు 12వ తరగతి మార్కుల ఆధారంగా వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశానికి తమిళనాడును అనుమతించాలని తమిళనాడు ప్రభుత్వం ఒక బిల్లును రూపొందించింది. అయితే.. 2021-22 నుంచే అది పెండింగ్‌లో ఉంటూ వస్తోంది. ఈ క్రమంలో.. కిందటి ఏడాది జూన్‌లో తమిళనాడు ప్రభుత్వం ఏకగ్రీవంగా నీట్‌ను రద్దు చేయాలంటూ తీర్మానం చేసి కేంద్రానికి పంపింది కూడా. అయినప్పటికి కేంద్రం నుంచి సానుకూల స్పందన రాలేదు. తాజా ఎదురు దెబ్బపై స్టాలిన్ అసెంబ్లీలో మాట్లాడుతూ.. దక్షిణ రాష్ట్రం మరోసారి అవమానానికి గురైందని అన్నారు. "కేంద్రం తమిళనాడు అభ్యర్థనను తిరస్కరించవచ్చు. కానీ, మన పోరాటం మాత్రం ఆగదు. న్యాయ నిపుణులపై చర్చించి ఈ నిర్ణయాన్ని సవాల్ చేసే అంశం పరిశీలిస్తాం అని స్టాలిన్ ప్రకటించారు. మరోవైపు తమిళనాడుతో పాటు పశ్చిమ బెంగాల్ కూడా నీట్‌కు వ్యతిరేకంగా ఓ తీర్మానం చేసి కేంద్రానికి పంపింది. ఇంకోవైపు.. కాంగ్రెస్, ఆర్జేడీ లాంటి పార్టీలు కూడా నీట్‌ను మొదటి నుంచే వ్యతిరేకిస్తూ వస్తున్నాయి.

## వక్ఫ్ బిల్లుపై సుప్రీంకోర్టుకు కాంగ్రెస్ పార్టీ



**న్యూఢిల్లీ:** బీజేపీ సర్కారు తెచ్చిన వక్ఫ్ సవరణ బిల్లును సుప్రీంకోర్టులో సవాల్ చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ తెలిపింది. లోక్‌సభ, రాజ్యసభల్లో ఆ బిల్లు పాసైన విషయం తెలిసిందే. ఆ బిల్లును కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించింది. అయితే ఆ బిల్లుకు వ్యతిరేకంగా కోర్టుకు వెళ్లనున్నట్లు ఇవాళ కాంగ్రెస్ పార్టీ నేత జయరాం రమేశ్ తెలిపారు. ఆయన తన ఎక్స్ అకౌంట్‌లో ట్వీట్ చేశారు. 2019లో ప్రభుత్వం తెచ్చిన సీఏఏను సుప్రీంలో సవాల్ చేశామని, 2005 ఆర్టీఐ చట్టం సవరణను ప్రశ్నిస్తూ సుప్రీంలో సవాల్ చేశామన్నారు. ఎన్నికల నిర్వహణ అంశంపై తెచ్చిన సవరణలను ప్రశ్నిస్తూ కూడా సుప్రీంకోర్టులో కాంగ్రెస్ పార్టీ కేసు ఫైట్ చేస్తోందన్నారు. 1991 నాటి ప్రార్థనా స్థలాల చట్టం అమలను నిలదీస్తూ కూడా సుప్రీంలో కేసు వేశామన్నారు. ఇప్పుడు వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ బద్దతను ప్రశ్నిస్తున్నట్లు ఆయన చెప్పారు. దీనిపై సుప్రీంకోర్టులో పోరాటం చేయనున్నట్లు వెల్లడించారు.

## వక్ఫ్ బిల్లుపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన అసదుద్దీన్ ఒవైసీ

**ఢిల్లీ:** వక్ఫ్ బిల్లుపై అసదుద్దీన్ ఒవైసీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వక్ఫ్ సవరణ బిల్లును సుప్రీం కోర్టులో ఆయన సవాల్ చేశారు. వక్ఫ్ బిల్లు చట్ట విరుద్ధమని.. వక్ఫ్ ఆస్తులు లాక్కునే కుట్ర జరుగుతోందంటూ అసదుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు. ఈ వివాదాస్పద బిల్లు ఆమోదం పొందడాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ ఎంపీ మహ్మద్ జావేద్, ఏఐఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. కాగా, రెండు రోజుల పాటు జరిగిన సుదీర్ఘ చర్చ, తీవ్రస్థాయి వాదోపవాదాల అనంతరం వక్ఫ్ (సవరణ) బిల్లు%-%2025పై పార్లమెంటు ఆమోదముద్ర పడింది. విపక్షాల తీవ్ర అభ్యంతరాల మధ్యే లోక్‌సభ బుధవారం ఈ బిల్లును ఆమోదించడం తెలిసిందే. అది గురువారం రాజ్యసభ ఆమోదం కూడా పొందింది. 13 గంటలకు పైగా జరిగిన చర్చ అనంతరం అర్ధరాత్రి ఒంటి గంట దాటాక ఓటింగ్ ప్రక్రియ సుదీర్ఘంగా జరిగింది.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.